ప్రభాతనవ

SINGIDI
తెలుగు దినపత్రిక

సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం singidinews.com

శుక్రవారం 2 అక్టోబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 106 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

మమతా వర్గానికి సుప్రీంలో చుక్కెదురు

రూ.804 కోట్ల ఖాతాలపై పిటిషన్ కొట్టివేత

స్తంభింపజేసిన టీఎంసీ ఖాతాలపై మమతా వర్గం పిటిషన్ కొట్టివేత

నాలుగు బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ. 804 కోట్ల నిధులపై విచారణ



2



2

9/11 తరహా విషాదాన్ని అడ్డుకున్న భారతీయుడు

కెప్టెన్ స్మిత్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు

బీఆర్ఎస్‌కీ లెక్క?

రెండు ఎమ్మెల్సీ స్థానాలపై తలసాని అభ్యంతరం

ఒకే వర్గానికి కేటాయించడంపై అసంతృప్తి

ఎస్సీ.. ఎస్టీ.. బీసీలకు చోటేదంటూ ప్రశ్న

బహుజన వర్గాలకు అన్యాయం చేస్తున్నారంటూ విమర్శ

ఇక గులాబీ పార్టీలో ఎవరికి చోటు?

తలసాని మాటల్లో అధిష్ఠానానికి సంకేతమా?



ఇటీవల భర్తీ చేసిన ఎమ్మెల్సీ స్థానాల విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం అనుసరించిన తీరుపై తలసాని శ్రీనివాస్ యాదవ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల్లో చదువుకున్నవారు.. అర్హత ఉన్న నాయకులు లేనట్టుగా రెండు పదవులనూ ఒకే సామాజిక వర్గానికి కేటాయించడం సరికాదన్నారు. బహుజన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని విమర్శించారు.

హైదరాబాద్ బ్యూరో, సింగిడి:

ఒకే వర్గానికి రెండు పదవులు

తలసాని విమర్శల కేంద్ర బిందువు సామాజిక సమీకరణాలే. అర్హత ఉన్న నాయకులు ఇతర వర్గాల్లోనూ ఉన్నప్పుడు.. రెండు అవకాశాలూ ఒకే వర్గానికి వెళ్లడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రతినిధిత్వంలో సమతుల్యత అవసరమన్న వాదనను ముందుకు తెచ్చారు.

ఇక బీఆర్ఎస్ వంతేనా?

ఇక్కడే కొత్త చర్చ మొదలైంది. కాంగ్రెస్ ఎంపికను తప్పుపట్టిన తలసాని.. మరి బీఆర్ఎస్ నిర్ణయం ఎలా ఉండబోతోందన్న ఆసక్తి నెలకొంది. రాబోయే ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంలో బీసీ నేతకు చోటు కల్పిస్తారా? అన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

సూచన ఇస్తున్నారా?

లేక కాంగ్రెస్ నిర్ణయాన్నే ఉదాహరణగా చూపిస్తూ.. తమ పార్టీ అధిష్ఠానానికి ఒక రాజకీయ సందేశం పంపుతున్నారా? అన్న మరో కోణం తెరపైకి వస్తోంది. బహుజన వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న అంశాన్ని బీఆర్ఎస్ పెద్దల దృష్టికి తీసుకెళ్లేందుకే ఈ వ్యాఖ్యలు చేశారా? అన్నది ఆసక్తికరంగా మారింది.

బీసీ అభ్యర్థి వస్తారా?

బీఆర్ఎస్ తరఫున బీసీ నేతను ఎంపిక చేయబోతున్నారనే అధికారిక ప్రకటన ప్రస్తుతానికి లేకపోయినా.. తలసాని చేసిన విమర్శలతో ఆ అంశంపై చర్చ ఊపందుకుంది. ఒకవేళ అలాంటి నిర్ణయం తీసుకుంటే.. కాంగ్రెస్‌పై చేసిన విమర్శలకు రాజకీయంగా మరో అర్థం వచ్చే అవకాశం ఉంటుంది.

అసలు లెక్క ఇదేనా?

కాంగ్రెస్ ఎంపికను ప్రశ్నించడం ఒక కోణం.. అదే సమయంలో బీఆర్ఎస్‌లోనూ బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న డిమాండ్‌ను ముందుకు తేవడం మరో కోణం. తలసాని వ్యాఖ్యల వెనుక అసలు ఉద్దేశం ఏదైనా.. ఇప్పుడు అందరి చూపూ బీఆర్ఎస్ తదుపరి అభ్యర్థిత్వ నిర్ణయంపైనే ఉంది.



కారు వెనక నడిచేదెవరు..

కాంగ్రెస్ వెంట నిలిచేదెవరు!

బీఆర్ఎస్ కంచుకోటలో ఏం జరుగుతుంది..!

సిరిసిల్ల రాజకీయ పరిణామాలపై సింగిడి ప్రత్యేకం

రాష్ట్రవ్యాప్తంగా సిరిసిల్ల నియోజక వర్గంపై విస్తృతంగా చర్చ నడుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిరిసిల్ల గడ్డపైన 'గడీల గోడలు బద్దలు కొడతాం' అంటూ చేసిన వ్యాఖ్యలు సిరిసిల్లలో విస్తృతంగా చర్చకు దారి తీశాయి. ఆ వ్యాఖ్యల ప్రభావం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం కావడమే కాకుండా, సిరిసిల్లలో ఏం జరుగుతుందన్న ఆసక్తి ప్రజల్లో నెలకొంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రధానమైన సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న పరిణామాలపై సింగిడి ప్రత్యేక కథనం

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 1 (సింగిడి)

రాష్ట్రంలో చిన్న జిల్లాగా పేరుపడిన రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ రెండు శాసనసభ నియోజకవర్గాలతో పాటు రెండు మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు 260 ఉన్నాయి. ప్రత్యేకంగా సిరిసిల్ల నియోజకవర్గంలో 114 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జిల్లా ఏర్పాటు తర్వాత కారు వెంటే రెండు నియోజకవర్గాలు, రెండు మున్సిపాలిటీలు నడిచిన పరిస్థితి. రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి పరిస్థితులు నెలకొన్నా సిరిసిల్ల నియోజకవర్గం మాత్రం కారు వెంటే నడుస్తూ వచ్చింది. సుదీర్ఘకాలం కల్వకుంట్ల తారక రామారావు సిరిసిల్ల నియోజకవర్గానికి శాసనసభ్యుడిగా ఉండడం, అనంతరం మంత్రిగా కూడా కొనసాగడం, ఆ క్రమంలో ప్రత్యేకంగా చేనేత, జౌళి శాఖను కూడా కేటీఆర్ చూడడం, మున్సిపల్ శాఖ మంత్రిగా కూడా వ్యవహరించడం సిరిసిల్ల నియోజకవర్గంపై తీవ్ర ప్రభావం చూపిందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. వస్త్ర పరిశ్రమ కేంద్రంగా ఉన్న సిరిసిల్ల నియోజకవర్గంలో, ముఖ్యంగా సిరిసిల్ల పట్టణంలో ఎవరు ఎన్ని వాగ్దానాలు చేసినా ప్రజలు కారు వెంటే ఉన్నట్లు అప్పటి ఫలితాలను చూస్తే స్పష్టమవుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రాజకీయ ప్రభావాలు, పరిణామాలు వేగంగా జరిగిపోతుండడం ...మిగతా 2లో



ఎర్రవల్లి భూ సర్వే నివేదిక రెడీ

2

ప్రభుత్వానికి నేడు సమర్పణ

325 సర్వే నంబర్‌లో 388 ఎకరాల పరిశీలన

244 మంది అనుభవదారులకు నోటీసులు

వెలికట్టలో 118 మందికి నోటీసులు

వెంకటాపూర్ రైతుల నుంచి అభ్యంతరాలు

నివేదికపై ప్రభుత్వ నిర్ణయంపై ఉత్కంఠ

దేవుళ్లపై మాట్లాడితే ప్రజల మద్దతు రాదు

2

శివుడు, శ్రీరాముడిని వేరు చేసి వ్యాఖ్యలా

ఇచ్చిన హామీలు పక్కనపెట్టి కొత్త వివాదాలు

రేవంత్ వ్యాఖ్యలకు కిషన్ రెడ్డి కౌంటర్

ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త

రెండు డీఏలు మంజూరు

ఏడాదికి రెండున్నర వేలకోట్ల అదనపు భారం

ఒక డీఏ రాబోయే జీతాలతో కలిపి పంపిణీ

తెలంగాణ రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

ఎల్‌నినో పరిస్థితులపై భేటీలో సుదీర్ఘ చర్చ

కరవు పరిస్థితులపై చర్యలకు సమాలోచనలు

ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లపై పలు సూచనలు

ప్రాజెక్టులపై పునస్సమీక్షించాలని నిర్ణయం

10 ఈపీసీ సాగునీటి ప్రాజెక్టుల నిలిపివేత

డిజిటల్ మీడియా అడ్వర్టైజింగ్‌కు న్యూ పాలసీ



హైదరాబాద్, అక్టోబర్ 1 (సింగిడి):

తెలంగాణలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేత త్వంలో గురువారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉద్యోగ సంఘాలు, జేఏసీ నాయకులతో ఇటీవల జరిపిన చర్చల అనంతరం ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు.. రాష్ట్రంలో ఉద్యోగులకు, పింఛనుదారులకు నిలిచిపోయిన పెండింగ్ కరువు భత్యాల్లో రెండు విడతల డీఏల విడుదలకు కేబినెట్ అధికారిక ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు , రిటైర్డ్ పెన్షనర్లకు వేతనాల పరంగా పెద్ద ఊరట లభించనుంది.కేబినెట్ నిర్ణయాల ప్రకారం.. ఉద్యోగులకు 3.64 శాతం , 2.74 శాతం చొప్పున మొత్తం రెండు డీఏలను మంజూరు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా ఒక డీఏను త్వరలోనే రాబోయే జీతాలతో కలిపి పంపిణీ చేయనుండగా, మరో డీఏను రాబోయే పండుగలు, తదుపరి షెడ్యూల్ ప్రకారం విడుదల చేయనున్నారు. అంతేకాకుండా, ఉద్యోగులు , పెన్షనర్లకు సంబంధించిన సుమారు రూ. 10,000 కోట్ల పాత జీపీఎఫ్, గ్రాట్యుటీ, మెడికల్ బిల్లుల బకాయిలను ప్రతి నెలా క్రమం తప్పకుండా ...మిగతా 2లో



మా ఆస్తులు.. మీ ఆస్తులు.. విచారణకు సిద్ధమా?

2

సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్!

సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్

తప్పు తేలితే శిక్షకు సిద్ధమన్న కేటీఆర్

హామీలపై పోరాటం కొనసాగిస్తాం

తెలంగాణ రాజకీయాల్లో ఆస్తుల వ్యవహారం మరోసారి వేడెక్కింది. సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సవాల్ విసిరారు.

-హైదరాబాద్, అక్టోబర్ 1 (సింగిడి)

తెలంగాణకు అమిత్ షా రాక

2

అక్టోబర్ 4న రాష్ట్రంలో పర్యటన



'సర్'లో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు

తెలంగాణ ప్రధాన ఎన్నికల కమిషనర్

65 లక్షల మంది నోటీసులకు సమాధానం ఇచ్చారని వెల్లడి


ఖైరతాబాద్ నియోజకవర్గంలో 80 వేల మందికి నోటీసులు ఇచ్చామన్న సుదర్శన్ రెడ్డి

సర్ ప్రక్రియను పాడిగించే ఉద్దేశం లేదని స్పష్టీకరణ

2

తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 80 వేల మందికి నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు.

-హైదరాబాద్, అక్టోబర్ 1 (సింగిడి)



ఖైరతాబాద్ ఉపఎన్నిక నోటిఫికేషన్ ఆపండి

హైకోర్టుకు విజయారెడ్డి.. విచారణ వాయిదా

ఉపఎన్నిక నోటిఫికేషన్‌పై హైకోర్టులో విచారణ

నోటిఫికేషన్ నిలిపివేయాలని కోరుతూ విజయారెడ్డి పిటిషన్

దానం నాగేందర్ ఎన్నికపై వేసిన పాత పిటిషన్ పెండింగ్‌లో ఉందని వాదన

2

లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ



యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని నరేంద్ర మోదీ

స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని

2

యూనియన్ పబ్లిక సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.

-న్యూఢిల్లీ, అక్టోబర్ 1 (సింగిడి)

మేం అభివృద్ధి చేస్తే.. మాపై వ్యక్తిగత దూషణలా!

గంగుల కమలాకర్

సీఎం పర్యటనపై బీఆర్ఎస్ శ్రేణుల విమర్శలు



సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 1 (సింగిడి)

మేం అభివృద్ధి చేస్తే మాపై వ్యక్తిగత దూషణలా అంటూ మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో పలువురు బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో గంగుల కమలాకర్ మాట్లాడుతూ కరీంనగర్‌తో పాటు సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ప్రారంభమైన అభివృద్ధి పనులు మధ్యలోనే ఆగిపోయాయని, సమీక్ష సమావేశంలో ఈ విషయంపై ఏమైనా మాట్లాడతారని అనుకుంటే కనీసం ప్రస్తావించలేదని అన్నారు.కరీంనగర్ పట్టణంలో రోడ్ల అభివృద్ధి కోసం రూ.350 కోట్లతో పనులు చేపట్టామని, ప్రస్తుతం ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని ఆరోపించారు. కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్‌ఫ్రంట్, రైల్వే బ్రిడ్జి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష చేస్తారని అనుకుంటే, ముఖ్యమంత్రి వ్యక్తిగత దూషణలకు పరిమిత మయ్యారని ఆరోపించారు.

"ఎంతోమంది ముఖ్యమంత్రులను చూశాను. రేవంత్‌రెడ్డిలా వ్యక్తిగత విమర్శలు చేసేవారిని ఎక్కడా చూడలేదంటూ అన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నలు సంధించారు. మీడియా సమావేశంలో బోయినపల్లి వినోద్‌కుమార్, నారదాసు లక్ష్మణరావు, రసమయి బాలకిషన్, సుంకే రవిశంకర్, జీవన్‌రెడ్డి, తుల ఉమ పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త

విడుదల చేస్తూ రాబోయే కాలంలో పూర్తిగా చెల్లించేలా బడ్జెట్ కేటాయింపులపై స్పష్టమైన కార్యాచరణకు అంగీకారం తెలిపింది. డీఏల విడుదలతో పాటు పే రివిజన్ కమిషన్ నివేదిక అమలుపై కూడా కేబినెట్ భేటీలో విస్త తంగా చర్చించారు. పీఆర్సీ కమిటీ అందించే తుది నివేదికను పరిశీలించి, వీలైనంత త్వరగా కొత్త వేతన సవరణపై నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగ సంఘాల విన్నపాలను సానుకూలంగా పరిశీలించి ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం వెల్లడించింది. కేబినెట్ తీసుకున్న ఈ నిర్ణయంపై ఉద్యోగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల అంశాలతో పాటు రాష్ట్ర అభివ ద్ధి, పరిపాలనా సంస్కరణలపై కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో ధరణి పోర్టల్ స్థానంలో తీసుకురానున్న కొత్త భూపరిపాలన వ్యవస్థ, నిషేధిత భూముల జాబితా సమీక్ష , రైతులకు సంబంధించిన పలు సంక్షేమ పథకాల అమలుపై సభలో చర్చ జరిగింది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పన, అభివ ద్ధి పనులకు సంబంధించి వివిధ నిధుల మంజూరుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. గురువారం నాటి కేబినెట్ సమావేశం బహుళ ప్రాధాన్యత కలిగిన నిర్ణయాలతో ముగిసింది. దసరా, దీపావళి పండుగల వేళ విడుదలైన రెండు డీఏల నిర్ణయం ప్రభుత్వ ఉద్యోగ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ నిర్ణయానికి సంబంధించిన పూర్తి వివరాలు, చెల్లింపుల షెడ్యూల్ , అర్హతలతో కూడిన అధికారిక జీవోలు ఆర్థిక శాఖ ద్వారా త్వరలోనే వెలువడనున్నాయి. ఎల్ నినోను ఎదుర్కోవడంపై కేబినెట్ లో చర్చించారు. సబ్ కమిటీని నియమించనున్నారు. కేంద్రాన్ని సాయం అడగాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎల్నినో ప్రభావం తీవ్రంగా ఉన్నందున కరవు మండలాలను ప్రకటించి తగిన సాయం అందించాలని కేంద్రాన్ని తెలంగాణ కేబినెట్ కోరింది. త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడంతో పాటు దిల్లీకి మంత్రుల బ ందం వెళ్లి కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా సుమారు 7,800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తికి మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు డీఏలను రాష్ట్ర మంత్రివర్గం మంజూరు చేసింది. తెలంగాణ డిజిటల్ మీడియా అడ్వ రైజింగ్ పాలసీని మంత్రివర్గం ఆమోదించింది. వివిధ కేటగిరీల్లోని భూముల క్రమబద్ధీకరణ కోసం కొత్తగా దరఖాస్తులు స్వీకరించేందుకు వచ్చే మంత్రివర్గ సమావేశంలో చర్చించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ జరిగింది. రాష్ట్రంలో ఈ ఏడాది సుమారు 17 శాతం వర్షపాతం లోటు నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా



235 మండలాల్లో తీవ్ర వర్షాభావంతో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. కరువు ప్రాంతాల్లో తక్షణం చేపట్టాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీకి సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నివేదిక వచ్చిన తర్వాత అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రివర్గంలో నిర్ణయించారు. అఖిల పక్షంతో పాటు రైతు సంఘాలు, వివిధ రంగాల నిపుణులతో భేటీలు ఏర్పాటు చేసి ఉపశమన చర్యలపై సలహాలు సూచనలు స్వీకరించాలని సీఎం తెలిపారు. కరువు మండలాలు ప్రకటించడంతో పాటు.. రాష్ట్రానికి తగిన సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి క్యాబినెట్ విజ్ఞప్తి చేసింది.ఎల్‌నినో పరిస్థితులతో గణనీయంగా పెరిగిన విద్యుత్తు వినియోగంపై కేబినెట్ చర్చించింది. రాష్ట్రంలో సాధారణంగా రోజుకు 15వేల మెగావాట్ల విద్యుత్తు వినియోగం ఉండగా ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో 19 వేల 892 మెగావాట్ల డిమాండ్ కు చేరింది.ఈ నేపథ్యంలో డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్తు ఉత్పత్తి, సరఫరాపై ప్రత్యేక ద ష్టి సారించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎక్కడా కోతలేకుండా సరఫరా చేసేందుకు అవసరమైనంత విద్యుత్తును సమకూర్చుకోవాలని, అవసరమైన మేరకు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. భవిష్యత్తు డిమాండ్, అవసరాలను ద ష్టిలో పెట్టుకొని కొత్తగా పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి, విద్యుత్తు సమీకరణపై ద ష్టి పెట్టాలని నిర్ణయించింది. దాదాపు 7 వేల 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి లక్ష్యంగా యూనిట్లు నెలకొల్పేందుకు ఆమోదం తెలిపింది. ఈ సీజన్‌లో సుమారు 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉంటుందని పౌరసరఫరాల శాఖ అంచనా వేసింది. అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు, సిబ్బంది, మౌలిక వసతులను సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్‌నినో పరిస్థితులు, ఉష్ణోగ్రతల ప్రభావంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగినట్లు కేబినెట్‌లో చర్చించారు. తెలంగాణలో సాధారణంగా రోజువారీ విద్యుత్ వినియోగం సుమారు 15 వేల మెగావాట్ల వరకు ఉండగా.. ఈ సీజన్‌లో పీక డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరింది. గత ఏడాది గరిష్ఠ డిమాండ్ 16,613 మెగావాట్లుగా ఉంది.పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని కేబినెట్ నిర్ణయించింది. అవసరమైన విద్యుత్‌ను కొనుగోలు చేయడంతో పాటు భవిష్యత్ అవసరాలను ద ష్టిలో పెట్టుకుని కొత్త విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో మొత్తం 7,800 మెగావాట్ల కొత్త విద్యుత్ సామర్థ్యాన్ని అభివ ద్ధి చేసేందుకు కేబినెట్ నిర్ణయించింది. ఇందులో 3,000 మెగావాట్ల సోలార్ విద్యుత్, 4,000 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్, 800 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పోటీ బిడ్డింగ్ విధానంలో ఈ ప్రాజెక్టులను చేపట్టాలని నిర్ణయించారు. భవిష్యత్‌లో విద్యుత్ డిమాండ్ పెరిగినా సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ పనులను వేగవంతం చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపట్టనున్నారు.కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో సమీక త పండ్ల మార్కెట్ నిర్మించేందుకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. జూన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. సుమారు 240 ఎకరాల్లో అత్యాధునిక సదుపాయాలతో మార్కెట్‌ను అభివ ద్ధి చేయనున్నట్లు ప్రభుత్వం అప్పట్లో వెల్లడించింది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పునఃసమీక్షించాలని కేబినెట్ నిర్ణయించింది. గతంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా అసంపూర్తిగా ఉన్న 10 ఈపీసీ సాగునీటి ప్రాజెక్టులను నిలిపివేయడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితి, వ్యయం, ప్రయోజనాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రభుత్వం సమీక్ష కొనసాగించనుంది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ పోస్టును మంజూరు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. అలాగే ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారాలను సమన్వయం చేసేందుకు నలుగురు గ్రూప్-1 అధికారులను నియమించేందుకు ఆమోదం తెలిపింది. తెలంగాణలో డిజిటల్ మీడియా సంస్థలకు సంబంధించి ప్రత్యేక ప్రకటన విధానాన్ని తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యునికేషన్ (సీబీసీ) విధానానికి అనుగుణంగా రాష్ట్రానికి ప్రత్యేక డిజిటల్ మీడియా అడ్వ రైజింగ్ పాలసీ రూపొందించనున్నారు. ఈ విధానం ద్వారా డిజిటల్ మీడియాకు ప్రభుత్వ ప్రకటనల జారీకి ప్రత్యేక మార్గదర్శకాలు ఏర్పడే అవకాశం ఉంది.



లక్షలాది యువత ఆకాంక్షలకు

ప్రతీక యూపీఎస్సీ

ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు" అని మోదీ అన్నారు. స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు. యూపీఎస్సీ వందేళ్ల ప్రస్థానంపై మోదీ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక సంస్థ వందేళ్లు పూర్తి చేసుకోవడం కాదు, ఇది లక్షలాది యువత ఆశయాల వేదిక. ప్రతి భారతీయుడు ఈ సంస్థపై ఉంచిన అచంచల విశ్వాసానికి ఇది నిలువుటద్దం. ఈ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సివిల్ సర్వీసుల చరిత్రను, మహనీయుల సేవలను మోదీ గుర్తుచేసుకున్నారు. "1920లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆనాడు బ్రిటిష్ పాలన ఉన్నప్పటికీ ఆయన సంస్కృతంలో పేపర్ రాశారని ఇక్కడి గ్యాలరీలో చూశాను. అదేవిధంగా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని నడపడంలో సర్దార్ వల్లభ్‌భారు పటేల్ కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర భారతానికి అవసరమైన 'ఉక్కు చట్రాన్ని' (స్టీల్ ఫ్రేమ్) సర్దార్ పటేల్ అందించారు. ఈ సంస్థను దేశానికి ఒక ప్రధాన స్తంభంగా తీర్చిదిద్దారు" అని మోదీ వివరించారు.1926 అక్టోబర్ 1న పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా ప్రారంభమైన ఈ సంస్థ, శతాబ్ద కాలంలో ఎన్నో మార్పులకు లోనై స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా రూపుదిద్దుకుందని ప్రధాని గుర్తుచేశారు. గతేడాది అక్టోబర్ 1న ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు ఈ కార్యక్రమంతో ముగిశాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు, సభ్యులు, కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, విద్యావేత్తలు, యూపీఎస్సీ అధికారులు పాల్గొన్నారు.

9/11 తరహా విషాదాన్ని అడ్డుకున్న భారతీయుడు

కెప్టెన్ స్మిత్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 1 (సింగిడి):

ఫ్లెదుబారు విమానంలో పెను ప్రమాదాన్ని అడ్డుకున్న భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మేచ్చార్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. తీవ్రంగా గాయపడినా సమయస్ఫూర్తి, ధైర్యంతో వ్యవహరించి 9/11 తరహా విషాదాన్ని అడ్డుకున్నారని కొనియాడారు. గురువారం ఢిల్లీలో జరిగిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శతాబ్ది వేడుకల్లో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. "కెప్టెన్ స్మిత్ అసాధారణమైన సహనం, సమయస్ఫూర్తి, ధైర్యాన్ని ప్రదర్శించారు. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లు.. ఒక భారతీయుడు 9/11 తరహా విషాదాన్ని అడ్డుకున్నాడు" అని మోదీ పేర్కొన్నారు. అంతకుముందు కూడా స్మిత్‌ను 'హీరో'గా అభివర్ణించిన ప్రధాని.. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. దుబారు నుంచి టెల్ అవీవ్‌కు బుధవారం బయలుదేరిన ఫ్లెదుబారు ఎఫ్‌జెడ్1073 విమానంలో కాకపిట్‌లో ఇద్దరు పైలట్ల మధ్య ఘర్షణ జరిగిన విషయం తెలిసిందే. ఇజ్రాయెల్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. స్మిత్ మచ్చార్‌పై దాడి చేసి కో-పైలట్ విమానాన్ని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించాడు. అదే సమయంలో విమానం ఒక్కసారిగా భారీగా కిందకు దిగొచ్చింది. దాదాపు 17,000 అడుగుల ఎత్తు ఒక్క నిమిషంలోనే కోల్పోయినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ వివరాలు వెల్లడించాయి. తీవ్రంగా గాయపడిన స్మిత్ మచ్చార్ కాకపిట్ తలుపు తెరిచేందుకు ప్రయత్నించడంతో ప్రయాణికులు, సిబ్బంది లోపలికి వెళ్లగలిగారు. అనంతరం దాడికి పాల్పడిన కో-పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. విమానాన్ని సౌదీ అరేబియాలోని తబూకకు మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు. విమానంలో 174 మంది ఉన్నారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ కూడా స్మిత్ ధైర్యాన్ని ప్రశంసించారు. ఆయన చర్యల వల్ల ప్రపంచవ్యాప్తంగా తీవ్ర విషాదానికి దారితీసే ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు. స్మిత్ ప్రస్తుతం సౌదీ అరేబియాలో చికిత్స పొందుతున్నారు. ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నట్లు భారత అధికారులు తెలిపారు.

కారు వెనక నడిచేదెవరు.. కాంగ్రెస్ వెంట నిలిచేదెవరు!

గమనించవచ్చు. అయితే అవేవీ పెద్దగా బీఆర్ఎస్‌ను కదిలించలేకపోయాయి. జిల్లాలో ప్రధానంగా వేములవాడ నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్ ప్రభావం చూపినట్లు కనిపించినా, సిరిసిల్ల నియోజకవర్గంలో మాత్రం ఎలాంటి ప్రభావం చూపలేకపోయింది. సిరిసిల్ల కేటీఆర్ ఖాతాలో ఉండడం, ఆయన బీఆర్ఎస్ పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తుండడంతో సిరిసిల్ల నియోజకవర్గంపై ప్రత్యేకంగా దృష్టి సారించారనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. ఫలితాలు కూడా వాటిని రుజువు చేస్తున్నాయి. జిల్లాలో 260 గ్రామపంచాయతీలలో బీఆర్ఎస్ ఖాతాలో 107, కాంగ్రెస్ ఖాతాలో 97, బీజేపీ ఖాతాలో 21 గ్రామపంచాయతీలు ఉండగా, మిగిలిన గ్రామపంచాయతీల్లో స్వతంత్ర అభ్యర్థులు జెండా ఎగురవేసినట్లు లెక్కలు తెలుపుతున్నాయి. సిరిసిల్ల నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ కానీ, ఇతర రాజకీయ పార్టీలు కానీ బి ఆర్ ఎస్ ను కదిలించలేకపోయారనే అభిప్రాయం ప్రజల్లో ఉండేది. పంచాయతీ ఎన్నికల్లోనూ సిరిసిల్ల నియోజకవర్గంలో కారు ప్రభావం చూపిందని లెక్కలు చెబుతున్నాయి. జిల్లాలో ఉన్న రెండు నియోజకవర్గాల్లో ఒక్కో మున్సిపాలిటీ చొప్పున కాంగ్రెస్ టిఆర్ఎస్ ఖాతాలో ఉన్నాయి. వీటిలో వేములవాడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేయగా, సిరిసిల్ల మున్సిపాలిటీ విషయంలో మాత్రం చతికిలపడిందనేది పరిశీలకుల అభిప్రాయం. వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రస్తుత ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ రాజకీయంగా కాంగ్రెస్ ప్రతిష్ఠను నిలబెట్టారని చెప్పొచ్చు. కొంతమేరకు వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రతిష్ఠ పెరి



గిందని లెక్కలు చెబుతున్నాయి. ఎట్టకేలకు వేముల వాడ మున్సిపాలిటీ కాంగ్రెస్ వశమైంది.
సిరిసిల్ల మున్సిపాలిటీలో మాత్రం ప్రజలు కారు వెంటే నడిచిన పరిస్థితి. బీఆర్ఎస్ అధికారంలో ఉండి, మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ ఉన్న సమయంలో కూడా సిరిసిల్ల మున్సిపాలిటీపై గెలుపు జెండా ఎగురవేసినప్పటికీ, సొంతంగా ఆ పార్టీ బలం అప్పట్లో అంతంతమాత్రమే అన్నది లెక్కలు చూస్తే అర్థమవుతుంది.
చిత్రంగా బీఆర్ఎస్ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో 39 వార్డుల్లో 27 కౌన్సిలర్ స్థానాలను గెలుపొంది రికార్డు సృష్టించగా, కాంగ్రెస్ ఆరుగురు కౌన్సిలర్ సభ్యులతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. భారతీయ జనతా పార్టీ ఐదు కౌన్సిలర్ స్థానాలను ఎన్నికల్లో గెలుచుకుంది.
మొత్తానికి సిరిసిల్ల నియోజకవర్గం బీఆర్ఎస్‌కు పెట్టని కోటగా ఉందని లెక్కలు చెబుతున్నాయి.

రేవంత్‌రెడ్డి గర్జన ప్రభావం..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిరిసిల్ల పర్యటన తర్వాత జిల్లా రాజకీయాల్లో ఎలాంటి ప్రభావం చూపుతుందన్న చర్చ జిల్లాలో విస్తృతంగా నడుస్తుంది. సిరిసిల్ల నియోజకవర్గ ప్రజల ఆలోచనలపై ఏ మేరకు ప్రభావం చూపుతుంది అన్నది ఆసక్తికర అంశం. ప్రధానంగా సిరిసిల్ల నియోజకవర్గంలో ఈ చర్చ మరింత ఆసక్తికరంగా కనిపిస్తోంది.
సిరిసిల్ల నియోజకవర్గంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన ప్రభావం ఎలా ఉంటుందనే దానిపై అనేక ఊహాగానాలు నడుస్తున్నాయి. సిరిసిల్ల నియోజకవర్గంలో నేత వృత్తిదారుల సామాజిక వర్గం ఎక్కువగా ఉంటుందనే విషయం తెలిసిందే.
ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పడంతో పాటు, సిరిసిల్ల నేత కార్మికులకు ఉపాధి విషయంలో ఇందిరమ్మ ఆర్థర్ల ప్రభావం కనిపిస్తోందని, సభకు తరలివచ్చిన వారిలో నేత కార్మికుల కుటుంబాలకు చెందిన మహిళలు అత్యధికంగా ఉండడం, ప్రత్యేకంగా నిధుల కేటాయింపు ప్రభావం చూపించే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.
సిరిసిల్ల నియోజకవర్గంలో మాత్రం రాజకీయ పార్టీల మధ్య పరస్పర ఆరోపణల పర్వం కొనసాగుతుండగా, ప్రజలు ఎటువైపు నడుస్తారన్నది ఆసక్తికర అంశంగా మారింది.
బీఆర్ఎస్ కంచుకోట బీటలు వారుతోందా..? కాంగ్రెస్ గెలుపు జెండా ఎగురవేస్తుందా..? కమలం వికసించే అవకాశాలు ఉన్నాయా..? ప్రజలు ఏ జెండా వెంట నడుస్తారన్నది కాలమే తేల్చాల్సిన అంశం.

మా ఆస్తులు.. మీ ఆస్తులు..

విచారణకు సిద్ధమా?

తమ కుటుంబ ఆస్తులతో పాటు రేవంత్‌రెడ్డి కుటుంబ ఆస్తులపైనా సుప్రీంకోర్టు లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. ఈ విచారణలో తమ తప్పు తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు.
సిరిసిల్ల పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి తమ కుటుంబ ఆస్తులపై చేసిన ఆరోపణలకు కేటీఆర్ స్పందించారు. వ్యాపారం చేయడం తప్పా? అని ప్రశ్నించారు. తాను 2006లో హోటల్ వ్యాపారం ప్రారంభించానని చెప్పారు. ప్రస్తుతం మూడు హోటళ్లు ఉన్నాయని తెలిపారు. తన ఆస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లలో వెల్లడించానని పేర్కొన్నారు. సిరిసిల్లలో చేనేత కార్మికుల సమస్యలను సీఎం పట్టించుకోలేదని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆత్మహత్య చేసుకున్న 35 మంది చేనేత కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల పరిహారం ప్రకటిస్తారని ఆశించామని చెప్పారు. అయితే సీఎం తన పర్యటనలో రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తున్నందుకే తమ కుటుంబంపై ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రభుత్వం ఇలాంటి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ఇక హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

దేవుళ్లపై మాట్లాడితే ప్రజల మద్దతు రాదు

హైదరాబాద్, అక్టోబర్ 1 (సింగిడి):

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పరమేశ్వరుడు పేదల దేవుడని, శ్రీరాముడు ధనికుల దేవుడని సీఎం చేసిన వ్యాఖ్యలు మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు స ష్టించేలా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి తన వ్యాఖ్యలతో ఏకంగా దేవుళ్లను కూడా రాజకీయాల్లోకి లాగారని కిషన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. శివుడు, రాముడి పేర్లతో చేసిన ఈ వ్యాఖ్యలు యావత్ హిందూ సమాజాన్ని అవమానించేలా ఉన్నాయని, హిందువుల మధ్య అనవసర గొడవలు పెట్టే ప్రయత్నమని అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కనపెట్టి, ఇలాంటి కొత్త వివాదాలను ముందుకు తెస్తోందని ఆరోపించారు. ప్రజలను విభజించడం కాంగ్రెస్ పార్టీకి ఎప్పటినుంచో ఉన్న అలవాటు అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ఒక సవాల్ విసిరారు. "హిందూ దేవుళ్లపై మాట్లాడిన విధంగా ఇతర మతాల దేవుళ్ల గురించి మాట్లాడే ధైర్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందా" అని ఆయన ప్రశ్నించారు.

ఖైరతాబాద్ ఉపఎన్నిక నోటిఫికేషన్ ఆపండి

ఖైరతాబాద్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నిక నోటిఫికేషన్ జారీ చేయకుండా భారత ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణను తెలంగాణ హైకోర్టు మంగళవారానికి వాయిదా వేసింది. దివంగత మాజీ మంత్రి పి. జనార్దన్ రెడ్డి కుమార్తె విజయారెడ్డి ఈ మేరకు ఉన్నత న్యాయస్థానంలో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. విజయారెడ్డి తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, 2024 ఎన్నికల్లో దానం నాగేందర్ విజయాన్ని సవాల్ చేస్తూ తమ క్లయింట్ దాఖలు చేసిన ఎలక్షన్ పిటిషన్ ఇంకా కోర్టులో పెండింగ్‌లో ఉందని గుర్తుచేశారు. ఆ ఎన్నికల అఫిడవిట్‌లో దానం నాగేందర్ తప్పుడు సమాచారం ఇచ్చారని ఆయన ఆరోపించారు. ఈ పాత పిటిషన్‌పై తుది తీర్పు వెలువడే వరకు ఖైరతాబాద్ ఉపఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేయకుండా నిలిపివేయాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. వాదనలు విన్న హైకోర్టు, ఈ పిటిషన్‌పై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. కోర్టు తాజా నిర్ణయంతో ఖైరతాబాద్ ఉపఎన్నిక ప్రక్రియపై ప్రస్తుతానికి ఉత్కంఠ నెలకొంది.

మమతా వర్గానికి సుప్రీంలో చుక్కెదురు

న్యూఢిల్లీ, అక్టోబర్ 1 (సింగిడి):

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ వర్గానికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. స్తంభింపజేసిన నాలుగు బ్యాంకు ఖాతాలను వినియోగించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం గురువారం తోసిపుచ్చింది. ఈ ఖాతాల్లో సుమారు రూ. 804 కోట్ల మేర నిధులు ఉన్నట్లు సమాచారం. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ పి.బి. వరాలేలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. కలకత్తా హైకోర్టు గతంలో జారీ చేసిన ఉత్తర్వులలో జోక్యం చేసుకునేందుకు ధర్మాసనం నిరాకరించింది. పార్టీలో నెలకొన్న వర్గపోరు కారణంగా కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే పార్టీ గుర్తును స్తంభింపజేసిందని, ఈ నేపథ్యంలో సదరు నిధులు యాజమాన్య హక్కులపై స్పష్టత రావాల్సి ఉందని కోర్టు అభిప్రాయపడింది. ఈ దశలో నిధుల వినియోగంపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేస్తూ, కేసు విచారణను వేగవంతం చేయాలని కలకత్తా హైకోర్టును ఆదేశించింది. ఆర్థిక అవకతవకల ఆరోపణలు, పలు ఎఫ్ఐఆర్‌ల నమోదు నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ పోలీసులు ఈ నాలుగు ఖాతాలను స్తంభింపజేశారు. దీనిపై మమతా వర్గం కలకత్తా హైకోర్టును ఆశ్రయించగా, ఆగస్టు 27న వారికి ఎటువంటి మధ్యంతర ఊరట లభించలేదు. అయితే, రోజువారీ పార్టీ నిర్వహణ ఖర్చుల కోసం కోర్టు నియమించిన ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో ఇతర ఖాతాలను పరిమితంగా వినియోగించుకోవడానికి హైకోర్టు అనుమతినిచ్చింది. ఖాతాల స్తంభనతో పార్టీ కార్యకలాపాలు నిలిచిపోతున్నాయని మమతా వర్గం వాదించినప్పటికీ, సుప్రీంకోర్టు మాత్రం హైకోర్టు నిర్ణయాన్నే సమర్థించింది.

తెలంగాణకు

అమిత్ షా రాక


అక్టో

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 01 (సింగిడి): జిల్లా పరిధిలోని పూడూరు మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన అర్హులైన 26 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 1,00,116 చొప్పున మొత్తం రూ. 26,03,016 విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ప్రజాప్రతినిధులు,అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆయన పంపిణీ చేశారు.

తుర్కయాంజాల్ డివిజన్ అధ్యక్షులుగా అడ్వకేట్ పట్నం రమేష్ కురుమ నియామకం



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 01 (సింగిడి): బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు గుండె శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో తుర్కయంజల్ డివిజన్ కమిటీ ని ప్రకటించడం జరిగింది. అధ్యక్షులుగా పట్నం రమేష్ కురుమ, ఉపాధ్యక్షులుగా లపంగి రాజు ప్రధాన కార్యదర్శి మల్లెల రఘు, కోశాధికారి చెక్కరంజిత్ కుమార్, కార్యదర్శి నెమలి సత్యనారాయణ గార్లను నియమించారు. అనంతరం అక్టోబర్ 9 నాడు బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవార్ కాన్షీరామ్ గారి వర్ధంతి సందర్భంగా బడంగ్ పేట్ లో జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బహిరంగ సభ యొక్కగోడ పత్రిక ను విడుదల చేసి మాట్లాడుతూ రాబోయే జి ఎచ్ ఏం సి ఎన్నికలలో ఆదిభట్ల సర్కిల్ 4 డివిజన్ లను బహు జన్ సమాజ్ పార్టీ కైవసం చేసు కుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు వద్దిగల్ల బాబు, సీనియర్ నాయకులు బూతం రమణ,డా. యడవల్లి శ్యామ్,గుర్రం రమేష్,ఆక శ్రీకాంత్ గారు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేత



జవహర్ నగర్, అక్టోబర్ 01 (సింగిడి): సేవే పరమావధిగా .. అభాగ్యులకు, అభయ హస్తంలా నిలుస్తూ, జవహర్ నగర్ లో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ కెఎన్ఆర్ కాలనీలో, కాలనీ వాసుడు పట్నాల చంద్రశేఖర్ హఠాత్తుగా మరణించగా విషయం తెలుసుకున్న శ్రీనివాస్ గుప్తా చంద్రశేఖర్ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకోవడంలోనే ఆత్మ సంతృప్తి దాగి ఉందని ప్రేమే పరమావధిగా సేవ చేయడంలోనే ఆత్మసంతృప్తి సాధించవచ్చునని తెలిపారు. జవహర్ నగర్ లో గరీబోల్లే ఎక్కువగా నివసిస్తున్నారని వారి అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తూ, పేద ప్రజలకు అండగా నిలవాలి అన్నారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, కందుల శంకర్, పండాల రాజు గౌడ్, సింగం బాలరాజ్ పటేల్, భాశెట్టి వీరేష్, ఉచ్చంతల రాములు, నంగునూరు అశోక్ గుప్తా, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల బాధ్యత నాది... అభివృద్ధి, సంక్షేమం

ప్రజలకు చేర్చే బాధ్యత మీది

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

యాచారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 01 (సింగిడి): హైదరాబాద్ నగరాన్ని తలదన్నేలా యాచారం మండలాన్ని తీర్చిదిద్దుతామని... అధ్వానస్థితిలో ఉన్న మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. యాచారం మండల పరిషత్ కార్యాలయంలో అన్నిశాఖల అధికారులు, గ్రామాల ప్రజాప్రతినిధులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గత సమావేశం అనంతరం, చేపట్టిన కార్యక్రమాలు, పథకాల అమలుతీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. పలువురు అధికారులు సమావేశానికి హాజరుకాకపోవటంతో అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే... నిర్లక్ష్యధోరణి వీడకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పాలనలో జవాబుదారీతనం అవసరం...

అధికారులు కార్యాలయాలకే పరిమితం కావొద్దని మల్‌రెడ్డి తెలిపారు. పనుల కోసం వచ్చే ప్రజలను చుట్టూ తిప్పుకోకుండా జవాబుదారీతనంతో పనిచేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇతర పథకాల అమలులోనూ రాజకీయాలకతీతంగా పేదలను గుర్తించి, అర్హులైన వారందరికీ అందించాలన్నారు. అభివృద్ధికి అవసరమయ్యే నిధుల బాధ్యత తనదని చెప్పిన ఎమ్మెల్యే... అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేర్చే బాధ్యత అధికారులపైనే ఉంటుందని తెలిపారు.

భూములు కోల్పోయిన రైతులందరికీ న్యాయం చేస్తాం...

విషపూరిత ఫార్మా ఏర్పాటుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ నాయకులు... పరిహారం విషయంలోనూ రైతులకు అన్యాయం చేశారని మల్‌రెడ్డి రంగారెడ్డి మండిపడ్డారు. గతంలో ఎకరానికి రూ. 8లక్షలిస్తే, తాము పరిహారంతో పాటు కోటిన్నర విలువైన స్థలం బాధితులకిచ్చి ఆదుకుంటున్నట్లు తెలిపారు. అసైన్డ్ రైతులు, కబ్జాలో ఉన్న వారందరికీ న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటికి వెళ్లి ధ్రువపత్రాలను ఆన్లైన్లో అప్లోడింగ్ చేయండి

- రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశం





మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 01 (సింగిడి): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) లో భాగంగా ఇంటింటికి వెళ్లి ధ్రువపత్రాలను స్వీకరించి వెంటనే ఆన్ లైన్ అప్ లోడింగ్ చేయాలని, అందులో ఏలాంటి తప్పులు జరుగకుండా పటిష్టంగా, వేగవంతంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. బుధవారం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ధ్రువపత్రాల ఆప్ లోడింగ్ ప్రక్రియలో భాగంగా కూకట్ పల్లి మండలంలోని ప్రగతి నగర్ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ మను చౌదరి తో కలిసి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటును నిర్ధారించే ప్రక్రియ, ఎన్నికల సంఘం నిర్ధారించిన ధృవీకరిణ పత్రాల సమర్పణ, క్షేత్రస్థాయి సహాయం, రికార్డుల పరిశీలన మరియు ధృవీకరిణ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. బిఎల్ఓలు తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి ధృవీకరణలు స్వీకరించాలని, వారితో పాటు సూపర్ వైజర్ కూడా వెళ్లి పరిశీలించాలని సూచించారు. ధృవీకరణ పత్రాలను వెంటనే ఆప్ లోడ్ చేయాలని బిఎల్ఓలను ఆదేశించారు. బిఎల్ఓలు ఏవిధంగా ఆన్ లైన్ అప్లోడ్ చేస్తున్నారనే ప్రక్రియను సిఈఓ స్వయంగా పరిశీలించారు. ఏయే ధృవీకరణలు ఎక్కువగా ఇస్తున్నారని బిఎల్ఓలను అడుగగా ఎస్ఎస్సి మెమో, పాస్ పోర్టు ఎక్కువగా ఇస్తున్నారని బిఎల్ఓ సమాధానమిచ్చారు. జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిబంధనల మేరకు పకడ్బందీగా, పారదర్శకంగా వేగవంతంగా నిర్వహించాలని సంబంధిత ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలను, సూపర్వైసర్లను, బిఎల్ఓలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశించారు. అర్హత కలిగిన ఓటర్ల వివరాలు క్రమపద్ధతిలో నమోదు అయ్యేలా, సంబంధిత పత్రాల పరిశీలన లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు తగినంత సిబ్బందిని నియమించి, రోజువారీ లక్ష్యాలు, ప్రామాణిక విధానాలు, సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పనులను కొనసాగించాలని సూచించారు. హియరింగ్ నిర్వహణ, దరఖాస్తుల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం తదితర అంశాలను సమీక్షించి, ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జోనల్ కమీషనర్ మయాంక్ సింగ్, కూకట్ పల్లి తహసీల్దార్ అశోక్, డిప్యూటి కమీషనర్, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, సూపర్ వైజర్లు , బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరులో 5 ఎకరాల్లో సమీకృత 'మోడల్ మార్కెట్'

భవిష్యత్ జనాభా అవసరాలకు అనుగుణంగా ఆధునిక నిర్మాణం

సర్వేనం. 203లో స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

భూ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



రామచంద్రాపురం, అక్టోబర్ 01 (సింగిడి): వేగంగా విస్తరిస్తున్న పటాన్‌చెరు నియోజక వర్గంలో ప్రజల మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరులో భవిష్యత్ అవసరాలు, పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని ఐదు ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక 'మోడల్ వెజ్ అండ్ నాన్-వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్' ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. బుధవారం కొల్లూరు పరిధిలోని సర్వే నంబర్ 203లో మార్కెట్ నిర్మాణానికి ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థల విస్తీర్ణం, సరిహద్దులు, రవాణా సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, కొల్లూరు మరియు తెల్లాపూర్ పరిసర ప్రాంతాలు ఐటీ కారిడార్‌కు ఆనుకుని ఉండటంతో నివాస, వాణిజ్య రంగాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. స్థానిక ప్రజలకు నిత్యావసరాలు ఒకే చోట దొరికేలా, రైతులకు తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునేలా అన్ని హంగులతో ఈ మోడల్ మార్కెట్‌ను తీర్చిదిద్దుతామని తెలిపారు. మార్కెట్‌లో కూరగాయలు, పండ్లు, పూలు, మాంసం విక్రయాలకు ప్రత్యేక బ్లాకులు, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు, విశాలమైన పార్కింగ్ సదుపాయం, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లతో సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. మార్కెట్‌కు అవసరమైన భూమి సర్వే ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి, ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేయాలని తహసీల్దార్ సరస్వతిని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన పూర్తి నివేదికను వెంటనే కలెక్టరేట్‌కు సమర్పించి నిధుల మంజూరుకు ఫైల్ సిద్ధం చేయాలన్నారు. నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా మౌలిక వసతుల విస్తరణను ప్రాధాన్యతా క్రమంలో చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు సోమిరెడ్డి, రాములు గౌడ్, ఉమేశ్వర్,శ్రీపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి,కోటి హర్ష, నర్సింగ్, మాజీ ప్రజాప్రతినిధులు, జిహెచ్ఎంసి కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వెంకటేశ్వర నగర్ బచ్పన్ స్కూల్లో ఘనంగా 70వ ఎస్జిఎఫ్ జిల్లా స్థాయి గట్కా పోటీలు, ఎంపిక

పోటీలలో ప్రతిభను కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలి

భరత్ సింహారెడ్డి



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 01 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గణేష్ నగర్ డివిజన్ వెంకటేశ్వర నగర్‌లో బచ్‌పన్ స్కూల్‌లో టివిఆర్ స్కూల్ కరస్పాండెంట్ టి. వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా 70వ ఎస్జిఎఫ్ జిల్లా స్థాయి గట్కా పోటీలు క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడమైదానాన్ని, క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులను ఆయన అభినందించారు. గట్కా పోటీలు అంటే కేవలం ఒక క్రీడ మాత్రమే కాకుండా ధైర్యం, ఏకాగ్రత, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం కలగడంతోపాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే సంప్రదాయ మార్షల్ ఆర్ట్ అని భరత్ సింహారెడ్డి పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి, మారుతున్న కాలానుగుణంగా అవసరమైన శిక్షణ పొందుతూ తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. అనంతరం టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు, కోచ్‌లు, నిర్వాహకులకు అభినందనలు తెలిపి ఎంపికయ్యే క్రీడాకారులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

నేటినుండి వరి ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం

- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్



సిద్ధిపేట, బ్యూరో అక్టోబర్ 01 (సింగిడి): ఖరీఫ్ (వానాకాలం) 2026--27 వరి ధాన్యం కొనుగోళ్లకు నేటి నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసి ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు ప్రక్రియ జరపాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ఖరీఫ్ (వానాకాలం) 2026--27 సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు, మిల్లర్లు అందరితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ

ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 424 కొనుగోలు కేంద్రాలలో 3లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందనే అంచనా వేస్తున్నట్లు, అన్ని కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ముందుగానే అందుబాటులో ఉంచాలని, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, వేయింగ్ స్కేల్స్, డ్రైయర్లు, ప్యాడీ క్లీనర్లు తదితర అవసరమైన పరికరాలను సమకూర్చాలని అవసరమైన సంఖ్యలో హమాలీ కార్మికులను అందుబాటులో ఉంచాలని, ధాన్యం రాకకు అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. జిల్లాలో ఖరీఫ్ (వానాకాలం) 2026--27 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నేటి నుండి ప్రారంభించాలని ఆదేశించారు.పౌరసరఫరాల శాఖతో పాటు సంబంధిత కొనుగోలు సంస్థలు తమ పరిధిలో అందుబాటులో ఉన్న గోదాములు, నిల్వ స్థలాలను ముందుగానే గుర్తించి, మొత్తం నిల్వ సామర్థ్యం, అందుబాటులో ఉన్న స్థలం మరియు అదనంగా అవసరమైన నిల్వ సామర్థ్య వివరాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.లోతట్టు ప్రాంతాలు, వరదలకు గురయ్యే ప్రాంతాల్లో పిపిసిలు ఏర్పాటు చేయకుండా, అవసరమైతే ప్రత్యామ్నాయ సురక్షిత ప్రదేశాలను గుర్తించి అక్కడ పిపిసిలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సన్నరకం వరి ధాన్యం కోసం ప్రతి కొనుగోలు కేంద్రం లో ప్రత్యేకంగా కొనుగోలు చెయ్యాలని, ప్రభుత్వం నిర్దేశించిన 7 వంగడాలకు సన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలుకు 500 బోనస్ లభిస్తుందని అగ్రికల్చర్ అధికారులు ఈ 7 వంగడాల గ్రేడింగ్ ఇవ్వాలని, సన్నధాన్యం గన్నీలలో నింపిన తరవాత ప్రత్యేకంగా మార్కింగ్ చెయ్యాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ మండలాల వారీగా ఖరీఫ్ వరి పంట కోతల షెడ్యూల్‌ను సిద్ధం చేసి, గ్రామాల వారీగా వరి కొనుగోలు అంచనా మరియు కోతల సమయ వివరాలను ముందుగానే అందించాలని సూచించారు.రైతులు తీసుకువచ్చే ధాన్యంలో నిర్దేశిత తేమ శాతం మరియు నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని, ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అనవసర జాప్యం లేకుండా స్వీకరించాలని సూచించారు.పిపిసిల వద్ద ధాన్యం పేరుకుపోకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో తరలించేలా రవాణా మరియు నిల్వ ఏర్పాట్లను సమన్వయం చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత, నాణ్యత ప్రమాణాలు, సకాలంలో ధాన్యం తరలింపు మరియు రైతులకు సౌకర్యవంతమైన కొనుగోలు ప్రక్రియకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేరకు గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు తదితర సామగ్రిని ముందుగానే సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, కొనుగోలు చేసిన ధాన్యం నిల్వకు అవసరమైన స్థలాన్ని ముందుగానే గుర్తించాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించేందుకు అవసరమైన మేరకు తగినన్ని లారీలను ముందుగానే సమకూర్చి, అవసరమైన సమయంలో అందుబాటులో ఉండేలా రవాణా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న నిల్వ సౌకర్యాలను వినియోగించుకునేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఈ ఖరీఫ్ కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందరు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ గోపి కృష్ణ, జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి సుధీర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి, లీగల్ మెట్రాలజీ అధికారి, ఏవిఐ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

రైతులకోసం ఏర్పాటైనా యాప్‌ను రద్దు చేయాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 01 (సింగిడి): రైతులకు కావాల్సిన ఎరువుల కోసం ప్రభుత్వం యాప్ ఏర్పాటు చేశారని దీంతో రైతులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నట్లు పలువురు రైతుల కోరిక మేరకు ప్రాథమిక సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. నవాబుపేటలో చైర్మన్ రంగారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ఎరువుల యాప్ పై మండిపడ్డారు. రైతులకు కావాల్సిన ఎరువులు యాప్ ల ద్వారా నమోదు చేసుకుని ఎరువులు నిలువ ఉన్న దుకాణాల నుండి తీసుకురావాల్సి వస్తుందని దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. అయినప్పటికీ సరిపడిన ఎరువులు లభించడం లేదని వారు సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు యాప్ రద్దు కోరుతూ జిల్లా లోని ఆయా సహకారసంఘాలు తీర్మానాలు చేసిన విషయాన్ని చైర్మన్ తెలుపుతూ ఏకగ్రీవ తీర్మాణం చేసి జిల్లా కలెక్టర్, సబంధిత మంత్రిత్వ శాఖకు నివేదించాలని సీ ఈ వో మోహన్ రెడ్డికి సూచించారు. ఈ నేపథ్యంలో సీ ఈ వో మోహన్ రెడ్డి స్పందిస్తూ ఖరీఫ్ పంట సీజన్ లో ఎరువులు పొందిన రైతులకు రబీ పంట సీజన్ లో ఎరువులు లభించవని తెలిపారు. ఇదిలావుండగా రైతులు పండించిన మొక్క జొన్న, జొన్న ధాన్యం సహకార సంఘం కొనుగోలు కేంద్రంలో విక్రయిస్తున్ననేపథ్యంలో బిల్లుల చెల్లింపులో ఆలస్యం జరుగుతోందని సభ్యులు తెలిపారు. చెల్లింపులు త్వరగతిన చెల్లించే విధంగా చూడాలని కోరారు. దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాల పంపిణీ లో కూడా తీవ్ర జాప్యం కొనసాగుతున్నదని సభ్యులుఎ తెలిపారు. ప్రస్తుతం మొక్క జొన్న ధాన్యానికి క్వింటాలు ధర ప్రయివేట్ ధరకంటే తక్కువగా ఉన్నదని సభ్యులు అన్నారు. సహకార సంఘం ధర ప్రయివేట్ ధరకంటే అధికంగా ఉండే విధంగా చూడాలని సభ్యులు కోరారు. సీ ఈ వో మోహన్ రెడ్డి సంఘం లావాదేవిలను చదివి వినిపించారు. ఆస్తి, అప్పుల లో సమకాలిక వ్యాత్యాసం ఉందని తెలిపారు. దీర్ఘకాలిక అప్పులు 48,48,59,565 రూపాయలు, ప్రారంభ నిల్వ 2,88,792, రూపాయలు, ముగింపు నిల్వ 343,86,665 రూపాయలుగా ఉందని తెలిపారు. ఆయా అప్పులపై వచ్చిన వడ్డి మొత్తం 2,35,09,334 రూపాయలని తెలిపారు. తదితర వివరాలను నివేదించారు. ఈ సమావేశంలో సహకార సంఘం డైరెక్టర్లు ప్రభాకర్, ప్రభాకర్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, మల్లారెడ్డి, బోజిరెడ్డి, రవీందర్ రెడ్డి, ఖదీర్, సత్యమ్మ, మోనాచారీ, ప్రకాష్, మానెమ్మ, రాందాస్, సంఘం సిబ్బంది మహమ్మద్ శాకీర్, వెంకటయ్య, రాములు, శ్రీకాంత్, కృష్ణయ్య, శివకుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 01 (సింగిడి): ప్రభుత్వం ద్వారా వచ్చే అనేక సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. మోమిన్ పేట మండల కేంద్రంలో పిఏసిఎస్ సర్వసభ్య సమావేశం చైర్మన్ నరోత్తం రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతును రాజు చేయడానికి ఆర్టికల్చర్ పథకం ద్వారా ఉల్లిగడ్డ సాగు, పామాయిల్, డ్రిప్పు, అనేక సబ్సిడీ పథకాలు సద్వినియోగము చేసుకొని రైతులు అధిక ఆదాయం పొందవచ్చు అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నరోత్తం రెడ్డి మాట్లాడుతూ మోమిన్ పేట పిఏసిఎస్ లో రైతులు తాము పండించిన పంటలను నిల్వ చేసుకునేందుకు, కోల్డ్ స్టోరేజ్, శీతల బిడ్డంగులను ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. రైతులు తనపై ఉంచిన ఆశలను తప్పకుండా నెరవేర్చేందుకు కృషి చేస్తానన్నారు. సంఘంలో లాభాలు వచ్చేందుకు రైతులు ఇతర బ్యాంకుల్లో డిపాజిట్ చేయకుండా సొసైటీలో డిపాజిట్ చేయడం వల్ల అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. ప్రస్తుతం పిఏసి, ఎస్ లో ఉన్న గోదాం,ను సూపర్ మార్కెట్, గా చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి. అధికారి స్రవంతి, సీఈవో శేఖర్, సిబ్బంది, బాలయ్య, రవి, రమేష్, పాలకవర్గం సభ్యులు, వయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

బూరుగుపల్లిలో స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 01 (సింగిడి): గ్రామంలో అర్హులైన వారందరికీ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా పరిధిలోని మోమిన్ పేట మండలం బూరుగుపల్లి సర్పంచ్ వరప్రసాద్ రెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేదలందరికీ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నేడు కేవలం పంపిణీ కార్యక్రమమే ఏర్పాటు చేయడం జరిగిందని అందరికీ త్వరలోనే అందరికీ అందుతాయి అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి స్వప్న, జూనియర్ అసిస్టెంట్ అలివేలు, రేషన్ డీలర్ లబ్ధిదారు లు తదితరులు పాల్గొన్నారు.

నెలల పసిపాప భారమై

వదిలించుకున్న కసాయి తల్లితండ్రులు




వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 01 (సింగిడి): జంతువులు తమ సంతాణానికి చిన్న కిడు శంకించినా ఉగ్రరూపమై ప్రతిఘటించే సాహసం చేయడం గమనిస్తుంటాం. అయితే ఎన్నో జన్మల పుణ్యఫలం మానవ జన్మఅంటూ కీర్తించే మనిషి చేష్టలు జంతువులకంటే హీనంగా ఉంటున్నాయని చెప్పడానికి నిత్యం సమాజంలో జరుగుతున్న ఘటనలను చెప్పుకోవచ్చు. ఈలాంటి మానవత్వం లేని ఏడు నెలల పాపను పంటపొలాల మధ

ఎడిటోరియల్

Editorial

గాంధేయ భావజాలానికి ప్రతిరూపం... ఖైదీల సంక్షేమ దినోత్సవం

అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి సందర్భం దేశ ప్రజలకు స్వాతంత్ర్య స్ఫూర్తిని, సత్యం--అహింస సిద్ధాంతాలను మాత్రమే కాదు, మానవతా దృక్పథాన్ని కూడా గుర్తు చేస్తుంది. అదే సందర్భంలో దేశవ్యాప్తంగా జైళ్లలో ఖైదీల సంక్షేమ దినోత్సవం నిర్వహించడం విశేషం. గాంధీజీ జీవితం జైలు అనుభవాలతో ముడిపడి ఉంది. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన ఎన్నో సార్లు నిర్బంధించ బడ్డారు. అయితే ఆయన దృష్టిలో జైలు శిక్ష కేవలం శిక్ష మాత్రమే కాదు, ఆత్మ పరిశీలనకు, నైతిక సవరింపులకు, సమాజాన్ని అర్థం చేసుకోవడానికి ఒక పాఠశాల. ఖైదీల పట్ల ద్వేషం చూపకుండా మానవతా విలువలతో వ్యవహరించడం సమాజాన్ని ఆరోగ్యవంతం చేస్తుందని ఆయన నమ్మారు. ఈ ఆలోచనలే నేటి ఖైదీల సంక్షేమ దినోత్సవానికి మూల ప్రేరణ.



ప్రస్తుతం భారత దేశంలో సెంట్రల్ జైళ్లు, జిల్లా జైళ్లు, సబ్ జైళ్లు, ప్రత్యేక నిర్బంధ కేంద్రాలు కలిపి 1,300 పైగా జైలు సంస్థలు ఉన్నాయి. 2023 నాటి జైలు గణాంకాల ప్రకారం దేశంలో 5,54,000 మందికి పైగా ఖైదీలు ఉన్నారు. వీరిలో సుమారు 77 శాతం మంది ఇంకా తీర్పు వెలువడని అండర్ ట్రయల్స్ వర్గానికి చెందినవారే. అంటే వారు నేరం రుజువు కాకముందే దీర్ఘకాల నిర్బంధంలో ఉండి పోతున్నారు. జైళ్ల సామర్థ్యం సుమారు 4.5 లక్షల వరకు మాత్రమే ఉన్నందున ఆక్రమణ రేటు 120 శాతానికి పైగా ఉంది. దీని వలన మౌలిక సౌకర్యాల లోపం, ఆరోగ్య సమస్యలు, ఆహార లోపాలు, మానసిక ఒత్తిడి వంటి ఇబ్బందులు పెరుగుతున్నాయి. ఈ వాస్తవికతలో ఖైదీల సంక్షేమం, సవరింపులు, పునరావాసం మరింత అత్యవసరంగా మారాయి.

అక్టోబర్ 2న జైళ్లలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఖైదీలకు ఆరోగ్య శిబిరాలు, కంటి పరీక్షలు, రక్తదాన కార్యక్రమాలు, మానసిక వైద్య సలహాలు అందిస్తారు. వృత్తి శిక్షణా కేంద్రాల్లో కొత్త కోర్సులు ప్రారంభించి, కొన్నిచోట్ల కంప్యూటర్ శిక్షణ, కుట్టు, చెక్కపని, ముద్రణల వంటి ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే శిక్షణ ఇస్తారు. ఖైదీలు సృజనాత్మకతను ప్రదర్శించే హస్తకళల ప్రదర్శనలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. కుటుంబ సభ్యులను కలిసే అవకాశం ఇవ్వడం వల్ల మానసిక ఉపశమనం లభిస్తుంది. కొన్నిచోట్ల ప్రత్యేక భోజన ఏర్పాట్లు, నూతన దుస్తులు పంపిణీ కూడా చేస్తారు. ఇవన్నీ ఖైదీల మనసుల్లో ఆశాజ్యోతి వెలిగించే ప్రయత్నాలుగా నిలుస్తాయి. జైలు వ్యవస్థలో ఉన్న ప్రధాన సమస్యలు అధిక జనసాంద్రత, తీర్పు ఆలస్యం, మానసిక ఆరోగ్య సేవల లోపం, సామాజిక అవమానం. ఈ సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వీశీఎవశ్రీూతీఱంశీఅ మ్మీఅఱుశ్రీ (2016) ఒక మార్గదర్శకంగా ఉంది. ఇందులో ఖైదీల హక్కులు, మౌలిక సదుపాయాలు, పునరావాస విధానాలపై దృష్టి పెట్టబడింది. అయినప్పటికీ అమలు విషయంలో రాష్ట్రాల మధ్య తేడాలు కనిపిస్తున్నాయి. తిహార్ జైలు వంటి కొన్ని కేంద్రాలు పునరావాస కార్యక్రమాల్లో ముందంజలో ఉన్నాయి. అక్కడ గాంధీయ అధ్యయన కేంద్రం, వృత్తి శిక్షణా విభాగాలు, పుస్తక పఠనశాలలు ఏర్పాటు చేయబడ్డాయి. కొందరు ఖైదీలు అక్కడి నుంచి డిగ్రీలు, డిప్లొమాలు పూర్తి చేసి సమాజంలో తిరిగి స్థిరపడు తున్నారు. ప్రైవేటు సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ పనిలో భాగస్వామ్యం అవుతూ ఖైదీల పునరావాసానికి తోడ్పడుతున్నాయి.

ఖైదీల సంక్షేమ దినోత్సవం ఒక రోజుకు పరిమితమయ్యే ఉత్సవం కాదు. ఇది సమాజానికి గుర్తు చేసే నినాదం---ఖైదీ కూడా మానవుడే, అతనికి సవరించు కోవడానికి, తిరిగి సమాజంలో నిలబడడానికి హక్కు ఉంది. వేగవంతమైన న్యాయ సేవలు, చిన్న నేరాలకు సులభతరమైన బెయిల్ విధానం, మానసిక ఆరోగ్య సహాయం, వృత్తిపరమైన శిక్షణా అవకాశాలు, విడుదల అనంతరం ఉపాధి భరోసా ఇవన్నీ ఖైదీకి తిరిగి జీవనోపాధి కల్పించగల మార్గాలు. మహాత్మాగాంధీ చూపించిన సత్యం, అహింస, క్షమ అనే విలువలే ఖైదీల సంక్షేమ దినోత్సవానికి ఆత్మ. శిక్ష అనేది ప్రతీకార పద్ధతి కాక పునరుద్ధరణ సాధనం కావాలి. జైలు ఒక శిక్షా స్థలమే కాదు, జీవన పాఠశాల కావాలి. ఖైదీ సమాజంలో తిరిగి సత్పౌరుడిగా నిలబడేలా చేయడం ప్రభుత్వ, న్యాయ వ్యవస్థ, సమాజం అంతా కలసి భుజానికెత్తు కోవలసిన బాధ్యత. అక్టోబర్ 2న జరుపుకునే ఖైదీల సంక్షేమ దినోత్సవం ఈ మార్గంలో మానవత్వపు కాంతి దీపంలా నిలుస్తుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494

కట్నం అడగడం అవమానం.. తీసుకోవడం చట్టరీత్యా నేరం

ఆచారం పేరిట ఆధునిక దోపిడీ: వరకట్న నిషేధ చట్టాల ప్రస్థానం – వాస్తవాలు

భారతీయ సనాతన జీవన స్రవంతిలో వివాహం అనేది కేవలం ఇద్దరు వ్యక్తుల శరీరానుబంధం మాత్రమే కాదు; అది రెండు ఆత్మల పవిత్ర కలయిక, రెండు వంశాల సాంస్కృతిక సంగమం, ధర్మార్థకామమోక్షాల సాధనకై ఏర్పడిన పరమ పవిత్రమైన గృహస్థాశ్రమ ప్రవేశ ద్వారం. వైదిక మంత్రాల సాక్షిగా, అగ్నిహోత్రుని ప్రదక్షిణలతో, సప్తపది అడుగులలో అన్యోన్యతను ప్రతిజ్ఞ చేసే ఆ మంగళప్రదమైన బంధంలోకి కాలక్రమేణా చొరబడిన 'కట్నపు జాడ్యం' నేడు సమాజాన్ని నిలువునా దహించివేస్తున్న పెను విషాదంగా మారింది. కన్యాదాతల కన్నీటి ధారలు, అత్తవారింటి గడపలో ఆడబిడ్డల మూగరోదనలు, నిత్యం సమాజంలో వినవచ్చే కట్నపు వేధింపుల హాహాకారాలు మానవత్వాన్నే సిగ్గుతో తలవంచుకునేలా చేస్తున్నాయి.

ఆడపిల్ల పురుడు పోసుకున్న మరుక్షణమే తల్లిదండ్రుల గుండెల్లో ఆనందానికి బదులు కట్నపు భారం గుదిబండలా మారి నిద్రలేని రాత్రులను మిగులుస్తున్న దౌర్భాగ్య స్థితి నెలకొంది. ఆడపిల్ల వివాహాన్ని ఒక పవిత్ర సంస్కారంగా కాక, వరుడి మార్కెట్ విలువను బట్టి బేరసారాలు ఆడే వాణిజ్య లావాదేవీగా మార్చేసిన దుస్థితిని అరికట్టేందుకు దేశ సర్వోన్నత పార్లమెంట్ 1961లో 'వరకట్న నిషేధ చట్టం' (ణశీఽతీఎూతీశీష్ట్రఱఎఱ్ఱఅశీఅూఱ్ఱ, 1961)ను రూపొందించింది. 1961 మే 20న రాష్ట్రపతి ఆమోదం పొందిన ఈ సమగ్ర చట్టం, అదే ఏడాది జూలై 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. వివాహానికి సంబంధించి ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ నగదు, స్థిర చరాస్తులు లేదా ఏదైనా విలువైన పత్రాన్ని (ఎుశ్రీబ్ఱుఎశ్రీవూవఽబతీఱ్ఱఎ) ఒక పక్షం మరొక పక్షానికి ఇవ్వడాన్ని లేదా ఇస్తామని ఒప్పుకోవడాన్ని చట్టం కట్నంగా నిర్వచించి, దానిని సంపూర్ణంగా నిషేధించింది.



అయితే, సమాజపు వేళ్లలోకి ఇంకిపోయిన ఈ దురాచారం చట్టపు పుస్తకాలకే పరిమితమైన నిబంధనలతో ఆగిపోలేదు. వివాహమైన కొద్ది రోజులకే అదనపు కట్నం కోసం నవవధువులను మానసికంగా, శారీరకంగా క్షోభకు గురిచేయడం, గృహహింసకు పాల్పడటం, అనుమానాస్పద స్థితిలో సజీవ దహనాలు చేయడం వంటి అమానుష ఘటనలు 1970, 80వ దశకాల్లో దేశాన్ని కుదిపివేశాయి. 1979 నాటి సుప్రసిద్ధ తర్విందర్ కౌర్ కేసు మొదలుకొని ఢిల్లీ వీధుల్లో మహిళా లోకం చేసిన ఆక్రందనలు పార్లమెంటును కదిలించాయి. ప్రాథమిక చట్టంలోని లొసుగులను సరిదిద్ది, కట్న కోరలను తుంచేందుకు పార్లమెంటు 'వరకట్న నిషేధ (సవరణ) చట్టం, 1984' (ూష్ 63 శీట 1984)ను తీసుకువచ్చింది. ఈ సవరణలు 1985 అక్టోబర్ 2న గాంధీ జయంతి నాడు అమల్లోకి వచ్చాయి. ఈ సవరణలో అత్యంత కీలకమైన, స్పష్టమైన చట్టపరమైన మార్పు చోటుచేసుకుంది. 1984 సవరణ ద్వారా కట్నం డిమాండ్ చేసిన వారికి కనీసం రెండేళ్ల జైలు శిక్ష విధించారనేది పూర్తి అవాస్తవం; చట్టంలోని సెక్షన్ 4కు చేసిన సవరణ ప్రకారం, కట్నాన్ని ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ డిమాండ్ చేసిన వ్యక్తికి కనీసం ఆరు నెలల జైలు శిక్ష నుంచి గరిష్ఠంగా రెండేళ్ల వరకు జైలు శిక్ష, అలాగే గరిష్ఠంగా రూ. 10,000 వరకు జరిమానా విధించేలా మార్పు చేశారు. తగిన, ప్రత్యేక కారణాలను తీర్పులో నమోదు చేస్తే తప్ప న్యాయస్థానం ఆరు నెలల కంటే తక్కువ శిక్షను విధించడానికి వీల్లేదని నిర్దేశించారు. అలాగే, వివాహ సమయంలో ఎటువంటి డిమాండ్ లేకుండా స్వచ్ఛందంగా ఇచ్చే సంప్రదాయ కానుకలను రక్షించేందుకు 'వరకట్న నిషేధ (వధూవరులకు ఇచ్చే బహుమతుల జాబితా నిర్వహణ) నియమాలు, 1985'ను ప్రవేశపెట్టి, బహుమతుల లిఖితపూర్వక జాబితాను రూపొందించే బాధ్యతను తప్పనిసరి చేశారు.

కట్న పిశాచి అంతటితో శాంతించకపోవడంతో, 1986లో పార్లమెంటు మరింత కఠినమైన 'వరకట్న నిషేధ (సవరణ) చట్టం, 1986' (ూష్ 43 శీట 1986)ను తీసుకొచ్చింది. ఇది 1986 నవంబర్ 19 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ చారిత్రక సవరణ ద్వారా కట్నం ఇవ్వడం, తీసుకోవడం లేదా దానికి ప్రేరేపించడంపై విధించే కనీస శిక్షను ఏకంగా ఐదేళ్లకు పెంచారు; జరిమానాను రూ. 15,000 లేదా కట్నం మొత్తం విలువ---వీటిలో ఏది ఎక్కువైతే ఆ మొత్తాన్ని విధించేలా సెక్షన్ 3ను ఉక్కుపాదంతో పటిష్టం చేశారు. అంతేకాకుండా, వివాహ సంబంధాల కోసం పత్రికల్లో లేదా ఇతర మాధ్యమాల్లో అస్తిపాస్తులు, వాటాలు, నగదు ఇస్తామంటూ బహిరంగంగా ఆశచూపే కట్న ప్రకటనలను నిషేధిస్తూ సెక్షన్ 4-ఎను చేర్చి, ఉల్లంఘించిన వారికి ఆరు నెలల నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధించే మార్గం సుగమం చేశారు. వివాహ సమయంలో స్వీకరించిన ఆస్తి అంతా వధువు స్త్రీధనమేనని, దానిపై ఆమెకే సర్వహక్కులు ఉంటాయని, నిర్దిష్ట గడువులోగా ఆమెకు అప్పగించకపోతే నేరమని సెక్షన్ 6 స్పష్టం చేసింది.

ఈ సంస్కరణల పరంపర అక్కడితో ఆగక, మహిళల ప్రాణరక్షణ కోసం భారత శిక్షాస్మృతి (ూజ)లోకి సరికొత్త శిక్షా అధ్యాయాలు వచ్చి చేరాయి. వివాహితపై భర్త లేదా అతని బంధువులు సాగించే క్రూరత్వాన్ని నేరంగా పరిగణిస్తూ సెక్షన్ 498-ఎను, వివాహమైన ఏడేళ్ల లోపు కట్న వేధింపుల కారణంగా అసహజ మరణం సంభవిస్తే దానిని 'వరకట్న మరణం'గా పరిగణిస్తూ కనీసం ఏడేళ్ల నుంచి జీవిత ఖైదు విధించేలా సెక్షన్ 304-బిని చేర్చారు. భారత సాక్ష్య చట్టంలో సెక్షన్ 113-బిని ప్రవేశపెట్టి, కట్న మరణాల కేసుల్లో బాధితురాలికి వేధింపులు జరిగినట్లు ప్రాథమికంగా రుజువైతే, నేరం అత్తవారి పక్షమే చేసిందని న్యాయస్థానమే భావించేలా సాక్ష్యభారాన్ని నిందితులపైనే మోపారు. ప్రస్తుతం దేశంలో సరికొత్త నేర చట్టాలు భారతీయ న్యాయ సంహిత (దీఓూ), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (దీఓూా), భారతీయ సాక్ష్య అధినియమ్ (దీూా) అమల్లోకి వచ్చిన నేపథ్యంలో, ఈ కట్న నిషేధ, గృహహింస నిరోధక నిబంధనలు ఆధునిక న్యాయ ప్రక్రియతో మరింత అనుసంధానమయ్యాయి. జాతీయ నేర గణాంకాల సంస్థ (చీజ=దీ) తాజా నివేదికలను పరిశీలిస్తే, ఏటా మన దేశంలో సగటున 6,500 నుంచి 7,000 పైచిలుకు వరకట్న మరణాలు నమోదవుతుండటం నాగరిక సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన చేదు వాస్తవం. అంటే సగటున ప్రతి గంటకూ ఒక నిండు ప్రాణం కట్నపు కాష్టంలో బూడిదవుతోందన్న నిదర్శనం మనల్ని తీవ్రంగా ఆలోచింపజేయాలి.

చట్టం తన చేతిలోని న్యాయదండంతో శిక్షను ఖరారు చేయగలదు గానీ, సమాజపు మనస్సులో దాగి ఉన్న దురాశ అనే విషబీజాన్ని పూర్తిగా నిర్మూలించలేదు. కట్నం అనేది ఒక ఆర్థిక దోపిడీ మాత్రమే కాదు; అది మహిళ ఆత్మగౌరవాన్ని, రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వ హక్కును, జీవించే హక్కును కాలరాసే అమానుష చర్య. కన్యాదానం అంటే ఆస్తిని బలిపీఠంపై పెట్టడం కాదు; తన ప్రాణసమానమైన బిడ్డను మరొక ఇంటి వెలుగుగా సాదరంగా పంపించడం. ఆడపిల్లను భారంగా కాక, భవితవ్యానికి వెలుగుగా భావించే సాంస్కృతిక చైతన్యం ప్రతి గడపలోనూ వెల్లివిరియాలి. కట్నం లేకుండా, అహంకారం లేకుండా, ఆడబిడ్డను గుండెల్లో పెట్టుకుని గౌరవించే వరుడు, ఆ కుటుంబమే నిజమైన ధార్మిక సంపన్నులనే గుర్తింపు సమాజంలో రావాలి. యువతరం ముందుకొచ్చి కట్నపు బేరసారాలను బహిరంగంగా తిరస్కరించాలి; ఆడపిల్లలకు ఆస్తుల రూపంలో కట్నపు ముడుపులు కట్టబెట్టడం కంటే ఉన్నత విద్య, ఆర్థిక స్వావలంబన, ఆలోచనా స్వేచ్ఛ, స్వాభిమానం అనే అసలైన సంపదను అందించాలి. కట్న నిషేధ చట్టపు అక్షరాలకు ప్రజల ఆలోచనా దృక్పథం తోడైనప్పుడే, ప్రతి ఆడబిడ్డ నిర్భయంగా, సగౌరవంగా, ఆనందంగా జీవించే సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల (సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్ ... 9440595494

గాంధీ ప్రయోగించిన పదునైన అస్త్రం అహింస మాత్రమే..!

వలస పాలకుల కబంధ హస్తాల్లోంచి భరతమాతకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ప్రసాదించడానికి అహింస, సత్య ధర్మాలు, సత్యాగ్రహం, సహనశీలత, స్వయం సమృద్ధి, స్వదేశీ వస్తు వినియోగం లాంటి పదునైన ఆయుధాలను ప్రయోగించి సఫలమైన జాతి పిత మహాత్మాగాంధీ ఆదర్శ జీవితం మనకే కాకుండా ప్రపంచ మానవాళి కూడా ఆదర్శంగా నిలిచింది, నేటికీ మనకు మార్గ దర్శనం చేస్తూనే ఉన్నది. 02 అక్టోబర్ 1869న పోర్‌బందర్‌లో జన్మించిన మోహన్‌దాస్ కరమ్‌చంద్? గాంధీ పాఠశాల విద్య అనంతరం ఇంగ్లాండ్‌లో బారిస్టర్ కోర్సు పూర్తి చేసిన పిదప దక్షిణ ఆఫ్రికాలో ప్రాక్టీస్ మొదలు పెట్టారు. దక్షిణ ఆఫ్రికాలో తాను చూసిన, అనుభవించిన జాతి వివక్ష పట్ల అహింసాయుత మార్గంలో వ్యతిరేకించారు, నాటి పౌర సమాజానికి ప్రేరణగా నిలిచారు. అతి సాధారణ జీవితాన్ని గడుపుతూ, ఉన్నత ఆలోచనలు చేస్తూ, సకల జీవుల పట్ల ఆదరణతో మన జీవితాలు కొనసాగాలని గాంధీ జీవితం సూచిస్తున్నది.

పచ్చని పరిశుభ్ర స్వతంత్ర భారత నిర్మాణమే లక్ష్యం:

మహాత్ముని కలలను సాకారం చేయడానికి కేంద్ర ప్రభుత్వం 'స్వచ్ఛ భారత్ మిషన్' అనబడే ప్రతిష్టాత్మక జాతీయ పథకాన్ని 02 అక్టోబర్ 2014న ప్రవేశపెట్టి విజయవంతంగా 02 అక్టోబర్ 2019న భారత్‌ను బహిరంగ మల మూత్ర విసర్జన రహిత దేశంగా మార్చడం, ప్రజారోగ్యానికి పట్టం కట్టడం మనకు తెలుసు. దేశ ఆర్థిక ప్రగతికి పరిసరాల పరిశుభ్రత, ప్రజారోగ్యం ముడిపడి ఉంటాయని గాంధీ ప్రచారం చేసారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం హిందూ జాతీయతావాది నాథురామ్ వినాయక్ గాడ్సే గాంధీని హత్య చేయడంతో 30 జనవరి 1948న కన్ను మూసారు. ఆయన చనిపోయిన రోజును "షహీద్ దివస్"గా కూడా నిర్లహించుకుంటున్నాం.


జాతిపిత బోధించిన జీవిత విలువలు:

గాంధీ జయంతి రోజు విద్యాలయాల్లో గాంధీ జీవిత ఆధారంగా పలు పోటీల నిర్వహణ, సదస్సులు, సామాజిక చైతన్య కార్యక్రమాలు, నాటకాలు, దేశ భక్తి పునాదిగా సాంస్కృతిక కార్యక్రమాలు లాంటి పలు కార్యక్రమాలను యువత పరివర్తన కేంద్రంగా నిర్వహించవచ్చు. దేశ స్వాతంత్ర్య సాధనలో గాంధీ వినియోగించిన అహింస, స్వయం సమృద్ధి, సత్య ధర్మ విలువలే పదునైన ఆయుధాలుగా లక్ష్యాలను సాధించిన గాంధీ జీవితం మనకు నిత్య ప్రేరణ కావాలి. మనకు నేటి డిజిటల్ యుగంలో కూడా ఆ విలువలు దారి దీపాలు రావాలి, దేశ భక్తి నరనరాన నిండిన యువభారతం దేశ సుస్థిరాభివృద్ధి యజ్ఞంలో సమిధలుగా మారాలని గాంధీ జీవితం బోధిస్తున్నది.

కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

అంతా రాజకీయ డ్రామాలే... గాంధీజీ మళ్లీ రావయ్య!

నేడు అక్టోబర్ 2. దేశం గాంధీ జయంతిని జరుపుకోబోతోంది. ప్రతి కూడలిలో గాంధీ విగ్రహానికి పూలమాల.. ప్రతి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళి.. సభల్లో సత్యం, అహింస, స్వచ్ఛత పై ప్రసంగాలు. భారత్ గాంధీ జయంతిగా జరుపుకునే ఈ రోజును ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ అహింసా దినంగా గుర్తించింది. కానీ ఒక రోజు తర్వాత? మళ్లీ అదే పరుగులు.. అదే పోటీ.. అదే కోపం.. అదే మోసం.. అదే అవినీతి.. అదే కుటుంబ కలహాలు.. అదే రాజకీయ ఆరోపణలు. మరి గాంధీని మనం విగ్రహంలో పెట్టుకున్నామా? గుండెల్లో పెట్టుకున్నామా? ఈ ప్రశ్నకు సమాధానం వెతకాల్సిన రోజు ఇదే. గాంధీ కళ్లజోడు స్వచ్ఛతకు చిహ్నమైంది. కానీ ఆ కళ్లజోడులో ఒక్కసారి మన ముఖాన్ని చూసుకుందాం. అక్కడ మన పిల్లల భవిష్యత్తు కనిపిస్తుం దా? మన ఇంటి సంస్కారం కనిపిస్తుందా? మన సమా జపు బాధ్యత కనిపిస్తుందా? మన రాజకీయాల నడవడి కనిపిస్తుందా? పూలమాల వేయడం ఒక రోజు పని. గాంధీ ఆలోచనలను జీవితంలోకి తెచ్చుకోవడం ప్రతిరోజు పని. విగ్రహం ముందు తలవంచడం సులువు.. మన తప్పు ముందు తలవంచడం కష్టం.



గాంధీకి సత్యం ఒక ప్రసంగ పదం కాదు. జీవితాన్నే సత్యాన్వేషణకు ప్రయోగశాలగా మార్చుకున్నారు. సత్యాగ్రహం అంటే కేవలం నిరసన కాదు.. తప్పు ముందు తలవంచకుండా నిలబడే నైతిక ధైర్యం. అహింస అంటే కేవలం ఎదుటివాడిని కొట్టకపోవడం కాదు.. ఎదుటివాడిలోనూ మనిషిని చూడడం. అందుకే గాంధీని గుర్తు చేసుకోవాల్సింది పూలదండలతో కాదు.. మన ప్రవర్తనతో.

చదువు పెరిగింది.. మనిషి పెరిగాడా?

నేటి విద్యార్థి చేతిలో ప్రపంచ జ్ఞానం ఉంది. ఫోన్‌లో పాఠాలు.. వీడియోల్లో ప్రయోగాలు.. ఏఐతో క్షణాల్లో సమాచారం. కానీ ఈ జ్ఞానం పిల్లవాడిని మంచి మనిషిగా మారుస్తోందా? మార్కులు, ర్యాంకులు, ఉద్యోగం కోసం మాత్రమే చదువు అయితే విద్యలో ఏదో కోల్పోయినట్టే. గాంధీ ప్రతిపాదించిన నయా తాలీమ్ విద్యను అక్షరజ్ఞానంతో ఆపలేదు. పని, నైపుణ్యం, బాధ్యత, వ్యక్తిత్వ వికాసంతో విద్యను అనుసంధానించింది. మనం పిల్లలకు కోడింగ్ నేర్పుతున్నాం.. కరుణ నేర్పుతున్నామా? గెలవడం నేర్పుతున్నాం.. ఓడినవాడిని గౌరవించడం నేర్పుతున్నామా? "ఎన్ని మార్కులు?" అని అడుగుతున్నాం.. "ఈరోజు ఎవరికి సహాయం చేశావు?" అని అడుగుతున్నామా? ఫోన్ శత్రువు కాదు. కానీ ఫోన్ మనిషికి యజమాని కాకూడదు. డిజిటల్ ప్రపంచం జ్ఞానంతో పాటు గోప్యత, వేధింపులు, మోసాలు, దుర్వినియోగం వంటి ప్రమాదాలనూ తెస్తోంది. అందుకే పిల్లల చేతిలో ఫోన్ పెట్టి బాధ్యత పూర్తయిందనుకోవడం సరైంది కాదు. వారి పక్కన కూర్చొని ఏం చూస్తున్నారు? ఎవరితో మాట్లాడుతున్నారు? ఏదైనా ఇబ్బంది ఎదురవుతోందా? అని అడగాలి.

గోరుముద్దకు చందమామ పోయింది.. ఫోన్ వచ్చింది

ఒకప్పుడు తల్లి చందమామ చూపిస్తూ గోరుముద్ద తినిపించేది. ఇప్పుడు ఫోన్‌లో వీడియో చూపిస్తూ తినిపిస్తోంది. సౌకర్యం పెరిగింది.. సంభాషణ తగ్గింది. గోరుముద్ద స్థానంలో గూగుల్ ముద్ద వస్తే కడుపు నిండొచ్చు.. మనసు నిండుతుందా? పిల్లాడికి బొమ్మ కొనివ్వడం సులువు. ఫీజు కట్టడం సులువు. కొత్త ఫోన్ కొనివ్వడం సులువు. కానీ అతని పక్కన కూర్చొని అరగంట మనసు విప్పి మాట్లాడటం కష్టం. పిల్లలకు కావాల్సింది వస్తువుల కంటే తల్లిదండ్రుల సమయం. ప్రేమ పేరుతో ప్రతి తప్పును కప్పిపుచ్చడం కూడా ప్రేమ కాదు. తప్పు చేసినప్పుడు అర్థమయ్యేలా చెప్పి సరిదిద్దడం నిజమైన ప్రేమ. మార్కులు తగ్గితే ఉపాధ్యాయుడిని తప్పుపట్టడం, రోజంతా ఫోన్ చూస్తుంటే "అందరూ అలాగే ఉన్నారు" అనడం సులువు. కానీ "నీకు ఏం బాధ ఉంది?" అని అడగడం కష్టం. కుటుంబం మాట్లాడటం మానేసిన చోట ఒంటరితనం పెరుగుతుంది. అందుకే ఇంట్లో ఫోన్ కంటే ముఖాముఖి సంభాషణకు విలువ పెరగాలి.

మనకెందుకులే అంటే తప్పు బలపడుతుంది

పక్కింట్లో గొడవ జరిగితే తలుపు మూసుకోవడం.. రోడ్డుపై అన్యాయం కనిపిస్తే వీడియో తీసి వెళ్లిపోవడం.. ఆన్‌లైన్‌లో ఎవరో బెదిరిస్తే మౌనంగా ఉండటం.. ఇవన్నీ మనలో పెరుగుతున్న నిర్లిప్తతకు అద్దం. ప్రతి సంఘటనలో మనమే పోలీసులం, న్యాయమూర్తులం కావాల్సిన అవసరం లేదు. కానీ బాధితుడికి చట్టబద్ధంగా అండగా నిలవచ్చు. తెలిసిన సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందించవచ్చు. పిల్లల భద్రత విషయంలో కుటుంబం, పాఠశాల, సమాజం కలిసి నిలబడవచ్చు. "మనకెందుకులే?" అనే మాటకు బదులు "ఇది మన సమాజం కదా" అనే బాధ్యత రావాలి. అదే సత్యాగ్రహం యొక్కనేటి అర్థం. వీధిలో గొడవ కాదు.. తప్పును తప్పు అని చెప్పే ధైర్యం. బలహీనుడి పక్కన నిలిచే మనసు. చట్టబద్ధమైన మార్గంలో ప్రశ్నించే పౌరస్ఫూర్తి.

రాజకీయాల్లో మాటలు ఎక్కువ.. బాధ్యత ఎంత?

ప్రజాస్వామ్యంలో అధికారపక్షం పాలనకు జవాబు చెప్పాలి. ప్రతిపక్షం ఆధారాలతో ప్రశ్నించాలి. సభలు ప్రజా సమస్యల చర్చకు వేదికలు కావాలి. ప్రజల సొమ్ము ఎలా ఖర్చవుతోంది? పథకం ఎందుకు ఆలస్యమైంది? పని నాణ్యత ఎలా ఉంది? అనే ప్రశ్నలకు సమాధానాలు కావాలి. రాజకీయ భేదాలు ఉండొచ్చు.. ప్రజా ప్రయోజనం మాత్రం ముందుండాలి. అవినీతి, భూకబ్జాలు, కల్తీ వ్యాపారాలు, పోలీసు పైరవీలు, సెటిల్మెంట్లు రాజకీయ పలుకుబడితో నడుస్తున్నాయనే విమర్శలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. ఆరోపణ వస్తే విచారణ జరగాలి. ఆధారం ఉంటే చట్టం తన పని తాను చేయాలి. ఆధారం లేకుండా ఎవరినీ నేరస్తుడిగా ముద్ర వేయకూడదు. వ్యక్తి ఎవరు అన్నది కాదు.. నిజం ఏమిటన్నదే ముఖ్యం. రాజకీయంలో పదవి శాశ్వతం కాదు. అధికారం ప్రజల నుంచి వచ్చే తాత్కాలిక బాధ్యత. ఓటు ఒకరోజు లావాదేవీ కాదు.. ఐదేళ్ల బాధ్యత. కులం, పార్టీ, వ్యక్తిగత అభిమానం దాటి పనితీరు, పారదర్శకత, జవాబుదారీతనం గురించి ప్రశ్నించే పౌర సంస్కృతి పెరగాలి.

ప్రకృతిని జయిస్తున్నామా.. నాశనం చేస్తున్నామా?

అభివృద్ధి కావాలి. కానీ అభివృద్ధి పేరుతో ప్రకృతిని కోల్పోతే ఆ అభివృద్ధి ఎవరి కోసం? చెట్టు నరికితే ఒక చెట్టే పోదు. నీడ పోతుంది. గాలి నాణ్యత దెబ్బతింటుంది. పక్షుల గూడు పోతుంది. భవిష్యత్తు తరానికి ఒక సంపద తగ్గుతుంది. అవసరాలు తీర్చుకోవడం తప్పు కాదు. దురాశ కోసం ప్రకృతిని దోచుకోవడమే ప్రమాదం. భూమి మన ఆస్తి కావచ్చు.. కానీ భవిష్యత్తు తరాల ముందు అది మన బాధ్యత కూడా. నీరు, నేల, గాలి, చెట్లు మన తరువాత కూడా ఉండాలి. అదే నిజమైన స్వచ్ఛత.

గాంధీ మళ్లీ రావాలా?

"గాంధీజీ మళ్లీ రావయ్య!" అని పిలవడం సులువు. కానీ ఆయన మళ్లీ ఎందుకు రావాలి? మనం చేయాల్సిన పని మనం చేయకపోవడానికా? విద్యార్థిలో సత్యం పుడితే ఒక అబద్ధం తగ్గుతుంది. తల్లిదండ్రిలో బాధ్యత పుడితే ఒక కుటుంబం బలపడుతుంది. సమాజంలో స్పందన పుడితే ఒక బాధితుడికి అండ లభిస్తుంది. రాజకీయంలో జవాబుదారీతనం పెరిగితే ప్రజాస్వామ్యం బలపడుతుంది. ప్రకృతిపై బాధ్యత పెరిగితే రేపటి తరానికి ఊపిరి మిగులుతుంది.

ఈ గాంధీ జయంతికి పెద్ద ప్రతిజ్ఞలు అవసరం లేదు. ఐదు చిన్న మార్పులు చాలు. అవసరం వచ్చినా అబద్ధం చెప్పకూడదు. మనవాడు తప్పు చేసినా తప్పు అని చెప్పాలి. పిల్లల ముందు మనమే ఆదర్శంగా ఉండాలి. ఓటును అమ్ముకోకూడదు. ప్రకృతిని మన ఆస్తిగా కాక బాధ్యతగా చూడాలి. రేపు గాంధీ విగ్రహాలపై పూలు పడతాయి. సాయంత్రానికి అవి వాడిపోతాయి. కానీ మన ఇంట్లో ఒక నిజం పుడితే? పిల్లవాడితో ఇరవై నిమిషాలు ఫోన్ పక్కన పెట్టి మాట్లాడితే? ఒక అన్యాయాన్ని చట్టబద్ధంగా ప్రశ్నిస్తే? ఒక మొక్కనాటి దాన్ని పెంచితే? ఒక ఓటును నిజాయితీగా వినియోగిస్తే? అప్పుడు గాంధీ జయంతి కేవలం క్యాలెండర్‌లోని తేదీ కాదు.. మన జీవితంలో ఒక మార్పు. గాంధీ కళ్లజోడులో మన ముఖం కనిపించాలి. ఆ ముఖంలో సత్యం ఉండాలి. ఆ ఇంట్లో ప్రేమ ఉండాలి. ఆ సమాజంలో బాధ్యత ఉండాలి. ఆ రాజకీయంలో ధర్మం ఉండాలి. ఆ అభివృద్ధిలో ప్రకృతికి స్థానం ఉండాలి. అప్పుడు గాంధీజీ మళ్లీ పుట్టాల్సిన పనిలేదు. మనలోని గాంధీయే లేస్తాడు.

శ్రీశైలం దూదం, ఫ్రీలాన్స్ జర్నలిస్టు
**9133947176

దివ్యాంగులకు సేవ చేస్తే దేవుడికి సేవ చేసినట్లే

- బిజెపి ఎండోమెంట్ ధార్మిక జిల్లా ఉపాధ్యక్షులు బచ్చు శివకుమార్
- వికలాంగుల పాఠశాలలో 80 వేల రూపాయలతో షెడ్డు నిర్మాణం



ప్రత్యేక పాఠశాలలో, దివ్యాంగ విద్యార్థులకు ఉపయోగపడే 80 వేల రూపాయల విలువ గల రేకుల షెడ్డు ను నిర్మించి, అట్టి రేకుల షెడ్డు ను భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ ధార్మిక జిల్లా ఉపాధ్యక్షులు జమ్మికుంట ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు, రామసాయి మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ బచ్చు శివకుమార్ ఆయన అర్ధాంగి ప్రేమలత దంపతుల కుమారుడు చిరంజీవి బచ్చు రాకేష్ ,శృతి ల కుమార్తె నక్షత్ర పుట్టినరోజు సందర్భంగా రేకుల షెడ్డు నిర్మించి ప్రారంభించారు. ఇట్టి రేకుల షెడ్డు దివ్యాంగ విద్యార్థులకు అన్ని రకాలుగా ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు శాంత దేవి , అన్నారు. బచ్చు శివకుమార్ కుటుంబానికి వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల రాజేందర్, టంగుటూరి రాజ్ కుమార్, గర్రెపల్లి వెంకన్న ,గర్రెపల్లి దయానందం ,ముక్కా శివప్రసాద్, లక్ష్మీ జిరాక్స్ రమేష్, ప్రముఖ వ్యాపారి కొమరవెల్లి జగదీశ్వర్ దంపతులు, వాసవి క్లబ్ రమేష్, తదితర వాసవి క్లబ్ మెంబర్స్, నిత్య యోగ టీమ్ మెంబర్స్, ఆశ్రమ సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

4న కరీంనగర్‌కు అమిత్ షా

ప్రతిమ వైద్య కళాశాల రజతోత్సవానికి హాజరు



కరీంనగర్, అక్టోబర్ 1 (సింగిడి): ప్రతిమ వైద్య కళాశాల ప్రారంభమై 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈనెల 4న నిర్వహించనున్న రజతోత్సవ వేడుకలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ప్రతిమ డీమ్డ్ విశ్వవిద్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అమిత్ షా పర్యటన ఏర్పాట్లను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం పరిశీలించారు. నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మేయర్ కొలగాని శ్రీనివాస్, ఉప మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, కళాశాల యాజమాన్య ప్రతినిధులతో కలిసి ప్రాంగణాన్ని సందర్శించారు. పైలాన్, ఛాయాచిత్ర ప్రదర్శన, సభా వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. రజతోత్సవ వేడుకల్లో అమిత్ షా పైలాన్ ఆవిష్కరించడంతో పాటు డీమ్డ్ విశ్వవిద్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఛాయాచిత్ర ప్రదర్శనను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారని పేర్కొన్నారు. అమిత్ షా 3న రాత్రి హైదరాబాద్ చేరుకుని బేగంపేటలోని గ్రాండ్ కాకతీయ హోటల్‌లో బస చేస్తారు. 4న ఉదయం తూప్రాన్‌లో సబర్ డెయిరీ పాల ఉత్పత్తుల కర్మాగారం ప్రారంభోత్సవంలో పాల్గొని, మధ్యాహ్నం 2 గంటలకు కరీంనగర్ చేరుకుంటారు. రజతోత్సవ వేడుకల అనంతరం సాయంత్రం 4.30 గంటలకు హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు.

ఎన్నికల సంఘం స్వతంత్రతకు భంగం కలగొద్దు

ఫారం 6 మార్పులు, అభ్యంతరాలపై పూర్తి వివరాలు వెల్లడించాలి

ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజి రెడ్డి



కరీంనగర్, అక్టోబర్ 1(సింగిడి): ఎన్నికల సంఘం తన రాజ్యాంగ స్వతంత్రతను కాపాడుతూ స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, పారదర్శక ఎన్నికలు నిర్వహించాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజి రెడ్డి కోరారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఫారం 6లో మార్పులు, ఎన్నికల సంఘానికి అందిన అభ్యంతరాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని అన్నారు. సెప్టెంబర్ 26న ఎన్నికల సంఘం విడుదల చేసిన ప్రకటనతో నెలకొన్న సందేహాలు పూర్తిగా నివృత్తి కాలేదని పేర్కొన్నారు. నిర్ణయాల ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఫారం--6, అభ్యంతరాలు, నిర్ణయాల ప్రక్రియపై సమగ్ర, స్వతంత్ర, పారదర్శక దర్యాప్తు జరపాలని కోరారు. ఎన్నికల సంఘం విశ్వసనీయతపై ప్రశ్నలు తలెత్తిన నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని అంబటి జోజి రెడ్డి డిమాండ్ చేశారు.

అక్షయ మహిళా కళాశాలలో ఘనంగా స్వాగత వేడుకలు

విలువలతో కూడిన విద్యతోనే ఉజ్వల భవిష్యత్

కళాశాల చైర్మన్ రవీందర్ రెడ్డి



కరీంనగర్, అక్టోబర్ 1 (సింగిడి) : అక్షయ మహిళా డిగ్రీ కళాశాలలో నూతన విద్యార్థినులకు స్వాగతం పలుకుతూ 'ఆరేలియా--ద గోల్డెన్ బిగినింగ్' పేరుతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ వి. రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రత్యేక విధుల అధికారి ప్రొఫెసర్ డా. డి. హరికాంత్ ముఖ్య అతిథిగా, వీఐటీ--జేఈఈ జూనియర్ కళాశాల చైర్మన్ జె. ప్రభాకర్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. డా. హరికాంత్ మాట్లాడుతూ.. డిగ్రీ కేవలం పట్టా కోసం కాకుండా విలువలతో కూడిన విద్యను అందించేందుకు ఉపయోగపడాలని సూచించారు. విద్యార్థినులు తొలి సంవత్సరం నుంచే తమ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని అన్నారు. జె. ప్రభాకర్ మాట్లాడుతూ, విద్యకు ఎంతో విలువ ఉందని, ఉన్నత విద్యకు అవకాశం కల్పించిన తల్లిదండ్రులు, గురువుల పట్ల కృతజ్ఞతతో ఉండాలని సూచించారు. చైర్మన్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, చదువుతో పాటు సమాచార ప్రసారం, ఆంగ్ల భాష, క్రీడలు, సృజనాత్మకత తదితర రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకుని ఉద్యోగాలు కోరుకునేవారిగా కాకుండా ఉద్యోగాలు కల్పించేవారిగా ఎదగాలని ఆకాంక్షించారు. వేడుకల్లో విద్యార్థినుల నృత్య, సంగీత, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉప ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

వృద్ధుల ఆరోగ్యానికి న్యాయ సేవా సంస్థ భరోసా

వైద్య పరీక్షలు, మందుల పంపిణీ హక్కులు

సంక్షేమంపై అవగాహన



కరీంనగర్, అక్టోబర్ 1(సింగిడి): అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని ప్రభుత్వ వృద్ధుల, దివ్యాంగుల వసతి గృహంలో వయోవృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ ఎస్. శివకుమార్ అనుమతితో కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ వృద్ధుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వైద్యసిబ్బంది పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు, వైద్య సలహాలు అందించారు. వృద్ధులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వయోవృద్ధుల హక్కులు, సంక్షేమం, న్యాయ సహాయం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు సంస్థ తరఫున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు యశ్వంత్ సింగ్ తెలిపారు. వృద్ధులను గౌరవించి, భద్రతతో జీవించేలా కుటుంబ సభ్యులు, సమాజం సహకరించాలని కోరారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. రాజగోపాల్ రావు, న్యాయవాది ఏ. కిరణ్ కుమార్, న్యాయ సేవా సంస్థ సభ్యులు, వైద్యులు, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు విద్యుత్ కోతలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి

బీజేపీ నాయకుల వినతి



మానకొండూరు,అక్టోబర్ 1(సింగిడి): మానకొండూరు మండలంలో రైతులకు ఎలాంటి విద్యుత్ కోతలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ మానకొండూరు మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు అడప రవి ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ శ్రీవాణి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట కీలక దశలో ఉందని, ఈ సమయంలో విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడటం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బావులు, బోర్ల ద్వారా పంటలకు సకాలంలో నీరు అందించలేకపోతే పంటలు ఎండిపోయి రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు పూర్తిగా విద్యుత్‌పైనే ఆధారపడుతున్నారని, కాబట్టి వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను కోతలు లేకుండా నిరంతరంగా సరఫరా చేయాలని ఆయన కోరారు. వరి పంట చేతికి వచ్చే వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి మాట్లాడుతూ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించాలన్నారు. విద్యుత్ కోతల వల్ల రైతులకు పంట నష్టం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు మియాపురం లక్ష్మణాచారి, శంకరాచారి, మండల ప్రధాన కార్యదర్శి శీలం కుమార్ యాదవ్, సున్నాకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్ గౌడ్, మాచర్ల కోటేశ్వర్, బుద్దుల తిరుపతి, నల్లగొండ కొమురెల్లి గౌడ్, మండల ఉపాధ్యక్షులు ఎదులపురం అశ్విన్ తేజ, గాడిచర్ల భూమయ్య, దొంగల శ్రీధర్, మర్రి ఆంజనేయులు, సంజీవరెడ్డి, మిరల శ్రీనివాస్, సాయివేణి సంపత్ యాదవ్, వినోద్, కొండపలకల బొందయ్య, ప్రవీణ్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల సంక్షేమానికి మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది

అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కేంద్రం కృషి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం



కరీంనగర్, అక్టోబర్1(సింగిడి): చిన్నారుల సంక్షేమం, మహిళా శిశు సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం అన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో అంగన్వాడీ కేంద్రాలు మరింత బలోపేతమయ్యాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా గురువారం బీజేపీ వెస్ట్ జోన్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని ఓ అంగన్వాడీ కేంద్రాన్ని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సందర్శించారు. కేంద్రంలో అందుతున్న సేవలను పరిశీలించి, చిన్నారులతో ముచ్చటించారు. వారికి పండ్లు పంపిణీ చేసి, అంగన్వాడీ సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణ అందుతున్న తీరు అభినందనీయమన్నారు. చిన్నారుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించడంతో పాటు గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణకు కేంద్రం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు మెరుగైన భవనాలు, తాగునీరు, ఆటవస్తువులు, సాంకేతిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది సంక్షేమానికి కూడా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన ద్వారా గర్భిణీలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ సురక్షిత ప్రసవాలను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ వెస్ట్ జోన్ అధ్యక్షుడు జాడి బాల్‌రెడ్డి, వేణు, కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన ఇద్దరు మహిళలు...

కరీంనగర్ పట్టణం 13వ డివిజన్‌కు చెందిన గంగిపల్లి అంజలి, ఉస్మాన్‌పురకు చెందిన డాక్టర్ లతా విశ్వజన్ గురువారం బీజేపీలో చేరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ సమక్షంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

తుప్పు పట్టిన కూల్‌డ్రింక్ సీసాలు స్వాధీనం

60 కేసుల నిల్వను స్వాధీనం చేసుకున్న ఆహార భద్రతా శాఖ అధికారుల పేరుతో మోసాలకు పాల్పడుతున్న వారిపై హెచ్చరిక



కరీంనగర్, అక్టోబర్ 1(సింగిడి): కరీంనగర్‌లోని ఓ రెస్టారెంట్‌లో నిర్వహించిన తనిఖీల్లో 200 మి.లీ. కూల్‌డ్రింక్ గాజు సీసాల మూతల వద్ద తుప్పు ఉన్నట్లు ఆహార భద్రతా శాఖ అధికారులు గుర్తించారు. దీంతో సంబంధిత ఉత్పత్తి సరఫరా కేంద్రంలో తనిఖీలు చేపట్టగా, ఇదే సమస్య ఉన్న సుమారు 60 కేసుల సీసాలు గుర్తించారు. నిబంధనల ప్రకారం మొత్తం నిల్వను స్వాధీనం చేసుకుని, ఆహార భద్రత, ప్రమాణాల చట్టం, 2006 ప్రకారం తదుపరి చర్యలకు శ్రీకారం చుట్టారు. సంబంధిత తయారీదారుకు వివరణ కోరుతూ నోటీసు జారీ చేయనున్నారు. ఇదిలా ఉండగా, ఆహార భద్రతా శాఖ అధికారులుగా పరిచయం చేసుకుంటూ ఆహార వ్యాపారులు, ప్రభుత్వ వసతి గృహాల నిర్వాహకులకు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తున్న మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇటీవల తిమ్మాపూర్‌లోని ఓ ప్రభుత్వ వసతి గృహ వార్డెన్‌కు 7842521329 నంబర్ నుంచి ఇటువంటి మోసపూరిత కాల్ వచ్చినట్లు తెలిపారు. కొందరు వ్యక్తులు వ్యాపార సంస్థల్లోకి అనధికారికంగా ప్రవేశించి, ఫొటోలు తీస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు కూడా సమాచారం అందిందన్నారు. అనుమానాస్పద కాల్స్ లేదా వ్యక్తులు ఎదురైతే వెంటనే శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

25 వేల ఎస్ఐఆర్ నోటీసులు వారం రోజుల్లో పరిష్కరించాలి

ఇంటింటికీ వెళ్లి ధ్రువపత్రాలు సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్



కరీంనగర్, అక్టోబర్ 1(సింగిడి): రెండో దశ ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న 25 వేల నోటీసులను వారం రోజుల్లో పరిష్కరించాలని కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో కరీంనగర్ అర్బన్, రూరల్, కొత్తపల్లి మండలాల తహసీల్దార్లు, బీఎల్ఓలు, సూపర్‌వైజర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. కరీంనగర్ నియోజకవర్గంలో మొత్తం 93 వేల నోటీసులు జారీ చేయగా, సుమారు 25 వేల నోటీసులు విచారణకు హాజరుకాకపోవడంతో పెండింగ్‌లో ఉన్నాయని కమిషనర్ తెలిపారు. సంబంధిత జాబితా ఆధారంగా బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి అవసరమైన ధ్రువపత్రాలు సేకరించి, సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి బీఎల్ఓ రోజుకు కనీసం 30 కేసులకు సంబంధించిన ధ్రువపత్రాలను సేకరించి నమోదు చేసేలా సూపర్‌వైజర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇప్పటికే ధ్రువపత్రాలు సేకరించిన కేసుల నమోదును వెంటనే పూర్తి చేయడంతోపాటు, జారీ చేయాల్సిన నోటీసులను కూడా త్వరగా జారీ చేయాలని సూచించారు. ముసాయిదా ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి మృతుల పేర్లు, ద్వంద్వ ఓట్లు ఉంటే గుర్తించాలని ఆదేశించారు. ఆన్‌లైన్ నమోదులో జాగ్రత్తలు పాటిస్తూ, ఎలాంటి పెండింగ్ లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని బీఎల్ఓలు, సూపర్‌వైజర్లను ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ అయాజ్, డిప్యూటీ కమిషనర్లు ఖాదర్ మొహియుద్దీన్, వేణుమాధవ్, తహసీల్దార్లు రాజేష్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి ఆత్మీయ స్వాగతం

నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి



కరీంనగర్, అక్టోబర్1(సింగిడి): కరీంనగర్ నూతన కలెక్టరేట్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గురువారం కరీంనగర్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ ముహమ్మద్ తాజుద్దీన్ ముఖ్యమంత్రికి ఇమామ్--ఎ--జామిన్ కట్టి ఆత్మీయంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, ప్రతి వర్గానికి సమాన అవకాశాలు, సంక్షేమం, న్యాయం, అభివృద్ధి ఫలాలు అందాలని తాజుద్దీన్ ఆకాంక్షించారు. కరీంనగర్ జిల్లాకు మరింత ప్రాధాన్యత లభించి, ప్రజా సమస్యలు పరిష్కారం కావడంతో పాటు మౌలిక వసతులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు విస్తరించాలని ఆయన కోరారు.

వ్యక్తి హత్య కేసును చేదించిన పోలీసులు

నలుగురి అరెస్ట్.. పరారీలో ఐదుగురు



జమ్మికుంట, అక్టోబర్ 1 (సింగిడి): హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల పెద్ద పాపయ్య పల్లి గ్రామ శివారులో గత నెల 27న జరిగిన హత్య కేసులో నలుగురిని పోలీసులు అరెస్టు చేయగా ఐదుగురు పరారీలో ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కమలాపూర్ మండలం ఉప్పల్ పల్లి గ్రామానికి రాకేష్ అదే గ్రామానికి చెందిన అమరగొండ ప్రశాంత్ భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయంలో పలుమార్లు పంచాయితీలు జరిగినప్పటికీ పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని రాకేష్ ను హత్య చేయాలని నిర్ణయించుకొని తనకు హత్యకు సహకరించాలని మిగతా ఏడుగురుని కోరారు. మధ్యలో సహకరించినందుకు ముగ్గురికి లక్ష రూపాయల చొప్పున ఐదుగురికి 20వేల రూపాయల చొప్పున డబ్బులు ఇస్తానని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ తరుణంలో మృతుడు రాకేష్ తో రాజ్ కుమార్ పరిచయం పెంచుకొని ఎల్కతుర్తి నుండి హుజరాబాద్ కు తీసుకుని వచ్చి మద్యం సేవించిన అనంతరం పెద్ద పాపయ్యపల్లి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాల్వ వద్దకు తీసుకుని వచ్చి ప్రశాంత్ కుమార్ తో పాటు మిగతా నిందితులు కత్తులతో దాడి చేసి హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని కాలువలో పడవేసి వెళ్లిపోయారు. నిందితులు అద్దె ఇంట్లో ఉంటున్నారని సమాచారం మేరకు సోదా నిర్వహించగా అమరగుండ ప్రశాంత్, రాజ్ కుమార్, అమరగుండ రుత్విక్, తుమ్మల అఖిల్ను, అదుపులోకి తీసుకున్నారు. అఖిల్, రాహుల్, చందు అజయ్, గణేష్ పరారీలో ఉండగా వారికోసం పోలీసులు గాలిస్తున్నట్లు వెల్లడించారు.

గురుకుల పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- టైం టేబుల్ ప్రకారం సిలబస్‌ను పూర్తి చేయాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హన్మకొండ, అక్టోబర్ 1(సింగిడి): గురుకుల పాఠశాలలో పరిశుభ్రత ప్రాధాన్యత నివ్వాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రం లోని రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులతో మాట్లాడి ఈరోజు ఎం బ్రేక్ ఫాస్ట్ ఇచ్చారని వంటలు ఎలా ఉంటున్నాయి, టీచర్లు అందరూ వస్తున్నారా అని తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో, కళాశాలలోని తరగతి గదులు, డార్మేట్రీ వసతులను కలెక్టర్ పరిశీలించారు. అన్నీ గదుల్లో విద్యార్థులకు సౌకర్యవంతంగా ఫ్యాన్ లు ఉన్నాయా అని ఆరా తీశారు. దోమలు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు



డార్మేట్రి, టాయిలెట్స్ శుభ్రం చేస్తున్నారా అని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తున్నారా, టైం టేబుల్ ప్రకారం అన్నీ తరగతులు జరుగుతున్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. వంట గదిని సందర్శించి వంట పదార్థాలు ఎలా ఉన్నాయని తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ టైం టేబుల్ ప్రకారం అన్నీ తరగతుల సిలబస్ ను ఉపాధ్యాయులు పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా డార్మేట్రీ గదులకు మెష్ డోర్ లను ఏర్పాటు చేయాలన్నారు. వసతులు బాగుండేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, ఇతర ఆహార పదార్థాలను నాణ్యతతో అందించాలన్నారు.కూరగాయలు, నిత్యావసరాలు తాజాగా, నాణ్యతగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యాదగిరి, తహసీల్దార్ కోమీ, వైస్ ప్రిన్సిపల్ సజన, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించాలి



- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను భయపెట్టడం సరికాదు
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి, అక్టోబర్ 1(సింగిడి): భూపాలపల్లిలో రోడ్డు విస్తరణలో భాగంగా చిరు వ్యాపారుల దుకాణాలను తొలగించే ముందు వారికి ప్రత్యామ్నాయ స్థలాలు కల్పించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూపాలపల్లి లోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధికి ఎవరు వ్యతిరేకం కాదని, అయితే పేదల జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కూరగాయలు, పండ్లు, టీ దుకాణాలు, చికెన్ సెంటర్లు, సెలూన్ల పై ఆధారపడి అనేక కుటుంబాలు జీవిస్తున్నాయని వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. గతంలో ప్రారంభించి పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో నాలుగేళ్లుగా నివసిస్తున్న పేద కుటుంబాలను విచారణ పేరుతో భయభ్రాంతులకు గురి చేయడం సరికాదు అన్నారు. ఇళ్ల లబ్ధిదారులను అనవసరంగా ఇబ్బందులకు గురి చేయకుండా ప్రభుత్వం జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. పేదల ఇళ్ల పేరుతో మధ్యవర్తులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు అనే ఫిర్యాదులపై కూడా దృష్టి సారించాలని గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు.


రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు



హన్మకొండ, అక్టోబర్ 1(సింగిడి): రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి నాగరాజు అన్నారు. హసన్పర్తి పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పీఏసీఎస్ చైర్మన్ పింగళి వెంకటరెడ్డితో పాటు నూతన పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం వల్ల వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పంటల కొనుగోలు తదితర అంశాల్లో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలు, కుట్రలను నమ్మవద్దని ఎమ్మెల్యే రైతులకు సూచించారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సహకార సంఘాల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందేలా నూతన పాలకవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు. పీఏసీఎస్‌లు రైతులకు ఆర్థికంగా, వ్యవసాయ పరంగా అండగా నిలిచే కీలక సంస్థలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు రుణాలు, వ్యవసాయ అవసరాలకు సంబంధించిన సేవలు సకాలంలో అందేలా పాలకవర్గం పనిచేయాలని సూచించారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో పీఏసీఎస్ నూతన చైర్మన్ పింగళి వెంకటరెడ్డి, పాలకవర్గ సభ్యులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, 66వ డివిజన్ అధ్యక్షులు గొర్రె కిరణ్, ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు,మల్లారెడ్డిపల్లి పాక్స్ చైర్మన్ కుమార్,జిల్లా,మండల,డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనుల పరిశీలన



సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 1(సింగిడి): పట్టణంలోని 14వ వార్డు వినాయక, కృష్ణనగర్ వెంకటేశ్వర కాలనీ రోడ్డు మరమ్మత్తుల పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తనిఖీ చేసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కృష్ణ నగర్ కాలనీలో ల పార్కును సందర్శించి అభివృద్ధి గురించి మున్సిపల్ కమిషనర్ తో చర్చించారు. అదేవిధంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ సెప్టెంబర్ మాస సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థుల సగటు హాజరు 69 శాతం నమోదు కావడం పట్ల కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడుల్లో హాజరు శాతం మరింత పెరగవలసిన ఆవశ్యకత ఉందని తక్కువ హాజరు నమోదైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నోటీసులు జారీ చేసామని లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అక్టోబర్ 1 నుండి జరిగే సమ్మేటివ్ పరీక్షల ఫలితాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ హరి సింగ్ ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రవణ్ కుమార్, క్వాలిటీ కోఆర్డినేటర్ హరికృష్ణ, ఎంఈవోలు, హెచ్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురి బహిష్కరణ

హన్మకొండ, అక్టోబర్ 1(సింగిడి): వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మురావత్ లక్ష్మణ్నాయక్ పై జరిగిన దాడికి కారణమైన ఐదుగురు కాంగ్రెస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సస్పెండ్ చేసింది. ఘటనకు సంబంధించిన విషయాన్ని బాధితుడు లక్ష్మణ్ నాయక్ ఈనెల 25న రాష్ట్ర పార్టీ అధిష్టానానికి అధికారిక లేఖ సమర్పించారు. స్పందించిన టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించిన ఐదుగురు కాంగ్రెస్ నాయకుల్లో డీసీసీ కార్యవర్గ సభ్యుడు మహమ్మద్ సద్దాం హుస్సేన్, బైరీ అనిల్, అందే కృపాసాగర్, కుర్సపల్లి హరీష్, మహమ్మద్ సలీం మాలికలను సస్పెండ్ చేయాలని ఆదేశించారు. టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల వెంకటరామిరెడ్డి అయిదుగురిపై కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుని పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి ప్రతి కార్యకర్తకు నాయకులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

గత పాలకులు దోచిన భూములను ఉద్యమకారులకు పంచాలి

- తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ

హన్మకొండ, అక్టోబర్ 1(సింగిడి): ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తానని తొమ్మిది ఏండ్లు అధికారం చలాయించిన కేసీఆర్ వారి కుటుంబ సభ్యులు, సమీప బంధువులు లెక్కకు మించి దోచుకున్న ఆస్తులను తెలంగాణ ఉద్యమకారులకు పంచాలని. తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ డిమాండ్ చేసారు. హనుమకొండ జిల్లా కేంద్రం బాలసముద్రంలోని తన నివాసంలో ఉద్యమ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుటుంబ సభ్యులు ఒక్కొక్కరు వేల కోట్లకు విలువైన వందల ఎకరాల భూములను దోచుకున్నారని, వందల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని కొల్లగొట్టి ప్రతి ఒక్కరూ పది ఎకరాల నుండి 700 ఎకరాల ఫామ్ హౌస్ లు కాకతీయుల కట్టడాలకు దీటుగా ఎత్తైన ప్రహరీలలూ నిర్మించుకున్నారని అన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు జిల్లాల్లో ఆనాటి మంత్రులూ దోపిడి బాట పట్టారనీ, ఆనాటి ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ పరిధిలో సామంత రాజుల వలె ప్రజలను చెరపట్టి, ప్రభుత్వ, పేదల అసైన్డ్ భూములను లాక్కున్నారని అన్నారు. వివిధ సంఘాల నాయకులు చిల్లా రాజేంద్ర ప్రసాద్, దారం జనార్దన్, సాయిని నరేందర్, బొమ్మినేని పాపిరెడ్డి, దొమ్మాటి ప్రవీణ్ లు మాట్లాడుతూ రాష్ట్రాన్ని



దోచుకున్నందుకే ప్రజలు 2023 ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీని ఘోరంగా ఓడించారని పార్లమెంట్ ఎన్నికలలో గుండు సున్నా ఇచ్చారన్నారు. కుటుంబం, కొంతమంది మంత్రులపై ప్రస్తుతం ప్రభుత్వం విచారణ ప్రారంభించడం అభినందనీయమని, ఈ విచారణ రాజకీయ ఆరోపణలతోనే ఆగిపోకుండా నియమిత కాలములో విచారణ పూర్తి చేసి దోషులకు శిక్షలు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ప్రస్తుత విచారణ కేవలం హైదరాబాదు చుట్టుప్రక్కల, సూర్యపేట, మహబూబ్ నగర్, నిజామాబాద్ జిల్లాలకు మాత్రమే పరిమిత మైందని ఇతర జిల్లాల్లోకూడా జరిగిన భూదందాలపై విచారణ విస్తరించాలని అన్నారు.

జిల్లాల్లో 2014 నుండి 2023 నాటికి నాయకుల ఆస్తులు 100 రెట్లు పెరిగి ఉంటాయని ఉద్యమకారులు అంచనా వేస్తున్నారని, క్షేత్రస్థాయిలో మాజీ నాయకుల ఆస్తులు ప్రజలకు కండ్లకు కట్టినట్టు కనిపిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రతినిధులతో పాటు ఉన్నత స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు ముఖ్యంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్, ఇరిగేషన్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్, విద్యుత్తు మెడికల్ శాఖలలో అవినీతి తిమింగలాలు అనేకమున్నాయినీ ఈ దోపిడి నాయకుల, అధికారుల అక్రమ ఆస్తులపై సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తుల కమిటీ ద్వారా ధరణి పోర్టల్ ను అడ్డం పెట్టుకొని దోపిడీ చేసిన రాజకీయ నాయకుల అధికారులపై న్యాయ విచారణ జరిపి చట్ట ప్రకారం తగిన శిక్షలు వేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో పాలకులు ఇలాంటి దోపిడీ మరొకసారి చేయకుండా చట్టం రూపొందించాల్సిన అవసరాన్ని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు పరిశీలించాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక ప్రభుత్వాన్ని కోరుతున్నదని అన్నారు. ఆత్మ త్యాగాలు చేసిన 1560 కుటుంబాలకు బి ఆర్ ఎస్ మొండి చేయి చూపించారనీ తెలంగాణ తొలిదశమలిదశలో పోరాడిన వేలాది మంది ఉద్యమకారులను గత పాలకులు అవమానపరిచారనీ ఉద్యమకారులకు ఏఒక్కరికి ఒక్క గుంట భూమి కూడా ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ కోసం సర్వం కోల్పోయిన కుంభాలకు యువతకు గత పాలకులు అవమానాలే మిగిల్చారని ధరణి పోర్టల్ ద్వారా రైతుల భూములను ప్రభుత్వ భూములను వివాస్పద భూములను సర్ఫెఖాస్ భూములను, పార్కులను ఆక్రమించిన భూ బకాసురులపై విచారణ పూర్తిచేసి దోషులను శిక్షించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన ప్రకారం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి కుటుంబం ఇతర నాయకులు ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకుని ఉద్యమకారులకు పంచి తగిన విధంగా గౌరవించాలని వారు కోరారు.

రైతులకు ఎరువులు, యూరియా కొరత లేకుండా చూడాలి

అధికారులకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆదేశం



ఆలేరు, అక్టోబర్ 1(సింగిడి): రైతులకు అవసరమైన ఎరువులు, యూరియా సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అధికారులను ఆదేశించారు. బొమ్మలరామారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీ ఏ సి ఎస్) కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని రైతులు, సంఘం సభ్యులు, అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా యూరియా, ఇతర ఎరువుల లభ్యత, విత్తనాల సరఫరా, సాగునీటి పరిస్థితి, పంటల సాగు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో చర్చించారు. వ్యవసాయ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన పరిమాణంలో ఎరువులు, యూరియాను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ్రాజాజుల ద్వారా ఎరువుల పంపిణీ పారదర్శకంగా, సక్రమంగా జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు.

సాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

ఆలేరు నియోజకవర్గంలోని రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని బీర్ల అయిలయ్య తెలిపారు. గోదావరి జలాలను వినియోగించుకుని నియోజకవర్గంలోని చెరువులు, కుంటలను నింపేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అందుబాటులోకి వచ్చే నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకుని రైతులకు ప్రయోజనం కల్పించడమే లక్ష్యమన్నారు. ప్రస్తుతం వర్షపాతం తగ్గడం, నీటి లభ్యత తగ్గడంతో పలు సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. నీటి వనరులపై ప్రభావం పడటంతో విద్యుత్ ఉత్పత్తిపైనా ప్రభావం చూపుతోందని, ఫలితంగా విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని వివరించారు. ప్రస్తుతం తిరిగి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లభించే నీటిని వృథా కాకుండా వినియోగించుకుని నియోజకవర్గంలోని చెరువులు, కుంటలను నింపేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రైతు సంక్షేమమే లక్ష్యం

"రైతులకు సాగునీరు, ఎరువులు, యూరియా వంటి అవసరమైన వనరులు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటాం. వర్షాలు సమృద్ధిగా కురిస్తే ప్రతి చెరువును నింపి రైతుల కాళ్లు కడుగుతా" అని బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆలేరు, అక్టోబర్ 1(సింగిడి): అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. బొమ్మలరామారం మండలంలో అర్హత పొందిన 1,609 కుటుంబాలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. రేషన్ కార్డు ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆహార భద్రతతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు సౌలభ్యం కలుగుతుందని తెలిపారు.

కీలక గుర్తింపు పత్రం

రేషన్ కార్డు కేవలం నిత్యావసర సరుకులు పొందేందుకు మాత్రమే కాకుండా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ



సంక్షేమ పథకాలను అందించడంలో కీలకమైన గుర్తింపు పత్రంగా ఉపయోగపడుతుందని బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి0 ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

అర్హులందరికీ పథకాల చేరువ

పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు అర్హత ఉన్నప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తోందని బీర్ల అయిలయ్య తెలిపారు. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన ప్రజలకు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా బీసీ హాస్టల్ మెట్లు

- పట్టించుకోని అధికారులు..
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థినిలు
- ప్రత్యామ్నాయ మార్గం ఉన్నా స్పందించరెందుకు..?

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 1(సింగిడి): వనపర్తి జిల్లా కేంద్రంలోని పానగల్ రోడ్డులో ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహం ఉంది. ఈ హాస్టల్ గుట్టకు ఆనుకొని ఉన్న ఎత్తైన స్థలంలో గతంలో నిర్మించారు. వసతిగృహంలోకి వెళ్లేందుకు మెట్లు ఎత్తుగా మారి రోడ్డు కిందికి అయ్యింది. దీంతో విద్యార్థినిలు నిత్యం హాస్టల్ మెట్లు దిగి పాఠశాలకు వెళ్లి వచ్చి మెట్లు ఎక్కాలంటే ఆందోళన చెందుతున్నారు. మెట్లు ఎత్తుగా ఉండడంతో ఇసుక బస్తా వేసి విద్యార్థినిలు ఎక్కుతున్నారు. మెట్లు దిగుతున్న సమయంలో గానీ ఎక్కుతున్న సమయంలో గానీ కాలు జారితే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో విద్యార్థినిలకు నిత్యం ఇబ్బందులు తప్పడం లేదు. హాస్టల్‌లోని మెట్ల పరిస్థితి ఇలా ఉంటే సంబంధిత అధికారులు ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి.



హాస్టల్‌లో విద్యార్థినిల రాకపోకలకు మెట్లే కీలకంగా ఉండగా అవి సురక్షితంగా లేకపోవడం, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయం విద్యార్థినిల్లో నెలకొంది. హాస్టల్ వెనక భాగం నుండి కాంపౌండ్ వాల్ ను తొలగించి గేటు ఏర్పాటు చేస్తే విద్యార్థినిలకు ఈ సమస్య పరిష్కారం అవుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. చిన్నపాటి మరమ్మతులతో సమస్యను పరిష్కరించే అవకాశం ఉన్నప్పటికీ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ప్రత్యామ్నాయ మార్గం ఉన్నా.. చర్యలు శూన్యం

సమస్యకు ప్రత్యామ్నాయ మార్గం ఉన్నప్పటికీ దానిని వినియోగంలోకి తీసుకురావడంపై అధికారులు దృష్టి సారించకపోవడం విమర్శలకు తావిస్తోంది. విద్యార్థినుల భద్రతకు సంబంధించిన అంశంలో కూడా స్పందన లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. విద్యార్థినులకు ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాతే అధికారులు స్పందిస్తారా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా ముందస్తు చర్యలు చేపట్టి మెట్లకు మరమ్మతులు చేయాలని, ప్రత్యామ్నాయ మార్గాన్ని అందుబాటులోకి తీసుకురావాలని విద్యార్థి నిలు కోరుతున్నారు. విద్యార్థినిల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణమే హాస్టల్‌ను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదును విజయవంతం చేయాలి

- మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్

హనుమకొండ, అక్టోబర్ 1(సింగిడి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదును విజయవంతం చేయాలని మాజీ ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ సూచించారు. వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. హనుమకొండలోని ఆయన్నివాసంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొని ఓటరు నమోదు కార్యక్రమంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అర్హత కలిగిన పట్టభద్రులందరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకునేలా క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని నాయకులకు సూచించారు. ప్రతి డివిజన్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అర్హులైన పట్టభద్రులను గుర్తించి, వారికి ఓటరు నమోదు ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని నిర్ణయించారు. దాస్యం వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు



నమోదుకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని అన్నారు. అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించే విధంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు ప్రక్రియకు సంబంధించి పట్టభద్రులకు ఎలాంటి సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేస్తూ, అవసరమైన సమాచారాన్ని అందించాలని సూచించారు. పార్టీ నాయకులు సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని ఓటరు నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని, ప్రతి అర్హుడిని ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. పట్టభద్రుల సమస్యలు, వారి హక్కులు, ప్రజాస్వామ్య ప్రక్రియలో వారి భాగస్వామ్యం వంటి అంశాలపై కూడా విస్తృతంగా అవగాహన కల్పించాలని నాయకులు చర్చించారు. ఈ సమావేశంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, మాజీ డివిజన్ ప్రెసిడెంట్లు,బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి



హన్మకొండ, అక్టోబర్ 1(సింగిడి): ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్ను వెంటనే విడుదల చేయాలని టీ పీ టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నేబోయిన తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు బత్తిని శ్రీరామాంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్ వెంటనే విడుదల చేసి దసరా సెలవులలో ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్

అతివ Athiva

గర్భిణీలు చేపలు తినొచ్చా?

ఏ చేపలు తినాలి.. వేటికి దూరంగా ఉండాలో తెలుసుకోండి!



పెద్దగా పెరిగే కొన్ని చేపల్లో పాదరసం ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. అధికంగా పాదరసం శరీరంలోకి చేరితే అభివృద్ధి చెందుతున్న శిశువు నాడీ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే గర్భధారణ సమయంలో చేపలను పూర్తిగా మానేయడం కంటే, పాదరసం తక్కువగా ఉండే చేపలను సరైన పరిమాణంలో ఎంచుకోవడం ముఖ్యమని ఆహార భద్రతా మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. అదే సమయంలో పచ్చి లేదా సరిగ్గా ఉడకని చేపల విషయంలో కూడా జాగ్రత్త అవసరం.

1. గర్భిణీలు చేపలు తినేటప్పుడు ఎందుకు జాగ్రత్త?

గర్భధారణ సమయంలో తల్లి తీసుకునే ఆహారం పిండం అభివృద్ధిపై ప్రభావం చూపుతుంది. కొన్ని పెద్ద చేపల్లో పాదరసం ఎక్కువగా ఉండొచ్చు. అధిక పాదరసం శిశువు మెదడు, నాడీ వ్యవస్థ అభివృద్ధికి హాని కలిగించే అవకాశం ఉంది. అందువల్ల గర్భిణీలు అధిక పాదరసం ఉండే చేపలకు దూరంగా ఉండటం ముఖ్యం.

2. ఏ చేపలకు దూరంగా ఉండాలి?

షార్క్, స్వోర్డ్‌ఫిష్, కింగ్ మాకెరెల్ వంటి అధిక పాదరసం ఉండే చేపలను గర్భిణీలు, చిన్నపిల్లలు తీసుకోకుండా ఉండటం మంచిది. చేపలలో పాదరసం స్థాయి రకం, పరిమాణం, అది పెరిగిన ప్రాంతం వంటి అంశాలపై ఆధారపడి మారవచ్చు.

3. తక్కువ పాదరసం ఉన్న చేపలు తినవచ్చా?

అన్ని చేపలు ప్రమాదకరమైనవి కావు. పాదరసం తక్కువగా ఉండే కొన్ని చేపలను సరైన పరిమాణంలో తీసుకోవచ్చు. సాల్మన్ వంటి కొన్ని చేపలు సాధారణంగా తక్కువ పాదరసం కలిగిన ఎంపికల్లో ఉంటాయి. అయితే స్థానికంగా లభించే చేపల విషయంలో వాటి రకాన్ని బట్టి సరైన మార్గదర్శకాలను పాటించడం మంచిది.

4. పాలిచ్చే తల్లులు, పిల్లలు కూడా జాగ్రత్తగా ఉండాలి

పాదరసం ప్రభావం విషయంలో పాలిచ్చే తల్లులు కూడా చేపల ఎంపికలో జాగ్రత్త వహించాలి. చిన్నపిల్లల నాడీ వ్యవస్థ ఇంకా అభివృద్ధి చెందుతున్న దశలో ఉండటంతో అధిక పాదరసం ఉన్న చేపలను తరచుగా లేదా ఎక్కువగా తినిపించకూడదు. పిల్లలకు చేపలు ఇవ్వాలంటే వయసుకు తగిన ఆహార మార్గదర్శకాలను పాటించడం అవసరం.

5. చేపలకు అలెర్జీ ఉన్నవారు పూర్తిగా జాగ్రత్త

చేపలు లేదా ఇతర సముద్ర ఆహారాలకు అలెర్జీ ఉన్నవారికి చేపలు తినడం వల్ల దద్దుర్లు, దురద, పెదాలు లేదా ముఖం వాపు, వాంతులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు రావచ్చు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గొంతు లేదా ముఖం వేగంగా వాపడం వంటి తీవ్రమైన లక్షణాలు కనిపిస్తే వెంటనే అత్యవసర వైద్య సహాయం తీసుకోవాలి.

6. పచ్చి చేపలతో ఇన్ఫెక్షన్ల ప్రమాదం

సరిగ్గా ఉడకని లేదా పచ్చి చేపల్లో కొన్ని హానికరమైన సూక్ష్మజీవులు లేదా పరాన్నజీవులు ఉండే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు పచ్చి లేదా సరిగ్గా ఉడకని చేపలను నివారించడం మంచిది. చేపలను పూర్తిగా ఉడికించి తినడం ఆహార భద్రతలో ముఖ్యమైన జాగ్రత్త.

7. రక్తం పలుచబడే మందులు తీసుకునేవారు?

చేపల్లో ఉండే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాల గురించి రక్తస్రావంపై ప్రభావం ఉంటుందనే చర్చ ఉంది. అయితే సాధారణ ఆహార పరిమాణంలో చేపలు తినడం, అధిక మోతాదులో ఒమేగా-3 సప్లిమెంట్లు తీసుకోవడం రెండూ ఒకే విషయం కాదు. రక్తం పలుచబడే మందులు తీసుకునేవారు లేదా రక్తస్రావ సమస్యలు ఉన్నవారు చేపల వినియోగం లేదా ఒమేగా-3 సప్లిమెంట్ల గురించి వైద్యుడిని సంప్రదించడం మంచిది.

8. చేపలు పూర్తిగా మానేయాల్సిన అవసరం ఉందా?

సాధారణంగా చేపలు పోషకమైన ఆహారంలో భాగం కావచ్చు. అయితే ఏ చేప తింటున్నారు, ఎంత పరిమాణంలో తింటున్నారు, అది పూర్తిగా ఉడికిందా, వ్యక్తికి అలెర్జీ లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నాయా వంటి అంశాలు ముఖ్యం. ముఖ్యంగా గర్భిణీలు అన్ని చేపలను ఒకేలా చూడకుండా తక్కువ పాదరసం ఉన్న ఎంపికలను ఎంచుకోవాలి.



ఎస్‌బీఐ క్రెడిట్‌కార్డు యూజర్లకు షాక్..

ఈ కార్డులపై రివార్డు పాయింట్ల కోత

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్డ్ క్రెడిట్ కార్డు వినియోగదారులకు అలర్ట్. ఫోన్‌పేతో కలిసి తీసుకొచ్చిన కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డుల రివార్డు పాయింట్ ప్రోగ్రామ్‌లో ఎస్‌బీఐ కార్డ్ మార్పులు చేసింది. ఫోన్‌పే ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ పర్పుల్ , ఫోన్‌పే ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ సెలెక్ట్ బ్లాక్ రివార్డు పాయింట్లకు కొత్త పరిమితులను నిర్దేశించింది. జులై 1 నుంచి ఈ మార్పులు అమల్లోకి రానున్నాయి.

ఫోన్‌పే- ఎస్‌బీఐ పర్పుల్

ఫోన్‌పే ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ పర్పుల్‌కు సంబంధించి ఫోన్‌పే యాప్, ఆన్‌లైన్ చెల్లింపులకు సంబంధించి నెలవారీ రివార్డ్ పాయింట్ల గరిష్ఠ పరిమితిని తగ్గించారు. గతంలో ఫోన్‌పే ద్వారా చేసే ఖర్చులపై గరిష్ఠంగా 1000 పాయింట్లు, ఇతర ఆన్‌లైన్ లావాదేవీలపై 1000 పాయింట్లు చొప్పున రివార్డు పాయింట్లు లభించేవి. కొత్తగా ఫోన్‌పేలో ఖర్చులను రెండు కేటగిరీలుగా విభజించారు. ఇన్సూరెన్స్ బిల్లు పేమెంట్లపై నెలకు గరిష్ఠంగా 250 పాయింట్లు మాత్రమే చెల్లించనున్నారు. ఇతర లావాదేవీలకు 750 పాయింట్లు లభిస్తాయి. ఆన్‌లైన్ ఖర్చులపై చెల్లించే రివార్డు పాయింట్లను వెయ్యి నుంచి 750కి కుదించారు.

చైనా ఆర్థిక వ్యవస్థకు మళ్లీ గండం?

కారణాలు ఏంటంటే..?



ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిన చైనా మరోసారి ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నట్లు తాజా గణాంకాలు సూచిస్తున్నాయి. మే 2026లో విడుదలైన అధికారిక డేటా ప్రకారం, దేశంలోని తయారీ రంగం వృద్ధి దాదాపు నిలిచిపోయిన స్థితికి చేరుకుంది.

తయారీ కొనుగోలు నిర్వాహకుల సూచి ఏప్రిల్‌లో 50.3గా ఉండగా, మేలో 50కు పడిపోయింది. ఈ సూచిక ఇంకా విస్తరణ స్థాయిలోనే ఉన్నప్పటికీ, వృద్ధి వేగం గణనీయంగా తగ్గిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా కొత్త ఆర్డర్ల ఉపసూచిక 50.6 నుంచి 49.9కు పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇది తయారీ రంగంలో డిమాండ్ తగ్గుతున్న సంకేతంగా భావిస్తున్నారు. ఉత్పత్తి సూచిక కూడా స్వల్పంగా తగ్గగా, ముడి పదార్థాల నిల్వల సూచిక బలహీనపడింది. ఈ ధోరణి కొనసాగితే పరిశ్రమల పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, ఉత్పత్తి సామర్థ్యంపై ప్రభావం పడే అవకాశం ఉంది.

చైనా ఆర్థిక వ్యవస్థకు ప్రస్తుతం
అతిపెద్ద సవాల్ స్థిరాస్తి రంగ సంక్షోభమే. గత కొన్నేళ్లుగా పలు ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో గృహ కొనుగోలుదారుల విశ్వాసం దెబ్బతింది. దీంతో వినియోగ వ్యయం, ప్రైవేట్ పెట్టుబడులు ఆశించిన స్థాయిలో పెరగడం లేదు. దేశీయ డిమాండ్ బలహీనత ఆర్థిక వ్యవస్థపై అదనపు ఒత్తిడిని తీసుకొస్తోంది. ఇదే సమయంలో ప్రపంచ ఇంధన మార్కెట్లలో అస్థిరత కూడా చైనాపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇరాన్‌కు సంబంధించిన భౌగోళిక ఉద్రిక్తతలు చమురు ధరలను పెంచుతున్నప్పటికీ, చైనా వద్ద ఉన్న భారీ నిల్వలు మరియు విభిన్న ఇంధన వనరులు తక్షణ ప్రభావాన్ని కొంతవరకు తగ్గిస్తున్నాయి.

అయితే ఎగుమతులు చైనా ఆర్థిక వ్యవస్థకు ప్రధాన బలంగా నిలుస్తున్నాయి. యూరప్, ఆగ్నేయాసియా మార్కెట్లలో చైనా ఉత్పత్తులకు డిమాండ్ కొనసాగుతోంది. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, కృత్రిమ మేధ (AI) ఆధారిత ఉత్పత్తులు, హైటెక్ రంగాల ఎగుమతులు వృద్ధిని కొనసాగిస్తున్నాయి. చైనా ప్రస్తుతం పూర్తి స్థాయి సంక్షోభంలో లేకపోయినా, వృద్ధి మందగమనం స్పష్టంగా కనిపిస్తోంది. దేశీయ డిమాండ్ పుంజుకోవడం, స్థిరాస్తి రంగం కోలుకోవడం, పారిశ్రామిక కార్యకలాపాలు మెరుగుపడడం వంటి అంశాలపై చైనా భవిష్యత్తు ఆర్థిక దిశ ఆధారపడి ఉండనుంది. 2026లో 4.5 నుంచి 5 శాతం వృద్ధి లక్ష్యాన్ని చేరుకుంటుందా లేదా అనేది రాబోయే నెలల్లో తేలనుంది.

ఏఐ బూమ్‌తో ఆ ఉద్యోగాలకు కాసుల పంట.. ప్యాకేజీ రూ.1.85 కోట్లు..!



కృత్రిమ మేధ రాకతో ఉద్యోగాలు పోతాయన్న భయాలు ఎంతోకాలంగా ఉన్నాయి. అందుకు తగినట్లుగానే పలు కంపెనీలు లేఆఫ్‌లు ప్రకటించడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఓ రంగానికి మాత్రం ఇటీవలి కాలంలో విపరీతమైన డిమాండ్ పెరిగింది. అదే డేటా సెంటర్లకు భద్రత కల్పించే విభాగం. ఇందులో కొన్ని రోల్స్‌కు ఆయా కంపెనీలు ఏకంగా రూ.1.85కోట్ల వార్షిక ప్యాకేజీగా చెల్లిస్తున్నాయట..!

ఏఐ మోడళ్లు, క్లౌడ్ సర్వీసులను నడిపేందుకు అపసరమైన మౌలిక వసతుల కోసం కంపెనీలు బిలియన్ డాలర్ల కొద్దీ వెచ్చిస్తున్నాయి. ఇందులో డేటా సెంటర్లు కూడా ఒకటి. అయితే, కొంతకాలంగా ఈ మౌలిక సదుపాయాలకు పలు రకాలుగా ముప్పు ఎదురవుతోంది. చోరీలు, చొరబాట్లతో పాటు, గూఢచర్యం, డ్రోన్ దాడులు వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. అమెరికా - ఇరాన్ పరిస్థితులే అందుకు ఉదాహరణ. ఇటీవల పశ్చిమాసియాలో అమెరికాకు చెందిన పలు క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లు, డేటా సెంటర్లను ఇరాన్ లక్ష్యంగా చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వీటి రక్షణ కోసం కంపెనీలు స్పెషలిస్ట్‌లను నియమించుకుంటున్నాయి.

ఓఎస్ యుగం ముగిసింది.. ఇది 'ఏజెంట్స్' శకం : సత్య నాదెళ్ల
డేటా సెంటర్ల భద్రతకు సంబంధించిన విభాగాల్లో నియామకాలు గత ఐదేళ్లలో నాలుగు రెట్లు పెరిగినట్లు తెలుస్తోంది. వీటిల్లో డేటా సెంటర్ల పద్ద భద్రతా ప్రమాణాలను నిర్ధరించడం, ముప్పులను ముందే అంచనా వేసి, వాటిని అడ్డుకునే విధంగా ఏర్పాట్లు చేయడం వంటి ఉద్యోగాలున్నాయి. ఈ పోస్టులకు ఆకర్షణీయమైన వేతనంతో పాటు పలు మెడికల్ ఇన్సూరెన్స్, డెంటల్, విజన్ ఇన్సూరెన్స్, పితృత్వ సెలవులు, భోజన వసతి వంటి అదనపు ప్రయోజనాలు కూడా కల్పిస్తున్నారు. ఈ రోల్స్‌కు బేసిక్ ప్యాకేజీ 1.43లక్షల డాలర్ల నుంచి 1.91లక్షల డాలర్ల వరకు ఉంటోంది. అంటే భారత కరెన్సీలో రూ.1.38కోట్ల నుంచి రూ.1.85కోట్ల ప్యాకేజీ చెల్లిస్తున్నారన్నమాట..!

ఇదిలా ఉండగా.. భారత్‌లోనూ డేటా సెంటర్ల పరిశ్రమ వేగంగా వృద్ధి చెందుతోంది. 2019లో వీటి సామర్థ్యం 350 మెగావాట్లు ఉండగా.. గతేడాది నాటికి అది 1.5-1.6గిగావాట్లకు పెరిగింది. దీంతో దేశంలో ఇండస్ట్రీ పరికరాల తయారీ సంస్థలకు గిరాకీ లభిస్తోందని నోమురా తెలిపింది. డేటా సెంటర్ల వృద్ధితో ఈ తయారీదారులకు 35 బిలియన్ డాలర్ల మార్కెట్ అవకాశాలు లభించనున్నట్లు అంచనా వేసింది.

స్టాక్ మార్కెట్ Stock Market

బీసీ గురుకులాల్లో 6,7,8,9 తరగతుల

బ్యాక్‌లాగ్ రెండవ దశ

సీట్ల జాబితా విడుదల

ఇంటర్ ఫస్ట్ లిస్ట్ లో సీట్లు వచ్చిన విద్యార్థులు
4వ తేదీలోగా రిపోర్ట్ చేయాలి
- ఎం జె పి ఇన్ ఛార్జ్ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు

హైదరాబాద్ బ్యూరో జూన్ 3 నినాదం :మహాత్మా జ్యోతిబా ఫూలే బీసీ గురుకుల విద్యాసంస్థల్లో 6, 7, 8 , 9 తరగతుల బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీ కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాల రెండో జాబితా ఈ రోజు (జూన్3) విడుదల చేశామని సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు(వట ఏ సి) తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ గురుకుల పాఠశాలల్లో బ్యాక్‌లాగ్ సీట్ల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసిన అభ్యర్థులు తమ ఫలితాలను సొసైటీ అధికారిక వెబ్ సైట్ లో పరిశీలించవచ్చు అని ఆయన పేర్కొన్నారు.
ప్రవేశ పరీక్షలో మెరిట్ సాధించిన విద్యార్థులకు సంబంధిత గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఫోన్ ద్వారా సమాచారం అందిస్తారని, విద్యార్థులు ఏ తేదీన పాఠశాలకు హాజరు కావాలి అన్న వివరాలు తెలియ చేస్తారని ఆయన బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మెరిట్ లిస్ట్‌లో ఎంపికైన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. సీట్ల కేటాయింపు,భర్తీ ప్రక్రియ ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభమవుతుంది అని ఆయన తెలిపారు.బీసీ గురుకుల ఇంటర్ కోర్సుల్లో ఫస్ట్ లిస్ట్ లో సీట్లు వచ్చిన విద్యార్థులు ఈనెల 4వ తేదీ లోగా సంబంధిత కాలేజీలో రిపోర్ట్ చేయాలని డాక్టర్ మల్లయ్య భట్టు తెలిపారు.

ఎస్‌బీఐలో రూ.3,00,000 డిపాజిట్ చేస్తే

ఎంత వడ్డీ వస్తుందో తెలిస్తే షాకవుతారు..!

దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ), తన వినియోగదారులకు ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డి)పై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తోంది. వినియోగదారులు ఈ బ్యాంకులో కేవలం 7 రోజుల నుండి 10 సంవత్సరాల వరకు కాలపరిమితితో ఫిక్స్‌డ్ డిపాజిట్లను తెరవవచ్చు. ఎస్‌బిఐ ఒక ప్రభుత్వ రంగ బ్యాంకు, ప్రభుత్వ నియంత్రణలో ఉన్నందున, దాని వివిధ ఎఫ్‌డి పథకాలలో పెట్టుబడి పెట్టడం హామీతో కూడిన రాబడిని అందిస్తుంది.



ఒక వ్యక్తి ఏదైనా నిర్దిష్ట ఎస్‌బిఐ ఎఫ్‌డి పథకంలో రూ.3 లక్షలు పెట్టుబడి పెడితే, మెచ్యూరిటీ సమయంలో వారు సుమారుగా రూ.1,58,974 స్థిర వడ్డీని సంపాదించవచ్చు. అందుకే సురక్షితమైన పెట్టుబడులు, హామీతో కూడిన ఆదాయం కోరుకునే వారు ఎస్‌బిఐ ఎఫ్‌డిలను ఒక నమ్మకమైన ఎంపికగా పరిగణిస్తారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) తన వినియోగదారులకు ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఖీణల)పై అద్భుతమైన వడ్డీ రేట్లను అందిస్తోంది. ఈ బ్యాంకు వివిధ కాలపరిమితుల ఖీణ పథకాలపై కనిష్ఠంగా 3.05 శాతం నుండి గరిష్ఠంగా 7.15 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. ఎస్‌బిఐ అతి తక్కువ కాలపరిమితి గల ఖీణ, అంటే 7 రోజుల ఖీణ, 46 రోజుల నుండి 179 రోజుల కాలపరిమితి గల ఎఫ్‌డిలపై ఈ బ్యాంకు 4.90% నుండి 5.50% వరకు రాబడిని అందిస్తుంది. అంతేకాకుండా, 180 రోజుల నుండి 210 రోజుల కాలపరిమితి గల ఎఫ్‌డిలు వినియోగదారులకు 5.65% నుండి 6.25% వరకు వడ్డీ రేటును అందిస్తాయి. ఒకవేళ వినియోగదారుడు ఎక్కువ కాలం పాటు పెట్టుబడి పెట్టాలనుకుంటే, రూ.5 నుండి 10 సంవత్సరాల ఎఫ్‌డీలు ఒక మంచి ఎంపిక కావచ్చు. ఈ కాలపరిమితిలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలపై ఈ బ్యాంకు 6.05% నుండి గరిష్ఠంగా 7.15% వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. రూ.3,00,000 డిపాజిట్‌పై రూ.1,58,974 వరకు స్థిర వడ్డీ లభిస్తుంది.

ఒక సగటు పౌరుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 6 సంవత్సరాల ఎఫ్‌డీ పథకంలో రూ.3 లక్షలు పెట్టుబడి పెడితే, మెచ్యూరిటీ సమయంలో వడ్డీతో కలిపి మొత్తం రూ.4,30,120 అందుకుంటారు. అంటే, వారు ఆరు సంవత్సరాలలో సుమారుగా రూ.1,30,120 వడ్డీని సంపాదిస్తారు. అదే సమయంలో ఒక సీనియర్ సిటిజన్ అదే పథకంలో రూ.3 లక్షలు డిపాజిట్ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో వారు మొత్తం రూ.4,56,276 అందుకుంటారు.

ఇందులో రూ.1,56,276 కేవలం వడ్డీ మాత్రమే ఉంటుంది. అంతేకాకుండా ఈ పథకం ద్వారా అత్యంత సీనియర్ సిటిజన్లు ఎక్కువగా ప్రయోజనం పొందుతారు. రూ.3 లక్షల డిపాజిట్‌పై ఆరు సంవత్సరాల తర్వాత వారు మొత్తం రూ.4,58,974 సంపాదిస్తారు. అందులో రూ.1,58,974 వడ్డీ రూపంలో ఉంటుంది.

రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ జట్టుకు
అమరచింత క్రీడాకారుడు ఎంపిక



అమరచింత, (సింగిడి): వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో నిర్వహించిన జూనియర్ కబడ్డీ జట్టు ఎంఎ * కల్లో అమరచింత పట్టణానికి చెందిన కబడ్డీ క్రీడాకా రులు అంబడి కొండ కుమార్ అద్భుత ప్రతిభ కనబరిచి వన పర్తి జిల్లా జూనియర్ కబడ్డీ జట్టులో చోటు సంపాదించాడు. ఎంపికల సందర్భంగా కుమార్ తన ఆటతీరుతో, చురుకుదనంతో పాటు కబడ్డీలో మెరుగైన నైపుణ్యాలను ప్రదర్శించి సెలెక్టర్ల దృష్టిని ఆకట్టుకున్నాడు. కఠినమైన పోటీలో ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపిక కావడం అమరచింత పట్టణానికి గర్వకారణంగా నిలిచింది. వనపర్తి జిల్లా కబడ్డీ ప్రధాన కార్యదర్శి కురుమయ్య అన్నారు. వనపర్తి జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు అక్టోబర్ 02 నుంచి 05వ తేదీ వరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొననున్నారు. ఈ పోటీల్లో అంబడికొండ కుమార్ వనపర్తి జిల్లా తరపున తన ప్రతిభను చాటుకోనున్నాడు.కుమార్ సాధించిన ఈ విజయంపై అమరచింత జడ్పీ హైస్కూల్ పీడీ రవికిరణ్ గౌడ్, అమరచింత కబడ్డీ కోచ్ జిలానీ, రవి దలాల్, ఖాసింతో పాటు అమరచింతకు చెందిన సీనియర్ క్రీడాకారు లు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో ఎంతో ప్రతిభ దాగి ఉందని, సరైన శిక్షణ, ప్రోత్సాహం లభిస్తే వారు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉందని పేర్కొ న్నారు. అంబడికొండ కుమార్ రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అమరచింత, వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పట్టణ ప్రజలు ప్రజాప్రతి నిధులు, క్రీడాభిమానులు, క్రీడాభిమానులు ఆకాంక్షించారు.

కిష్టంపల నుండి చింతరెడ్డిపల్లి వరకు
బీటీ రోడ్డు వేయాలని బిజెపి ధర్నా



అమరచింత,(సింగిడి): కిష్టంపల్లి గ్రామం నుండి చింతరెడ్డి పల్లె వరకు బీటి రోడ్డు వేయాలని బుధవారం మితానందిమల్ల గ్రామంలో బీజేపీ రూరల్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఎన్నో సంవత్సరాల నుండి ఈ రోడ్డును పట్టించుకునే నాధుడు కరువయ్యారు. గత పాలకులు 10 సంవత్సరాలు పరిపాలన కొనసాగించి వారు రోడ్డు వెయ్య లేదు. గత పాలకులకు ప్రజలు గుణపాఠం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు వేస్తామని నమ్మించి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్డును వేయకుండా ప్రజలను మోసం చేయడం జరిగింది. రాష్ట్ర మంత్రి తన సొంత నియోజకవర్గంలోనే రోడ్లు ఈ విధంగా గుంతల మయంగా ఉండటం రాష్ట్రప్రభుత్వానికి సిగ్గుచేటుగా అని చెప్పవచ్చు. మంత్రి స్పందించి తక్షణమే రోడ్డు వేయాలని అమరచింత బిజెపి రూరల్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరచింత రూరల్ అధ్యక్షులు సర్పంచ్ మల్లారెడ్డి, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ కురుప హరీష్, బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షులు వెంకట్ రాములు, బిజెపి నాయకులు భరత సింహారెడ్డి, కురుమారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నీటి సంరక్షణ మనందరి
బాధ్యత : సర్పంచ్ బొప్పిడి గోపాల్



ఆమనగల్లు,(సింగిడి): నీటి సంరక్షణ అందరి బాధ్యత అని జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు రావిచేడ్ సర్పంచ్ బొప్పిడి గోపాల్ పేర్కొన్నారు.. బుధవారం కడ్తాల మండలం రావిచేడ్ గ్రామంలో సర్పంచ్ గోపాల్ అధ్యక్షతన జలసిరి పై గ్రామసభలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ.. వర్షపు నీరు వృథా కాకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు ద్వారా ఎక్కడికక్కడే భూమిలోకి ఇంకేలా చూడాలన్నారు. అందుకుగాను ఇంటింటికీ ఇంకు డుగుంత తోపాటు కమ్యూనిటీ ఇంకుడుగుంతల నిర్మాణానికి నిధులు మంజూరవుతాయని చెప్పారు. వర్షాకాలంలో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చని పేర్కొన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిలు వకుండా చూడాలన్నారు. నిలువ ఉండే నీటిలో దోమలు ఆవాసం ఏర్పరచుకుంటాయని తెలిపారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారవేయరాదని అన్నారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు. ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని పేర్కొన్నారు.. కార్యక్రమంలో వార్డు సభ్యులు రవికుమార్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రమేష్ యాదవ్, నాయకులు బాలకృష్ణ, శ్రీనివాస్, పాండు, రమేష్, రాములు యాదవ్, రాఘవులు, సాయికుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి నాయక్, అగ్రికల్చర్ ఈవో వందన, ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి, మిషన్ భగీరథ సిబ్బంది శివలింగం, సురేష్, తదితరులున్నారు..

ఆమనగల్లు అభివృద్ధి కోరుతూ
తల్లోజు ఆచారి ఆమరణ నిరాహార దీక్ష



ఆమనగల్లు,(సింగిడి): ఆమన గల్లు పట్టణ సమగ్ర అభివృద్ధిని కాంక్షిస్తూ స్థానిక చిరు వ్యాపా రుల జీవ నోపాధిని పరిరక్షించేలక్ష్యంతో మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి కీలక పోరాటానికి సిద్ధమయ్యారు. వచ్చే అక్టోబర్ 5, 6, 7 తేదీ లలో స్థానిక గాంధీ చౌక్ చౌరస్తా వేదికగా ఆయన ఆమరణ నిరా హార దీక్ష చేపట్టనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆమనగల్లు మున్సిపాలిటీ బీజేపీ పార్టీ అధ్యక్షులు కర్నాటే విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ దీక్షను నిర్వహించనున్నా రు. చిరు వ్యాపారుల హక్కుల పరిరక్షణ, వారి ఉపాధి అవకా శాలను కాపాడటం, పట్టణంలో మౌలిక వసతుల కల్పనతో పాటు అభివృద్ధిని వేగవంతం చేయడమే ఈ దీక్ష ప్రధాన ఉద్దేశమని నేతలు స్పష్టం చేశారు. ఈ పోరాటంలో బీజేపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున భాగస్వాము లు కావాలని పిలుపునిచ్చారు. చిరు వ్యాపారులు, వివిధ వ్యాపార సంఘాల ప్రతినిధులు ఈ దీక్షకు సంపూర్ణ మద్దతు తెలిపి, ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేలా తమ గళాన్ని వినిపించాలని కోరారు. పట్టణాభివృద్ధి విషయంలో పాలకుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతూ శాంతియుత మార్గంలో ఈ ప్రజా పోరాటం సాగనుందని నిర్వాహకులు వెల్లడించారు. మన ఊరు – మన బాధ్యత అనే నినాదంతో ఆమనగల్లు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునేందుకు ప్రజలంతా స్వచ్ఛందం గా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

ఖానాపూర్‌లో భూముల రీ సర్వే పరిశీలించిన కలెక్టర్ హేమంత్ కేశవ్ పటేల్

పాఠశాల భవనానికి కొత్త రూపం. అదనపు తరగతుల కోసం స్థలం పరిశీలన

బిజినపల్లి. (సింగిడి): ఖానాపూర్ గ్రామ పరిధిలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ సర్వే పురోగతిపై సర్వే సిబ్బంది అడిగి తెలుసుకున్న ఆయన, రైతులతో నేరుగా మాట్లాడి ప్రక్రియపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూముల హద్దుల నిర్ధారణ, భూ రికార్డుల్లో స్పష్టత తీసుకురావడమే రీ సర్వే లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ఖానాపూర్ పరిధిలో 2,525 ఎకరాల 15 గుంటల భూములకు రీ సర్వే చేపడుతున్నట్లు అధికారులు వివరించారు. ప్రభుత్వ, అటవీ, పట్టా భూములను సమగ్రంగా సర్వే చేస్తూ క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా హద్దులను గుర్తించి రికార్డుల్లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు.భూముల మ్యాపులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను కూడా కలెక్టర్ పరిశీలించారు. రీ సర్వేలో పూర్తి పారదర్శకత పాటిస్తూ పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ముందస్తు సమాచారం అందిస్తూ, సర్వే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రీ సర్వేతో భూ వివాదాలు, హద్దుల సమస్యలు తగ్గే అవకాశం ఉందని రైతులు



కలెక్టర్‌కు తెలిపారు.అనంతరం ఖానాపూర్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలను పరిశీలించారు. పాఠశాలలో 124 మంది విద్యార్థులు చదువుతున్నట్లు ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి వివరించారు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిందని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నూతన భవనం లేదా అదనపు తరగతి గదులు మంజూరు చేయాలని కోరారు.విద్యార్థుల సంఖ్య, పాఠశాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనపు తరగతి గదుల నిర్మాణానికి అనువైన స్థలాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులతో చర్చించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో, సర్పంచ్ ఇందిరా, ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి తదితరులు ఉన్నారు.

గ్రామ పంచాయతీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి

అమరచింత, (సింగిడి): గ్రామపంచాయతీ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని టి యు సి జిల్లా అధ్యక్షులు ప్రసాద్ ,ఉపాధ్యక్షులు రాజుప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆత్మకూర్ ఎంపీడీవో కార్యా లయం ముందు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టియుసిఐ అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సూపరిండెంట్ కి వినతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లా డుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ గ్రామాల పరిశుభ్రత విషయంలో చాలా చాలా శ్రమ చేస్తున్నారని వాళ్ళ శ్రమను గుర్తించి కలెక్టర్లు డిపి బోర్డు ఎంపీడీవోలు ఎంపీలు గ్రామ సర్పంచ్లు సన్మానాలతో సంతోషపెడుతున్నప్పటికీ ఇంకా మౌలిక వసతులను సౌకర్యాలను కల్పించే విషయంలో తీవ్ర ఛార్మిని జరుగుతూ వారి జీవితాలతో చెలగాటమాలుతున్నారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ కి ఈ మండలంలోని జూరాల గుంటిపల్లి ముట్లంపల్లి మూడు గ్రామాలలో గత ఏప్రిల్ నెలలో నేటికీ ఇంకా జీతాలు చెల్లించలేదు ఇట్టి జీతాలు చెల్లించాలి ప్రజా వారిలో విన్నవించుకున్నప్పటికీ నేటికీ ప్రశ్నార్థంగా మారింది. ఈ మూడు గ్రామాల పెండింగ్ జీతాలు తక్షణమే ఇవ్వాలని



డిమాండ్ చేశారు .గ్రామపంచాయతీ వర్కర్స్ కి శానిటేషన్ వస్తువులు దుస్తులు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. నేటి జీతాలు సరిపడడం లేదని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 39 వేల జీతంఇవ్వాలని కోరడం జరిగింది నేటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలు వీళ్ళ జీతం పెంపు కోసం ఉపయోగపడ టం లేదని వారికి పని భద్రత కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వాల చేతిలో అనేక ఇన్సూరెన్స్ సంస్థలు ఉన్నప్పటికీ వారు బీమా సౌకర్యాలకు నోస్కోవటం లేదని వాపోయారు.గ్రామాలలో పరిశుభ్రమైన కార్యక్రమాల కోసం అదనపు వర్కర్స్ నుకేటాయించాలని కోరడం కోరారు. ఈకార్యక్రమంలో రమేష్ బాలరాజ్ వెంకటన్న రాములు చెన్నయ్య శాంతన్న అశోక్ తదితర వర్కర్లు పాల్గొన్నారు.

అమరచింత సిసి రోడ్ల నిర్మాణ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

అమరచింత, (సింగిడి):అమరచింత మున్సి పల్ కేంద్రంలో సిసి రోడ్ల నిర్మాణం ఎలాంటి ప్రభుత్వ ప్రమా ణాలు పాటించకుండా నాసిరకం పనులతో అవినీతికి పాల్పడు తున్న నిర్మాణ కాంట్రాక్టర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ డిమాండ్ చేశారు. బుధవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని బీసీ కాలనీ లో సిసి రోడ్ల నిర్మాణ పనులను అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)(శ్రేణులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం.డి.కుతూబ్ మాట్లాడుతూ: – అమరచింతలో సిసి రోడ్ల నిర్మాణం పూర్తిగా నాణ్యత లోపించిందని కాంట్రాక్టర్ ధనార్జనే ధ్యేయంగా ప్రభుత్వ సొమ్మును స్వాహా చేస్తూ, ప్రజల రోడ్డు సౌకర్యాలకు దగా చేస్తున్నారని మండిపడ్డారు. నిర్మాణానికి ఉపయోగించే కంకర సిమెంట్ ఇసుక డస్ట్ లాంటి మెటీరి యల్స్ లను ల్యాబ్ కు పంపించి నాణ్యత పరీక్ష చేయాలని అన్నారు. నిర్మాణం జరుగుతున్న సిసి రోడ్లు కు సరైన పద్ధతిలో నీళ్ల సరఫరా కూడా లేదని నిర్మాణ క్రమంలోనే సిసి రోడ్డు క్రాక్స్ వచ్చి నెర్రలు బారుతున్నాయని వాపోయారు. ప్రభుత్వ ఖజానాకు కాపలదారులు





ఉండాల్సిన మున్సిపల్ ఇంజనీర్స్ కమిషనర్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు మొద్దు నిద్రపోతున్నా రని అన్నారు. వెంటనే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, అవినీతి సొమ్మును ప్రభుత్వం రికవరీ చేయాలని లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మైబు, శ్రీకాంత్, అంజి, రవి,రాము, నరేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నందివడ్డేమాన్‌లో ఫెర్టిలిటీ క్యాంప్‌ను
పరిశీలించిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

బిజినాపల్లి, (సింగిడి):నందివడ్డేమాన్ ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో కొనసాగుతున్న ఫెర్టిలిటీ క్యాంప్‌ను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పరిశీలించారు. పశువులకు సకాలంలో వైద్యం, టీకాలు అందించాలని, అర్హత కలిగిన పశువులకు కృత్రిమ గర్భధా రణ సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ముద్ద చర్మ వ్యాధి, జబ్బ వ్యాధి, గొంతువాపు నివారణకు చేపడుతున్న టీకాల కార్యక్రమంపై ఆరా తీశారు. ఎన్ని పశు పులకు టీకాలు వేశారు, ఇంకా ఎన్ని పశువులకు వేయాల్సి ఉందో తెలుసుకు న్నారు. పశువులకు వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే గుర్తించి చికిత్స అందించాలని సూచించారు. రైతులతో నేరుగా మాట్లాడి పశువైద్య సేవలపై వివరాలు తెలుసుకున్న కలెక్టర్, పశుసంపద రైతుల జీవనోపాధికి ముఖ్య ఆధారమని పేర్కొన్నారు. పశువుల ఆరోగ్యం మెరుగ్గా



ఉంటేనే రైతులకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. గ్రామాల్లో పశువుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో, సర్పంచ్ తిప్పిరెడ్డి సుగుణమ్మ, పశుసంవర్ధక శాఖ అధికారులు, పశు వైద్యులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఫార్మర్ ఐడీ ఉంటేనే విత్తనాల కొనుగోలు

రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలి

రేవల్లి, (సింగిడి): రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ (రైతు నమోదు) తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం. మణిచందర్ సూచించారు. బుధవారం రేవల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏఈఓ రేవతి ఆధ్వర్యంలో రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా రైతులకు ఫార్మర్ ఐడీ ప్రాధాన్య తపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు.

ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ ఐడీ అనుసంధానం

ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకున్నరైతులకు ఫార్మర్ ఐడీ ద్వారా రైతు భరోసా, పీఎం కిసాన్, ఎరువుల బుకింగ్, విత్తనాల కొనుగోలు వంటి వ్యవసాయ సేవలు అనుసంధానం అవుతా యని మణిచందర్ తెలిపారు. అలాగే ఫార్మర్ ఐడీ ఆధారంగా రైతులకు బ్యాంకు రుణాలు, వివిధ ప్రభుత్వ సబ్సిడీలు అందించే ప్రక్రియకు అనుసంధానం ఉంటుందని వివరిం చారు. భవిష్యత్తులో వ్యవసాయ సేవలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు రైతు నమోదు కీలకమని పేర్కొన్నారు.

నమోదు చేసుకోని రైతులు వెంటనే నమోదు చేసుకోవాలి

రేవల్లి మండలంలోని రేవల్లి క్లస్టర్‌లో 460 మంది, నాగపూర్ క్లస్టర్‌లో 280 మంది, తల్పునూర్ క్లస్టర్‌లో 830 మంది రైతులు ఇంకా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోలేదని అధికారులు తెలిపారు. నమోదు చేసుకోని రైతులు ఆధార్ కార్డు, పాలం



పాస్‌బుక్, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌ను తీసుకుని తమ గ్రామ ఏఈఓను సంప్రదించాలని సూచించారు. అందుబాటులో ఉన్నమీ సేవ, సీఎస్‌సీ కేంద్రాల్లోకూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని అధికారులు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని త్వరగా ఫార్మర్ ఐడీ పొందాలని కోరారు.

రాజకీయ లబ్ధి కోసమే అసత్య ఆరోపణలు

చిరు వ్యాపారులందరికీ న్యాయం జరిగేలా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం




ఆమనగల్లు, (సింగిడి): ఆమనగల్లు పట్టణం లోని చిరు వ్యాపారులందరికీ న్యాయం జరిగేలా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టేందుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామీ ఇచ్చారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్ తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ కోర్టు కేసును ఎమ్మెల్యే హామీతో చిరు వ్యాపా రులందరూ కలిసి ఉపసంహరించుకున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యేలు చిరు వ్యాపారులకు స్పష్టమైన హామీ ఇవ్వకుండా కాలయాపన చేయడంతో సమస్య జాప్యమైందని వారు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేకంగా సమావేశమై భరోసా కల్పించడంతోనే ఈ సానుకూల పరిణామం చోటుచేసుకుందని వివరిం చారు.అతి త్వరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా ఈ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ఘనంగా ప్రారంభమవుతాయని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకా రంతో ఆమనగల్లు ప్రాంతంలో ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నా యని తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా స్థానిక పేద వ్యాపారులకు శాశ్వత ఉపాధి మార్గాలు లభిస్తా యని, వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు., నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేని ప్రతిపక్షాలు కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రజలను గందరగోళానికి గురిచేసేలా అసత్య ఆరోపణలు చేస్తున్నాయని నాయకులు మండిపడ్డారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ, అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఇర్ఫాని దర్గా 24 వ ఉర్సు ఉత్సవాలు

సంగారెడ్డి శివారులోని ఇర్ఫాని దర్గా 24 వ ఉర్సు ఉత్సవాలు అక్టోబర్ 1, 2
ఇర్ఫాని దర్గా పీఠాధి ఉమర్ జీన్ అహ్మద్

సంగారెడ్డి బ్యూరో,(సింగిడి): ఇర్ఫాని దర్గా 24 వ ఉర్సు ఉత్సవాలు సంగారెడ్డి శివారులోని ఇర్ఫాని దర్గా 24 వ ఉర్సు ఉత్సవాలు అక్టోబర్ 1,2 వ తేదీల్లో నిర్వహిస్తు న్నట్లు ఇర్ఫాని దర్గా పీఠాధి ఉమర్ బీన్ అహ్మద్ బుధవారం తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 1 వ తేదీన గంధం ఊరేగింపు, అఖిల భారత కవి సమ్మేళ నంలో ప్రపంచ ప్రఖ్యాత కవులు పాల్గొంటారని పేర్కొన్నారు. 2 వ తేదీన దీపారాధన, ఖవ్వాలి అన్నదాన కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. భక్తులు వివిధ ప్రాంతాలు ఇతర జిల్లాల రాష్ట్రల నుండి పాల్గొంటారని వివరించారు.





హిందూ సంప్రదాయాలను కాపాడడం మన బాధ్యత

కోదేరు,(సింగిడి): హిందూసాంప్రదాయాలను ముందు తరాలకు తెల్పాల్సిన బాధ్యత మనకుందని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు బుధవారము కోదేరు మండల పరిధిలోని ఎత్తం శివారులోని 369సర్వేనెంబర్ లో ఎత్తం గుట్టపై సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణం కోసం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ 50 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా ఎత్తం గుట్టపై ఉన్న రామ లింగేశ్వర స్వామి ఆలయానికి దారిలేక సుమారు 2400 పైన, అడుగుల ఎత్తులో ఉన్న గుడి ని దర్శించుకోవడానికి ప్రజలు భక్తులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దారి నిర్మించుటకు రెండు కోట్ల రూపాయలు

జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు
జాటోత్ హుస్సేన్ నాయక్

మంజూరు చేస్తానని ఆయన అన్నారు. ప్రభుత్వ భూమి, లేక ఫారెస్ట్ భూమి అయిన ప్రజా అవసరాల కోసం ఉపయోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఒకటి నుంచి రెండున్నర ఎకరాలు కేటాయించవచ్చని ఆయన అన్నారు. కొల్లాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాణి తో ఆయన మాట్లాడుతూ పర్యావరణ పన్యప్రాణులకు హాని కలిగించడం కానీ చెట్లు నరకడం కానీచేయడము చట్ట విరుద్ధము. ఎలాంటి హాని చేయకుండా



గుడి నిర్మించుకుంటే ఇబ్బంది లేదని అన్నారు. హిందూ సాంప్రదాయ ప్రకారం గుడులు నిర్మించుకుంటే భక్తి భయము పెరుగుతాయని సమాజంలో అరాచకాలు అల్లర్లు జరగవని అన్నారు యువత భక్తి మార్గంలో నడవాలని లేకుంటే గంజాయి మత్తు పానీయాలకు అలవాటై అరాచకాలు అల్లర్లు గొడవలు జరుగుతాయని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ హిందూ సాంప్రదాయ ప్రకారం ఆచార వ్యవహారాలను పాటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు కోదేరు మండల బిజెపి అధ్యక్షులు లింగం గౌడ్ కార్యకర్తలు బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు మండల పరిధిలోని ఠాగూర్ తాండ గ్రామాన్ని సందర్శించి గత కొన్ని రోజుల కింద పరమేష్ నాయక్ ను కోదేరు ఎస్సై వేణుగోపాల్ అకారణంగా పోలీస్ స్టేషన్ కు పిలిపించి చితకబాదిన విషయాన్ని తెలుసుకొని బాధితున్నీ పరామర్శించి మీకు న్యాయం చేసే వరకు పోరాడుతామని ఆయన హామీ ఇచ్చారు.

ఎంపీడీవోను కలిసిన జానంపేట సర్పంచ్, ఉపసర్పంచ్



శ్రీరంగాపూర్, (సింగిడి): జానంపేట గ్రామ సర్పంచ్ రాముడు, ఉపసర్పంచ్ నాగరాజు బుధవారం ఎంపీడీవో చెన్నయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీవోను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం గ్రామ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు తదితర అంశాలపై చర్చించారు. గ్రామాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

బాధితుడిని పరామర్శించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



బల్మూర్, (సింగిడి):బల్మూర్ మండలం మహదేవ్‌పూర్ గ్రామస్తులు రాజేశ్వర్ కొంతకాలంగా అనాం గ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుప త్రిలో చికిత్స పొందుతున్నవిషయం తెలుసుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ బుధవారం ఆసుపత్రికి వెళ్లి రాజేశ్వర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి రాజేశ్వర్‌కు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అవసరమైన వైద్య సేవలు అందిస్తూ త్వరగా కోలుకునేలా చూడాలని వైద్యులకు సూచించార

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం

సింగిడి

స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్ కార్యాలయంలో వైద్య శిబిరం

పరిస్థితి కార్మికులకు వైద్య పరీక్షలు, ఉచిత మందులు పంపిణీ.



కుత్బుల్లాపూర్,(సింగిడి):కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల సర్కిల్, కుత్బుల్లాపూర్ జోన్, సైబెరా బాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో స్వచ్ఛత హి సేవా' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జీడిమెట్ల సర్కిల్ కార్యాలయంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు డాక్టర్ జి. సుష్మా యూపీహెచ్సీ కుత్బుల్లాపూర్, డాక్టర్ టీవీ జ్యోతి రమణి పీహెచ్సీ కుత్బుల్లాపూర్, పారిశుధ్య కార్మిక లకు, కార్యాలయ సిబ్బంది కి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగినంది. పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి తగిన మందులు అందజేసి, సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి. శంకర్ సింగ్ డిప్యూటీ కమిషనర్, జీడిమెట్ల సర్కిల్, శివ ప్రకాష్, డిప్యూటీ ఈ ఈ (ఎస్ డబ్ల్యూ ఎం), కుమారి.సాయిలిఖిత సేన్, ఎ ఈ (ఎస్ డబ్ల్యూ ఎం), జిలానీ పాషా, ఐ/సి . సానిటరీ సూపర్వైసర్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి బీజేపీ యత్నం.. పోలీసుల అడ్డగింత

మతపరమైన వ్యాఖ్యలు, ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్నారంటూ బీజేపీ నిరసన

పెద్దేరు ,(సింగిడి)ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మతపరమైన వ్యాఖ్యలు చేస్తూ ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేపీ పెద్దేరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని సుభాష్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు బీజేపీ నాయకులు యత్నించగా, ఎస్ఐ వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ పాలన కాలంలో అనుసరించిన విభజించి పాలించే విధానాన్ని కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉత్తర, దక్షిణ భారత ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దేవుడి పేరుతో ప్రజలను వర్గాలుగా విడదీస్తూ, ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పలు సందర్భాల్లో దైవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ, ముఖ్యమంత్రి





తీరుకు నిరసనగా దిష్టిబొమ్మ దహనానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కావలి క్రాంతికుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధోని హేమారెడ్డి, గౌని హేమారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి రాఘవేందర్‌గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు రంగస్వామిగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కంచ ఆంజనేయులు, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి నరసింహానాయుడు, సీనియర్ నాయకుడు చింతల రామకృష్ణ, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్వేత కేతన్ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ మీడియా ప్రతినిధి గంధం శివ, పట్టణ ప్రధాన కార్యదర్శులు సర్వేశ్వర్‌గౌడ్, మోతె రాఘవేంద్ర, మద్దిలేటి, సంజీవరెడ్డి, వడ్ల కార్తీక్‌చారి, గోనెల అరవింద్ తదితరులు పాల్గొన్నారు

పోలీస్టేషన్ భవన నిర్మాణాలను పరిశీలించిన డిజీపీ మహేష్ భగవత్

భవనాల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలి

అధికారులను ఆదేశాలు

కొడంగల్,(సింగిడి): తెలంగాణ పోలీస్ హౌసింగ్ ఇన్‌ఫ్రాటెక్ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు తెలంగాణ రాష్ట్ర లా అండ్ ఆర్డర్ డీజీపీ మహేష్ భగవత్, బుధవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించారు.జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,డిజిపి మహేష్ భగవత్ ను పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.
పర్యటనలో భాగంగా బొంరాస్‌పేట్ పోలీస్ స్టేషన్, కొడంగల్ పోలీస్ స్టేషన్, కొడంగల్ సీఐ కార్యాలయం దుద్యాల పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణ పనులను పరిశీలించి, కొనసాగుతున్న నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఆయా పోలీస్ స్టేషన్లు మరియు సీఐ కార్యాలయంలో కొనసాగుతున్న నిర్మాణ పనులు, గదుల ఏర్పాటు, సిబ్బందికి కల్పిస్తున్న మౌలిక వసతులు, కార్యాలయ విభాగాలు మరియు ఇతర



సౌకర్యాలతో పాటు వివిధ అంశాలను ఆయన పరిశీలించారు. లా ండ ఆర్డర్ డీజీపీ పోలీస్ సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులతో పాటు మెరుగైన పని వాతావరణం కల్పించే విధంగా భవనాలను రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గదుల అవసరాలకు అనుగుణంగా అవసరమైన మార్పులు చేయాలని, అవసరమైన చోట అదనపు సౌకర్యాలు కల్పించాలని, నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి, ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేసి, నిర్దిష్ట సమయంలో భవనాలను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. భవనాల నిర్మాణంలో ఉపయోగించే మెటీరియల్ నాణ్యత, పనుల పర్యవేక్షణ, విద్యుత్ మరియు నీటి సరఫరా, పారిశుధ్యం, సిబ్బంది వినియోగానికి అనువైన గదులు మరియు ఇతర అవసరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లు సౌకర్యవంతంగా మరియు భద్రంగా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా ఉండాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు అవసరమైన మార్పులు మరియు మెరుగుదలలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా, డీఎస్పీ ఎన్. శ్రీనివాస్, సీఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఐలు రమణ, శ్రీశైలం, వేణుకుమార్ సత్యనారాయణ, ఆర్ఎస్ఐలు శివ సిద్ధిఖ్, తెలంగాణ పోలీస్ హౌసింగ్ ఇన్‌ఫ్రాటెక్ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులు వైబీ శ్రీనివాస్ రావు, ఈఈ బాలాజీ దాస్,డిఈఈ నవీన్ కుమార్,ఏఈ మరియు తదితరులు పాల్గొన్నారు.

కనిపించకుండా పోయిన యువకుడు.

చందనవెల్లి చెరువులో శవమై తేలే.

షాబాద్ మండలం రేగడి దోస్వాడలో విషాద ఘటన..



చేవెళ్ల (సింగిడి):చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని రేగడిదోస్వాడ గ్రామానికి చెందిన చాకలి శ్రీకాంత్ (పేరు కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం) సెప్టెంబర్ 24, 2026న కనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రీకాంత్ ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు, బంధువులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 30న చందనవెల్లి గ్రామంలోని చెరువులో ఓ మృతదేహం లభ్యమైనట్లు సమాచారం. మృతదేహం శ్రీకాంత్‌దేనని కుటుంబ సభ్యులు గుర్తించినట్లు తెలిసింది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీసి, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతికి గల పూర్తి కారణాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది..

శానాయిపల్లిలో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు



రేవల్లి, (సింగిడి): వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని శానాయిపల్లి గ్రామ వైకుంఠధామం సమీపంలోని రోడ్డు పక్కన విద్యుత్ తీగలు చేతికి అందే ఎత్తులో వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో ఉండటంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి తీగలను సురక్షిత ఎత్తుకు మార్చి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తెలంగాణ రూపురేఖలు మార్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్





కల్వకుర్తి (సింగిడి):కల్వ కుర్తి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరి గిన అభివృద్ధిని గణాంకాలతో వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలం గాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ ఉపాధ్యక్షులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు. 2014కు ముందు ఉన్న తెలంగాణతో పోలిస్తే ఆ తర్వాత రాష్ట్రం అనేక రంగాల్లో గణనీ యమైన పురోగతి సాధించిందని ఆయన తెలిపారు.రైతుల సంక్షేమంలో భాగంగా రైతుబంధు పథకం ద్వారా ఎకరాకు అం దించే పెట్టుబడి సాయం సున్నా నుంచి రూ. 10 వేల వరకు పెరిగిందని పేర్కొన్నారు. అలాగే ఆసరా పింఛన్‌ను రూ. 200 నుంచి రూ. 2 వేల వరకు, దివ్యాంగుల పింఛన్‌ను రూ. 500 నుంచి రూ. 4,016 వరకు పెంచినట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్ సరఫరా, సాగునీటి వసతుల విస్తరణతో సాగు భూమి పెరిగిందని ఉప్పల వెంకటేష్ వివరించారు. సాగునీటి సౌకర్యం 62 లక్షల ఎకరాల నుంచి 135 లక్షల ఎకరా లకు, సాగు విస్తీర్ణం 131 లక్షల ఎకరాల నుంచి 220 లక్షల ఎకరాలకు పెరిగిందని పేర్కొన్నారు. ధాన్యం ఉత్పత్తి కూడా 68 లక్షల టన్నుల నుంచి 272 లక్షల టన్నులకు పెరిగిందని తెలిపారు.వైద్య, విద్యా రంగాల్లోనూ గణనీయమైన మార్పు లు చోటుచేసుకున్నాయని అన్నారు. వైద్య విద్యలో ఎంబీబీఎస్ సీట్లు 850 నుంచి 3,915కు, వైద్య కళాశాలల సంఖ్య 5 నుంచి 33కు పెరిగిందని పేర్కొన్నారు. గురుకులాల సంఖ్య 298 నుంచి 1,022కు, నివాస జూనియర్ కళాశాలలు 146 నుంచి 737కు పెరిగాయని తెలిపారు. సమాచార సాంకేతిక రంగంలోనూ తెలంగాణ వేగంగా అభివృద్ధి సాధించిందని ఉప్పల వెంకటేష్ తెలిపారు.

సంగారెడ్డి జిల్లా స్పోరోస్ నూతన కమిటీ ఏర్పాటు

రెండోసారి జిల్లా అధ్యక్షుడిగా జీజీపేట్ కె. రాజు స్పోరో అడ్వకేట్

అంబేద్కర్ భవన్‌లో ఘనంగా జిల్లా కమిటీ సమావేశం

అక్షరం.. ఆరోగ్యం.. ఆర్థికం.. స్పోరోస్ ప్రధాన లక్ష్యం





సంగారెడ్డి ప్రతినిధి,(సింగిడి): సంగారెడ్డి జిల్లాలో స్పోరోస్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. సంగారెడ్డిలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన జిల్లా స్పోరోస్ సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు. స్పోరోస్ వ్యవస్థాపకులు, మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నూతన కమిటీల ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్పోరోస్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, మైపాల్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు.జిల్లా అధ్యక్షుడిగా బీబీపేట్ కె. రాజు స్పోరో అడ్వకేట్ను రెండోసారి ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా కమ్మరి కత్తి అనిత, ఎర్రోళ్ల అరుణ్, జనార్ధన్, జనరల్ సెక్రెటరీగా పల్లవి, కోశాధికారిగా గాయని తుకారాంను నియమించారు.జాయింట్ సెక్రెటరీ లుగా బేగరి సురేష్, గారంపల్లి లక్ష్మణ్, పోతురాజు శిరీష గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా కైతలాపురం రాములు, బి. శేఖర్, ప్రసాద్లను ఎంపిక చేశారు.ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా లేగల రాములు, రవి, బిలాల్‌పూర్ కె. సంపత్, ప్రేరణ ఇన్‌చార్జిగా మంగులూరి వినోద్, స్పోక్స్‌పర్సన్‌గా గుంతపల్లి మల్లేష్ గౌడ్, మీడియా కన్వీనర్‌గా పల్లటి శ్యామ్ ప్రసాద్లను నియమించారు.
అక్షరం.. ఆరోగ్యం.. ఆర్థికం.. స్పోరోస్ లక్ష్యం
ఈ సందర్భంగా రాష్ట్ర స్పోరోస్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, మైపాల్ మాట్లాడుతూ.. అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం అనే 3 ప్రధాన లక్ష్యాలతో స్పోరోస్ సంస్థ ముందుకు సాగుతోందని తెలిపారు. విద్యతో విజ్ఞానం, ఆరోగ్యంతో శక్తి, ఆర్థిక స్వావలంబనతో గౌరవప్రదమైన జీవనం సాధించాలనే లక్ష్యంతో సంస్థ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు.
ప్రతి స్పోరో ఈ లక్ష్యాలను ఆచరణలో పెట్టి వ్యక్తిగతంగా ఎదగడంతో పాటు సమాజ అభ్యున్నతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ సభ్యులంతా సమన్వయంతో పనిచేస్తూ సంస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన పదవికి న్యాయం చేస్తూ, సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సమాజంలో విద్య, ఆరోగ్యం, ఆర్థిక స్వావలంబనపై మరింత అవగాహన కల్పించేలా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు.
స్పోరోస్ ఆశయాల సాధనకు కృషి చేస్తా: బీబీపేట్ రాజు
సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా తనపై నమ్మకంతో రెండోసారి అవకాశం కల్పించిన స్పోరోస్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, రాష్ట్ర స్పోరోస్ కమిటీ సభ్యులు, జిల్లా స్పోరోస్ సభ్యులందరికీ బీబీపేట్ కె. రాజు స్పోరో అడ్వకేట్ కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా స్పోరోస్ సభ్యులను సమన్వయం చేసుకుంటూ సంస్థ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. స్పోరోస్ సంస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరి సహకారం తీసుకుంటూ ముందుకు సాగుతానని, అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం అనే లక్ష్యాలను ప్రజల్లో మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని బీబీపేట్ కె. రాజు తెలిపారు.

బెజ్జనమైన స్వామి కుటుంబానికి అండగా ఉంటాం

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పంది రాజు





తొగుట (సింగిడి):మండలంలోని వెంకట్రావు పేట గ్రామానికి చెందిన బెజ్జనమైన స్వామి నిన్న అనారోగ్యం తో మృతి చెందిన కారణంగా వారి కుటుంబాన్ని తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది రాజు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి,ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.స్వామి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న పంది రాజు, బాధిత కుటుంబానికి రూ. 3,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామి కుటుంబానికి గతంలోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగా, ఇటీవలే ఇల్లు పూర్తయిందని తెలిపారు. అయితే, ఎంతో ఆశగా ఎదురుచూసిన ఆ ఇంట్లో స్వామి ఒక్కరోజు కూడా నివసించలేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టకాలంలో ఉన్న బెజ్జనమైన స్వామి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పంది రాజు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బండారు రమేష్ గౌడ్, అత్మకమిటీ డైరెక్టర్ మిద్దె సంతోష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహమ్మద్ షఫీ, యూత్ అధ్యక్షులు కల్లెపు నరేష్,సీనియర్ నాయకులు బెజ్జనమైన రాములు, బెజ్జనమైన అనిల్, మిద్దె స్వామి, జంగపల్లి స్వామి, కల్లెపు భాస్కర్, లింగంపేట శివలింగం, ఏంగలి సత్తయ్య , వడ్డే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే తొలగించాలి

-ఓటరు జాబితా సవరణపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలి

-దుద్యాలలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన



కొడంగల్, (సింగిడి): : ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుస్స చంద్రయ్య డిమాండ్ చేశారు. బుధవారం దుద్యాల మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుస్స చంద్రయ్య మాట్లా డుతూ.. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియకు సంబంధించి వస్తున్న ఆరోపణలు, అభ్యంతరాలపై ఎన్నికల సంఘం సమగ్రంగా స్పందించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని బుస్స చంద్రయ్య అన్నారు. ఓటరు జాబితాల సవరణలో అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ వస్తున్న ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలపై వాస్తవాలను ప్రజలకు వెల్లడించి, ఓటరు జాబితాల రూపకల్పనలో పూర్తి పారదర్శకత పాటించాలని కోరారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా, అనర్హుల పేర్లు చేరకుండా ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై ప్రజల్లో వ్యక్తమవుతున్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఓటరు జాబితాల సవరణకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, ఆరోపణల్లో వాస్తవాలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం కలిగించేలా ఎన్నికల సంఘం వ్యవహరించాలని అన్నారు. ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే తొలగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం సీపీఎం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రమేష్, మహేష్, అంజలయ్య, ప్రవీణ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

క్షణికావేశం.. జీవితాంతం కన్నీళ్లు

ఒక్క క్షణం తీసుకున్న నిర్ణయం.. చిన్నారులకు శాశ్వత అనాథత్వం

తల్లి లేని బిడ్డలు.. తండ్రి లేని పిల్లలు.. దిక్కులేని కుటుంబాలు

సమస్యకు ఆత్మహత్య పరిష్కారం కాదు

మీ చిరునవ్వే మీ పిల్లలకు ప్రపంచం..

దానిని దూరం చేయకండి



హుజూర్‌నగర్ (సింగిడి): క్షణికావేశంలో తీసు కునే ఒక్క నిర్ణయం ఒక మనిషి జీవితాన్నే కాదు ఆ కుటుంబం మొత్తాన్ని చీకటిలోకి నెట్టేస్తోంది. ముఖ్యంగా చిన్నపిల్లలు ఉన్న కుటుం బాల్లో తల్లి లేదా తండ్రి ఆత్మహత్యకు పాల్పడితే ఆ చిన్నారుల జీవితా ల్లో తీరని శూన్యం ఏర్పడుతోంది. ఇటీవలి కాలంలో రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల్లో చోటుచేసుకుంటున్న విషాద ఘటనలు సమా జాన్ని కలచివేస్తున్నాయి.ఎక్కడో ఒకచోట చిన్నారులకు తల్లి దూర మవుతోంది. మరోచోట తండ్రి లేకుండా పిల్లలు మిగులు తున్నారు. ఇంకొన్ని ఘటనల్లో తల్లిదండ్రులు ఇద్దరినీ కోల్పోయి చిన్నారులు అనాథలుగా మారుతున్నారు. నిన్నటి వరకు తమను అక్కున చేర్చుకున్న తల్లిదండ్రులు ఒక్కసారిగా లేకపోవడంతో ఆ పిల్లల పరిస్థితి వర్ణనాతీతంగా మారుతోంది.
ఆవేశంలో తీసుకున్న నిర్ణయం.. పిల్లలకు జీవితాంతం శిక్ష
కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధ, వ్యక్తిగత సమస్యలు, దాంపత్య విభేదాలు, అవమాన భావన వంటి అనేక కారణాలతో కొందరు తీవ్ర ఆవేదనకు గురవుతుంటారు. ఆ సమయంలో సమస్య నుంచి బయటపడే మార్గం కనిపించక క్షణికావేశంలో ప్రాణాలు తీసుకోవాలనే ఆలోచనకు లోనవుతారు. కానీ ఆ ఒక్క నిర్ణయం తర్వాత సమస్యలు పరిష్కారం కావు. బదులుగా వెనుక ఉన్న కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా పిల్లలకు జీవితాంతం బాధను మిగులుస్తుంది. తల్లి ఒడిని కోల్పోయిన చిన్నారి తండ్రి చేయూతను కోల్పోయిన బిడ్డ తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయిన పిల్లల పరిస్థితిని ఊహించడం కూడా కష్టమే.
పిల్లల భవిష్యత్తు ఎవరి బాధ్యత..?
చిన్నారులకు తల్లిదండ్రులే మొదటి ప్రపంచం. వారి ప్రేమ, భరోసా, సంరక్షణ లేకుండా పెరగాల్సిన పరిస్థితి వస్తే వారి చదువు, మానసిక స్థైర్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఒక కుటుంబంలో చోటుచేసుకున్న విషాదం మరో తరం జీవితాన్ని కూడా ప్రభావితం చేసే ప్రమాదం ఉంది.అందుకే ఎంతటి సమస్య ఎదురైనా ఆ క్షణంలోనే అంతిమ నిర్ణయం తీసుకోకుండా కొంత సమయం తీసుకోవాలి. మనసులోని బాధను కుటుంబ సభ్యులతో, స్నేహితులతో, నమ్మకమైన వ్యక్తులతో పంచుకోవాలి. అవసరమైతే వైద్యులు, మానసిక ఆరోగ్య నిపుణుల సహాయం తీసుకోవాలి.
ఏ సమస్య ఐన పరిష్కారం ఉంది.. జీవితానికి ప్రత్యామ్నాయం లేదు
జీవితంలో సమస్యలు శాశ్వతం కావు. పరిస్థితులు మారుతాయి. కష్టాలు తొలగుతాయి.ఆర్థిక ఇబ్బందులకు మార్గాలు దొరుకుతాయి. కుటుంబ సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయి. కానీ ప్రాణం పోయిన తర్వాత తిరిగి తీసుకురావడం మాత్రం సాధ్యం కాదు.
ప్రభుత్వం నిర్వహిస్తున్న టెలిమానస్ ద్వారా మానసిక ఆరోగ్య సహాయం 24 గంటలు అందుబాటులో ఉంది. 14416 లేదా 1800-89-14416కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చు.

వైతులకు అన్యాయం జరగకూడదు.. న్యాయం చేస్తూ మల్లమ్మకుంట ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తాం

గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యం

15 మంది రైతులు 69 ఎకరాల కన్సెంట్ అవార్డు పత్రాలపై సంతకాలు

ఎకరాకు రూ.16.50 లక్షల భూమి విలువకు అంగీకారం: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల బ్యూరో, (సింగిడి): మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణలో రైతు లకు ఎలాంటి అన్యాయం జరగకుండా, వారి ప్రయోజ నాలను కాపాడుతూ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.మల్లమ్మకుంట రిజర్వాయర్ భూసేకరణపై తనగల గ్రామ రైతులతో జిల్లా స్థాయి భూసేకరణ సంప్రదింపులు చర్చల సమావేశం (District Level Consultation & Negotiation Meeting on Land Acquisition) బుధవారం కాన్ఫరెన్స్ హాలులో సమావేశము నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ మల్లమ్మకుంట రిజర్వాయర్ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో చేపడుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రైతులకు అన్యాయం జరగకూడదని, రైతుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టమైన దిశానిర్దేశం చేసిందన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రాజెక్టు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని భూసే కరణ, సాగునీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు.భూసేకరణలో జనరల్ అవార్డు, కన్సెంట్ అవార్డు అంశాలపై రైతులతో పలుమార్లు సంప్రదింపులు, చర్చలు నిర్వహించి నట్లు తెలిపారు. రైతుల అభిప్రాయాలను ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, రైతులకు మెరుగైన పరిహారం అందేలా కన్సెంట్ అవార్డు ద్వారా భూసేకరణకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులతో పలుమార్లు చర్చించిన అన

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం

సింగిడి

రోడ్ల విస్తరణకు మోక్షం ఎప్పుడో?

-పెండింగ్‌లోనే రోడ్ల విస్తరణ పనులు..
-ప్రమాదాలకు నిలయంగా మారిన ప్రధాన రహదారులు
-రోడ్ల విస్తరణ బాధితులకు న్యాయం జరిగిందా?
-అధికారుల నిర్లక్ష్యంతోనే పనులకు బ్రేక్..
ప్రజల ఇబ్బందులు పట్టించుకునేదెప్పుడు?

వనపర్తి ప్రతినిధి, (సింగిడి): వనపర్తి పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా మిగిలిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. పట్టణఅభి వృద్ధి, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, ప్రమాదాల నివారణ లక్ష్యంగాచేపట్టిన రోడ్డు విస్తరణ పనులు పూర్తికాకపోవడంతో ప్రధాన రహదారులపైపరిస్థితి గందరగోళంగా మారుతోంది.

-పెండింగ్‌లోనే పనులు..
వనపర్తి పట్టణంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి సింగిరెడ్డినిరంజన్ రెడ్డి రోడ్ల విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధానంగావనపర్తి నుండి ఘనపూర్ వైపు వెళ్లే రోడ్డు, గోపాల్ పేట పైపు వెళ్లేరోడ్డు, పానగల్ వైపు వెళ్లే రోడ్డు, కొత్తకోట వైపు వెళ్లే రోడ్డు,పెబ్బేరు వైపు వెళ్లే రోడ్డు విస్తరణ పనులు 80 శాతం అప్పట్లో పూర్తిఅ-య్యాయి. శాసనసభ ఎన్నికలు రావడం ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలవడం,ప్రభుత్వం మారడంతో మిగిలిపోయిన రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయి.కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలిచి దాదాపు మూడు సంవత్సరాలు అవుతున్న మిగిలిపోయినరోడ్డు విస్తరణ పనులు మాత్రం ముందుకు సాగడం లేదని విమర్శలు వస్తున్నాయి.ఏళ్ల తరబడి ఉన్న సమస్యను గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రజల సౌకర్యార్థం సాహసం చేసి రోడ్డు విస్తరణబాధితులను ఒప్పించి పనులు చేయించారు. కానీ మిగతా పనులు కొనసాగించడంలో మున్సిపల్ అధికారులు విఫలం చెందారనే ఆరోపణలు వస్తున్నాయి. పెబ్బేరు కువెళ్లే రోడ్డులో కొంత పని జరుగుతున్న మిగతా ప్రాంతాల రోడ్ల విషయంలోపరిష్కారం దిశగా అధికా రులు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలువినిపిస్తున్నాయి.



-బాధితులకు న్యాయం జరిగిందా?
రోడ్డు విస్తరణలో భూములు, ఇళ్లు, వ్యాపార సముదాయాలు ప్రభావితమైన వారిసమస్యలు పూర్తిగా పరిష్కరించారా? నష్టపరిహారం, ఇతర న్యాయపరమైన అంశాలపైస్పష్టత ఏమిటన్నది ప్రజల్లో ప్రశ్నగా మారింది. బాధితుల సమస్యల నుపరిష్కరించనందుకు విస్తరణ పనులు ముం దుకు సాగడం లేదా అనే సందేహాలువ్యక్తమవుతు న్నాయి. ఈ విషయాల్లో మున్సిపల్ అధికారులు, పాలకవర్గం ముందుకు వచ్చి విస్తరణ బాధితులను ఒప్పించి మిగిలిపోయిన రోడ్డు విస్తరణ పనులనుచేపట్టవలసిన అవసరం ఉంది. కానీ మున్సిపల్ అధికారులు పట్టి పట్టనట్లువ్యవహరించడంతో పట్టణంలో రోడ్ల విస్తరణ పనులు కుంటుపడ్డాయి. రోడ్ల విస్తరణపూర్త యితే ప్రమాదాల నివారణతో పాటు పట్టణం అభివృద్ధి, ప్రజలకు సౌకర్యంఏర్పడుతుంది.

-ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా?
అసంపూర్తిగా ఉన్న రహదారి ప్రాంతాల్లో వాహనదారులు, పాదచారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పరిస్థితులు, ట్రాఫిక్ రద్దీ,నిర్మాణ పనుల అవశేషాలు వంటి కారణాలతో ప్రమాదాల ముప్పు పెరుగుతోందనిస్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు చోటుచేసుకుం టున్నాశాశ్వత పరిష్కారం కోసం మున్సిపల్ అధికారులు, పాలక పక్షం చర్యలు ఎందుకుతీసుకోవడం లేదని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో 80 శాతం పనులుపూర్తి చేస్తే మిగిలిపోయిన 20 శాతం పనులు ఎందుకు చేయడం లేదని పలువురుప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనేమిగిలిపోయిన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారువివరణ: వనపర్తి పట్టణంలో అసంపూర్తిగా ఉన్న రోడ్ల విస్తరణ పనుల గురించివివరణ కోసం మునిసిపల్ కమిషనర్ నిరంజన్ కు ఫోన్ చేయగా ఆయన ఫోన్ లిఫ్ట్‌చేయలేదు. గతంలో కూడా పట్టణంలో ఉన్న సమస్యలపై వివరణ కోసం ఎన్నోసార్లు కమిషనర్ కు ఫోన్ చేస్తే ఎత్తలేదు. జర్నలిస్టులు ఫోన్ చేస్తే స్పందించనికమిషనర్ మామూలు ప్రజలకు ఏం స్పందిస్తారని విమర్శలు వస్తున్నాయి

ఫార్మర్ రిజిస్ట్రీకి నేడే చివరి గడువు



కోదేరు (సింగిడి): కోదేరు మండలంలోని జనుంపల్లి నాగులపల్లి నాగులపల్లి తండా రైతులకు బుధవారం నాడు వ్యవసాయ విస్తరణ అధికారి నవ్యభారతి ఫార్మర్ ఐడి పై రైతులకు అవగాహన కల్పించారు కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ పథకాలు, ఎరువుల బుకింగ్, పంటల నమోదు, కొనుగోళ్లు, యాంత్రీకరణ సేవలకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరని తెలిపా రు. రైతులందరూ వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు. ఫార్మర్ ఐడి చేయించుకొని రైతులకు ఎరువులు గాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షేమ పథకాలు రైతులకు అందవని రైతుబంధు పీఎం కిసాన్ వంటి పథకాలు వర్తించమని ఆమె సూచించారు

నైపుణ్యాలు కలిగిన జాపా మేడ్‌లకు నగరాల్లో మంచి ఉపాధి అవకాశాలు








కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి

వనపర్తి ప్రతినిధి, (సింగిడి):నైపుణ్యాలను పెంపొందించుకొని జపా మేడ్ లుగా శిక్షణ పొందిన మహిళలకుప్రస్తుత పరిస్థితుల్లో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. బుధవారం వనపర్తిలోని గ్రామీణ స్వయం ఉపాధిశిక్షణ సంస్థ (ఆర్‌సేటీ) ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహిస్తున్న జపా మేడ్‌కోర్సు శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక మహిళకి బిడ్డపుట్టిన తర్వాత మొదటి నలభై రోజుల కాలాన్ని జపా కాలంగా పిలుస్తార ని తెలిపారు. ఈ సమయంలో తల్లి, శిశువుల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ అవసరమని,అలా వారి సంరక్షణ చూసు కునే కేర్ టేకర్లను జపా మేడ్ లు అని పిలుస్తారని తెలిపారు.ప్రస్తుతం నైపుణ్యాలు కలిగిన జపా మేడ్‌లకు మార్కెట్లో మంచిడిమాండ్ ఉందని, ముఖ్యంగా పెద్ద నగరాల్లో వారికి విస్తృతమైన ఉద్యోగ, ఉపాధిఅవకాశా లు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత కాలంలో భార్యాభర్తలుఇద్దరూ ఉద్యోగాలు చేసే కుటుంబాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో తల్లి, శిశుసంరక్షణ కోసం అనుభవం కలిగిన కేర్‌టేకర్ల సేవలకు మంచి డిమాండ్ ఏర్పడిందనిపేర్కొన్నారు.ప్రస్తుత కాలంలో అనేక పనులను ఏ ఐ, రోబోల ద్వారా నిర్వహిస్తున్న ప్పటికీ తల్లి, శిశువుల సంరక్షణ వంటి సేవలను ఏ టెక్నాలజీరీప్లేస్ చేయడం సాధ్యం కాదని, అందువల్ల ఈ రంగానికి ఎప్పటికీ డిమాండ్‌ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జపా మేడ్ వృత్తి ఒక ముఖ్యమైన ఉపాధి అవకాశంగా మారుతోందని పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఆర్‌సేటీ ఆధ్వర్యంలోఆసక్తి ఉన్న మహిళలకు జపా మేడ్ కోర్సుపై శిక్షణ అందించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. ఇరవై రోజుల పాటు నిర్వహించే శిక్షణలో అభ్యర్థులుపూర్తి స్థాయిలో శిక్షణ పొంది అవసరమైన నైపుణ్యాలను నేర్చుకోవాలని సూచించారు. ఈ వృత్తిలో రాణించాలంటే సేవాభావం, ఆసక్తి, ఓర్పుతో పాటుఅవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళలు శిక్షణను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను పొందాలని కలెక్టర్‌సూచిం చారు.శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న అనంతరం నగరాల్లో పలుసంస్థల్లో ఉద్యోగాల కల్పన కోసం జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయం ద్వారా చర్యలు చేపట్టే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోడీఆర్డీవో రామ మహేశ్వర్ రెడ్డి, ఎల్‌డీఎం శివకుమార్, ఆర్‌సేటీ డైరెక్టర్‌అనిల్ కుమార్, ఏపీఎం సరోజ, నర్సింగ్ కళాశాల ప్యాకల్టీ తదితరులుపాల్గొన్నారు

శానాయిపల్లి ప్రధాన రహదారి ప్రక్కన ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



రేవల్లి, (సింగిడి):వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని శానాయిపల్లి గ్రామం నుంచి నాగర్‌కర్నూల్‌కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ భూమిలోకి కూరుకు పోయి ప్రమాదకరంగా మారింది. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు, చెట్లు పెరిగిపోవడంతో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.
మూగజీవాలకు ప్రమాదం
మేత కోసం వచ్చే పశువులు ట్రాన్స్‌ఫార్మర్ సమీపానికి వెళు ండటంతో విద్యుత్ ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షితంగా ఏర్పాటు చేసి, పరిసరాల్లోని పిచ్చి మొక్కలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పట్టభద్రుల ఓటర్ల జాబితా, సర్ ప్రక్రియపై సమీక్ష

పెండింగ్ ప్రక్రియలను గడువులోగా పూర్తి చేయాలి.: ఆర్డీఓ పార్థసింహారెడ్డి

చేవెళ్ల, (సింగిడి): చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కొనసా గుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై చేవెళ్ల ఆర్డీఓ,పార్థ సిం హారెడ్డి ఈఆర్ఓ ఆధ్వర్యంలో వివిధ రాజ కీయ పార్టీల ప్రతినిధులతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండ లాల వారీగా సర్ పురోగతి, నోటీ సుల జారీ, హియరింగ్స్, ఓటర్ల వివరాల ధృవీక రణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహిం చారు.నియోజకవర్గ పరిధిలోని 298 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 2,18,274మంది ఓటర్ల వివరాలను పరిశీలించి నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 58,523 నోటీసులు జనరే ట్ కాగా, 57,166నోటీసులు డెలివరీ చేసినట్లు వెల్లడిం చారు. అలాగే 43,886 హియరింగ్స్ పూర్తికాగా,14,636 హియరింగ్స్‌పెం డింగ్‌లో ఉన్నట్లు సమావేశంలో వివరించారు.
పెండింగ్ ప్రక్రియలను వేగవంతం చేయాలి
మండలాల వారీగా పురోగతిని పరిశీలిం చిన ఆర్డీఓ, పెండింగ్‌లో ఉన్న హియరింగ్ నోటీసులు, ఆన్‌లైన్ హియరింగ్స్‌ను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు. కొత్తగా వచ్చిన ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖా స్తులను లాగిన్‌లో పరిశీలించి,సంబంధిత బిఎల్ఓ లాగిన్‌లకుకేటాయించి తదుపరి ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి బిఎల్ఓ సూపర్‌వైజర్ తమ పరిధిలో ప్రతి 30ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించా లని ఆదేశించారు. ఓటర్ల వివరాలు, సం బంధిత రికార్డులు, పెండింగ్ అంశాలను పరిశీలించి అవసరమైన వివరాలను బి ఎల్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు.
గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుపై అవగాహన
సమావేశంలో గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓటర్ల జాబితా డీ-నోవో తయారీ ప్రక్రి యపై కూడా రాజకీయ పార్టీల ప్రతినిధు లకు అధికారులు అవగాహన కల్పించా రు. అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు ఓటరుగా నమోదు చేసుకునే విధానం, దరఖాస్తు ప్రక్రియ, అవసరమైన ధ్రువపత్రాలు, నిర్ణీత గడువులపై వివరించారు. గ్రాడ్యు యేట్ నియోజకవర్గంలో నమోదుకు అ-



ర్హతకు సంబంధించిన నిబంధనలు ఎన్ని కల సంఘం మార్గదర్శకాల ప్రకారం అమలవుతాయి.

సీఈఓ తెలంగాణ +1
అర్హులైన గ్రాడ్యుయేట్లు తమ ఓటు హక్కు ను నమోదు చేసుకునేలా రాజకీయ పార్టీ లు తమ ప్రతినిధుల ద్వారా ప్రజల్లో విస్తృ తంగా అవగాహన కల్పించాలని అధికారు లు కోరారు. ఇందుకోసం అన్ని గ్రామపం చాయతీలు, వార్డుల్లో టాంటాం ద్వారా ప్రచారం నిర్వహించి గ్రాడ్యుయేట్ ఓటర్ల లో చైతన్యం కల్పించాలని ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుకు చివరి తేదీ నవంబర్ 5,2026గా అధికారులు తెలిపారు.సర్ ప్రక్రియతో పాటు గ్రాడ్యు యేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను పారద ర్శకంగా, నిబంధనల ప్రకారం, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు సహక రించాలని ఆర్డీఓ, ఈఆర్ఓ కోరారు. ఎన్నికల సంఘం ఓటర్ల సేవల పోర్టల్‌లో సర్ -2026కు సంబంధించిన ఓటర్ల శోధన, నోటీసులకు పత్రాల సమర్పణ, దరఖాస్తుల ట్రాకింగ్ వంటి సేవలు అం దుబాటులో ఉన్నాయి.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణయ్య వివిధ పార్టీల నాయ కులు, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు..

మున్సిపల్ సమావేశంలో జర్నలిస్టులకు అవమానం!

బయటికి వెళ్లాలని కమిషనర్ ఆదేశం.. పిలిచి అవమానించారని జర్నలిస్టుల ఆగ్రహం



వనపర్తి ప్రతినిధి, (సింగిడి): ప్రజా సమస్యలపై చర్చించాల్సిన మున్సిపల్ సమావేశానికి వెళ్లిన జర్నలిస్టులకు అవమానకర పరిస్థితిఎదురైంది. బుధవారం వనపర్తి మున్సిపల్ సమావేశం జరిగింది. మున్సిపల్‌సమావేశం జరుగుతుందని ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియాకు మంగళవారం మున్సిపల్‌వాట్స్‌అప్ గ్రూపులో పెట్టారు. దీంతో ఈ సమావేశం కవర్ చేసేందుకుజర్నలిస్టులు వెళ్లారు. ప్రారంభానికి ముందు మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌మైకు తీసుకొని సమావేశంలో ఉన్న జర్నలిస్టులు బయటకు వెళ్లాలని, మీకు అనుమతిలేదని కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది ముందే ఆదేశించారు. దీంతోజర్నలిస్టులు కమిషనర్ దగ్గరికి వెళ్లి మమ్మల్ని సమావేశానికి పిలిచిఅనంతరం బయటకు వెళ్లాలని ఆదేశించడం అవమానించినట్లేనని జర్నలిస్టులు తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు సమావేశాలకుఅనుమతి లేదని, మిమ్మల్నిరమ్మని చెప్పలేదని,సమావేశం ఉంటుంది అని మాత్రమేగుర్తు చేసేందుకు గ్రూపులో పెట్టామని చెప్పుకొచ్చారు. సమావేశం అనంతరంమీడియా సమావేశం పెట్టి జరిగిన విషయాలు మీకు వివరిస్తామని కమిషనర్‌చెప్పారు. మున్సిపల్ పరిధిలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులు, అధికారులపనితీరుపై ప్రజలకు సమాచారం అందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోంది.అలాంటి జర్నలిస్టులను సమావేశానికి ఆహ్వానించి ప్రారంభించే ముందు బయటకువెళ్లాలని ఆదేశించడం పట్ల పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి.
-పిలిచి అవమానించడమెందుకు?
సమావేశానికి రావాలని పిలిచి అక్కడికి వచ్చిన తర్వాత బయటకు వెళ్లాలనిచెప్పడం ఎందుకంటూ జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు. సమావేశంలో మీడియాఉండకూడదనే నిబంధన ఉంటే ముందుగానే స్పష్టం చేయాల్సిందని, పిలిచి అవమానించేపరిస్థితి ఎందుకు కల్పించారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.
-ప్రజలకు సమాచారం అందే హక్కు సంగతేంటి?



మున్సిపల్ పాలనకు సంబంధించిన అంశాలు ప్రజలతో నేరుగా ముడిపడి ఉంటాయి.సమావేశాల్లో చర్చించే అంశాలు ప్రజలకు చేరాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలోమీడియాను దూరం చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల తీరుతోపారదర్శకతపై అనుమానాలు కలుగుతున్నాయని జర్నలిస్టులు పేర్కొన్నారు.
-అధికారుల తీరుపై చర్చ..!
జర్నలిస్టులతో వ్యవహరించే విధానంపై మున్సిపల్ అధికారులు స్పష్టత ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. మీడియా ప్రతినిధులను గౌరవంగా ఆహ్వానించి సమావేశనిబంధనలను ముందుగానే తెలియజేయాల్సింది పోయి సమావేశం ప్రారంభం కాకముందేబయటకు వెళ్లాలని ఆదేశించడం సరైన పద్ధతేనా అని పలువురు విమర్శలుగుప్పిస్తున్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా పుట్ట శ్రీనివాస్ గౌడ్



నిజామాబాద్ ప్రతినిధి,(సింగిడి): భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా పుట్ట శ్రీనివాస్ గౌడ్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలానికి చెందిన పుట్ట శ్రీనివాస్ గౌడ్ బీజేపీలో సీనియర్ నాయకులుగా ఉన్నారు. గతంలో వివిధ పదవులు నిర్వహించిన శ్రీనివాస్ గౌడ్ కు ఓబీసీ మోర్చాలో ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల ఆయన పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారికి, ఎంపీ అర్వింద్ ధర్మపురికి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వేణుగో పాల్ కు, బోధన్ నియోజకవర్గ నాయకులు వడ్డి మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ లకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రసవ సమయంలో యువతి మృతి



శ్రీరంగాపూర్,(సింగిడి): శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన కరెంటు రామకృష్ణ కుమార్తె మల్లిక అలియాస్ భవ్య (24)ప్రసవ సమయంలో మృతి చెందడంతో విషాదం నెలకొంది. మంగళవారం మధ్యాహ్నం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవం అనంతరం తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే భవ్య మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. భవ్య మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.

బిజెపిలో భారీ చేరికలు



అల్వాల్, (సింగిడి): అల్వాల్ సర్కిల్ తుర్కపల్లి డివిజన్ నుండి బిజెపిలో భారీ చేరికలుతుర్కపల్లి డివిజన్ అధ్యక్షులుమంద విజయ్ ఆధ్వర్యంలో భారీ చేరికలు.ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ వారికి కండువా కప్పి నూతన సభ్యులను బీజేపీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్ర మం లో జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాణిక్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల రోజుల పాటు 30, 30(ఎ)
పోలీసు యాక్ట్ అమలు

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



సంగారెడ్డి బ్యూరో,(సింగిడి): శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 1వ తేదీ నుండి 31 వరకు నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్--1861 అమలులో ఉంటుందని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో తెలిపారు.కావున సం గారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజాప్రతిని ధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటిం గ్లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేపట్టకూడదని హెచ్చరిం చారు. ఇట్టి విషయంలో జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

అందించిన మాజీ సర్పంచ్ గణేష్ రావు



కల్వకుర్తి (సింగిడి): వంగూరు మండల కేంద్రానికి చెందిన సల్వాది గేల్వయ్య 70 అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వేనేపల్లి గణేష్ రావు, మాజీ సర్పంచ్ అక్కి లావణ్య ఎల్లగౌడ్, గ్రామ ఉపసర్పంచ్ బండపల్లి భాస్కర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గేల్వయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ. 10,000 ఆర్థికసహాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుం బానికి అండగా నిలిచేందుకు తమ వంతు సహకారం అందించినట్లు తెలిపారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన నాయకులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కూడా బాధిత కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు బండపల్లి జంగయ్య, వార్డు సభ్యులు సుమన్, అక్కిమురళీ, నారమోని జంగయ్య, బండపల్లి శివకుమార్, లట్టుపల్లి మురళి, సామాజిక మాధ్యమాల ఇన్‌చార్జ్ ఎల్లికంటి మురళి, బాషమోని కృష్ణ, అయినాల రమేష్, జంపుల మధు, లక్ష్మణ్, రమేష్, బండపల్లి శ్రీశైలం, బుచ్చిరాములు, భాషమోని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమైన నేత సోలిపేట

అక్టోబర్ 2... సోలిపేట రామలింగారెడ్డి జయంతి

తెలంగాణ ఉద్యమంతో మమేకమైన చిత్తశుద్ధి గల నాయకుడు సోలిపేట రామలింగారెడ్డి. నిత్యం ప్రజల మధ్యనే మనుగడ సాగించిన నిరాడంబర నేతగా ప్రజల హృదయాల్లో రామలింగారెడ్డి చెరగని ముద్రవేసారు. సోలిపేటరామలింగారెడ్డి (అక్టోబరు 2, 1961 – ఆగస్టు 6, 2020)తెలంగాణ రాష్ట్రసమితికి చెందిన రాజకీయ నాయకులు, ప్రముఖ పాత్రికేయులు, జర్నలిస్టు సంఘ నేతగా సుపరిచితులు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తరపున 2004, 2008 (ఉపఎన్నిక)లలో దొమ్మాట శాసనసభ నియోజకవర్గం నుండి 2014, 2018 ఎన్నికల్లో దుబ్బాక శాసనసభ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1962 అక్టోబర్ 2 న సిద్దిపేట జిల్లాదుబ్బాక మండలంలోని చిట్టాపూర్ లోని సామాన్యరైతు కుటుంబంలో జన్మించిన రామలింగారెడ్డి విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాల వైపు ఆకర్షితులయ్యారు. ప్రజల హక్కులను కాపాడడానికి పత్రికలు ఉపయోగపడతాయనే విశ్వాసంతో జర్నలిస్టు వృత్తిని ఎంచు కున్నారు. వామపక్ష భావాలతో ప్రేరితు లైన రామలింగారెడ్డి మెదక్ జిల్లాలో ఎగిసి పడిన ఉద్యమాలకు బాసటగా నిలిచారు. జర్నలిస్టు సంఘం నాయకుడిగా కూడా రామలింగారెడ్డికి ప్రత్యేక స్థానం పొందారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రామలింగారెడ్డి రాజీలేని పోరాటాలు చేశారు.తను నమ్మిన ఆదర్శాలను ఆచరణలో పెట్టిన అభ్యుదయవాది సోలిపేట. వరకట్నం, తదితర ఆడంబరాల ప్రసక్తి లేకుండా సభావివాహం చేసుకున్నారు.ప్రజాకవి కాళోజితో పాటు, ఆనాటి సిద్దిపేట శాసనసభ్యులైన నేటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ సమక్షంలో చేతుల వివాహం జరిగింది. ఆదర్శాన్ని తనవరకే పరిమితం చేయకుండా తన పిల్లలకు కూడా అదే పద్ధతిలో వివాహాలు జరిపించిన ఆచరణశీలి సోలిపేట.పాఠశాల స్థాయిలోనే ఉద్యమాలపై ప్రేమ పెంచుకున్న రామలింగారెడ్డి, ఇంటర్ తరువాత అర్.ఎస్.యు. (రాడికల్ స్టూడెంట్స్ యూనియన్) జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. ప్రజా సమస్యల్లో పాలుపంచుకుంటూ వస్తున్నక్రమంలో పోలీసుల నుంచి కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర య్యాయి. 1991లో టాడా కేసు పెట్టారు. విప్లవ సాహిత్యంతో పాటు బాంబులు దొరికాయని, నక్సలైట్ గా పనిచేస్తున్నారని కేసు పెట్టి నిర్బంధంలో ఉంచి చిత్రహింసలకు గురి చేశారు. నాలుగు రోజులకు సెంట్రల్ జైల్ కు తరలించారు. ఈక్రమంలోనే దేశ, రాష్ట్రంలో జర్నలిస్టులు, ప్రజా సంఘాలు ఉద్యమాలు చేపట్టాయి. లండన్ లో కూడా ఉద్యమాలు జరిగాయి. కేంద్ర మానవ హక్కుల కమిషనర్ రంగరాజన్ జోక్యంతో కోర్టు విచారణలో పోలీసులు తప్పుడు కేసు పెట్టారని తేలడంతో నిర్దోషిగా బయటకు వచ్చారు. 1983 తరువాత ఉదయం దినపత్రికలో రిపోర్టర్ గా చేరాడు. వార్త రిపోర్టర్ గా కొనసాగుతూ ఎపియుడబ్ల్యుజె (జర్నలిస్టు యూనియన్) జిల్ల

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం

సింగిడి

పాత మంచిర్యాల ఆధ్యాత్మిక క్షేత్రానికి కొత్త శోభ!

భక్తి.. అభివృద్ధి.. పర్యావరణం!

మంచిర్యాల, (సింగిడి): పాత మంచిర్యాల ప్రాంతానికి ఆధ్యాత్మిక కేంద్రంగా, తరతరాలుగా భక్తుల విశ్వా సానికి ప్రతీకగా నిలుస్తున్న శ్రీ రామాలయం--శివాలయం -భక్త ఆంజనేయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో మరో అభివృద్ధి అడుగు పడింది. భక్తులు, స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని దాదాపు రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సా గర్‌రావు శంకుస్థాపన చేశారు. దేవస్థాన ప్రాంగణంలో జరిగే ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు ఈ భవనం ఉపయోగ పడనుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు మాట్లాడుతూ.. పవిత్రమైన రామా లయం ప్రాంగణంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలి పారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. పాత మంచిర్యాల వంటి జనసాంద్రత కలిగిన ప్రాంతాల్లో సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు అనువైన వసతుల అవసరం ఉందని, కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయితే స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని



నాయకులు, ప్రజలు పేర్కొన్నారు.

మట్టి వినాయకులతో పర్యావరణ సందేశం...

వినాయక చవితి వేడుకల నేపథ్యంలో కుమ్మరి సంఘం ఆధ్వ ర్యంలో తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలను ఎమ్మెల్యే భక్తులకు పంపిణీ చేశారు. సంప్రదాయాన్ని కాపాడుతూనే పర్యావరణ పరిరక్షణకు దోహదపడే మట్టి విగ్రహాలను ప్రోత్సహించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారయ్యే విగ్రహాల వల్ల నిమజ్జనం సమయంలో జలవనరులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉండటంతో.. మట్టి వినాయకుల వినియోగంపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో దేవస్థాన ప్రాంగణంలో మట్టి విగ్రహాల పంపిణీ చేపట్టడం ద్వారా భక్తి, సంప్రదాయంతో పాటు పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం జరిగింది.

అభివృద్ధి.. ఆధ్యాత్మికత.. పర్యావరణం

ఒకే వేదికపై కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన, మట్టి వినాయకుల పంపిణీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఒకవైపు ప్రజల సామాజిక అవసరాలకు మౌలిక వసతులు కల్పిస్తూనే.. మరోవైపు ఆధ్యాత్మికతకు పర్యావరణ పరిరక్షణను జోడించేలా కార్యక్రమం సాగింది. పాత మంచిర్యాల ప్రాంత అభివృద్ధిలో స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని చర్యలు చేపట్టాలని ప్రజలు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, స్థానిక కార్పొరేటర్ తూముల నరేష్, డివిజన్ నాయకులు, స్థానిక ప్రజలు ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావును శాలువాతో సన్మానించా రు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, మంచిర్యాల మార్కెట్ కమిటీ వైర్మన్ రామగిరి బానేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, కార్పొరేటర్లు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, మార్కెట్ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

యువ క్రీడాకారిణి అక్షిత యాదవ్‌కు ఎమ్మెల్యే భరోసా

చింతపల్లి (సింగిడి): మండలం లోని చాకలి శేరిపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన యువ క్రీడాకారిణి ఆకుల అక్షిత యాదవ్ అంతర్జాతీయ పారా త్రోబాల్ పోటీలకు ఎంపికైంది. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో అక్షిత యాదవ్ అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అక్షిత యాదవ్‌ను సన్మానించి అభినందించారు. నవంబర్ 19 నుంచి 23 వరకు శ్రీలంకలో జరగనున్న అంతర్జాతీయ పారా త్రోబాల్ పోటీల్లో ఆమె పాల్గొననుంది. నిరుపేద కుటుంబానికి చెందిన



అక్షితకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే బాలు నాయక్ హామీ ఇచ్చారు. అక్షిత తల్లిదండ్రులు ఆకుల జగతయ్య, సంతోష ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుమార్తె అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జటావత్ హరి నాయక్, ప్రశాంతిపురి తండా సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, మాజీ సర్పంచ్ జంగయ్య గౌడ్, బూడిది పెద్దయ్య యాదవ్, మార్కెట్ డైరెక్టర్ జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొని అక్షితను అభినందించారు.

వన్యప్రాణుల ఆవాసాలను కాపాడుకోలేమా!

పాతరాతి యుగం నుంచి నేటి వరకు కూడా ప్రపంచ మానవాళి ఆహారం, ఔషధాలు, గృహనిర్మాణం, ఇంధనం, వస్త్రాల కోసం వనాలపై లేదా అటవీ వృక్ష జంతుజాలాలపై ఆధారపడి ఉంటున్నాడు. ప్రకృతి సహజ అందాల విందులు ఆరబోస్తున్న అటవీ సంపద పర్యావరణ వ్యవస్థను కాపాడడం జరుగుతున్నప్పటికీ మానవ తప్పిదాలతో వన్యప్రాణుల సంఖ్య తగ్గడం, జీవ వైవిధ్యానికి విఘాతం కలగడం జరుగుతున్నది. అన్ని రకాల వృక్ష జంతు జాతులతో మనిషి కలిసి స్నేహంగా జీవితాలను గడపని యెడల రాబోయే తరాలు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వన్యప్రాణుల సమతుల్యత దెబ్బతినకుండా వాటిని రక్షించుకుంటూ, జీవవైవిధ్యానికి పట్టం కట్టవలసిన సమయం ఆసన్నమైనది. భూమిపై సహజంగా జీవితాలను గడుపుతున్న అనేక రకాల జీవరాసులను పరిరక్షించుకోనిఎడల పలు జాతులు అంతరించే ప్రమాదంతో పాటు మానవ ఉనికి కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని అందరం తెలుసుకోవాలి.

మన పిల్లలకు అపార సంపదలను సంపాదించి పెట్టినప్పటికీ తాగడానికి చుక్కశుద్ధ నీరు, పోల్చడానికి పరిశు ద్ధ గాలి లేనపుడు మనిషి పద్ద ఎన్ని ఉన్నా నిరర్థకమే అవుతాయని తెలుసుకోవాలి. పర్యావరణ వ్యవస్థను కాపాడడం, జీవ వైవిధ్యాలను సంరక్షించడం, సహజ ప్రక్రియలను నియంత్రించడం, మానవ జాతికి కనీస అవసరాలు తీర్చడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరడానికి వన్యప్రాణులు అమూల్య సేవలను అందిస్తున్నాయి. మనిషి అడక ముందే కూడు, గూడు, గుడ్డను ఇస్తున్న వన్యప్రాణుల పరిరక్షణ అవసరాలను ప్రజల్లో ఏకరువు పెట్టడానికి, హెచ్చరికలు చేయడానికి ప్రతి ఏట 02 -08 అక్టోబర్ "జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు" లేదా నేషనల్ వైల్డ్‌లైఫ్ వీక్" నిర్వహించడం జరుగుతున్నది. అడవుల్లో దాదాపు 60,000 వృక్ష జాతులు, 80 శాతం ఉభయచర జాతులు, 75 శాతం పక్షి జాతులు ప్రపంచవ్యాప్త 1.6 మిలియన్ల ప్రజలకు నేరుగా నిత్యావసరాలను తీర్చుతున్నాయి.

జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు-2026:

నేటి జీవజాతుల్లో దాదాపు ఒక్క మిలియన్ వరకు అంతరించే అంచున ఉన్నాయని భయంకర వాస్తవమే నిజమైతే మానవ శాంతియుత జీవనం బుగ్గిపాలు కావడం తప్పనిసరి. భూమిని, భూగ్రహంపై సహజంగా జీవిస్తున్న జీవరాశులను కాపాడకపోవడం మన కనీస కర్తవ్యం అని తెలుపులతో పాటు జీవవైవిధ్య పరిరక్షణకు అవసర నిధులు కూడా సహకరించడం ప్రధాన అంశమని ఐరాస పేర్కొంటున్నది. ప్రపంచ సగం జిడిపీ ప్రకృతి సంపద మీదనే ఆధారపడి ఉంటున్నది. జీవవైవిధ్య పరిరక్షణకు లేదా పునర్నిర్మాణానికి ప్రతి ఏట 143 బిలియన్ల డాలర్ల నిధులను ప్రపంచ దేశాలు అందిస్తున్నాయని, ఈ సత్కార్య నిర్వహణకు 824 బిలియన్ డాలర్లు అవసరం అవుతాయని, కనీసం ఏడాదికి 500 బిలియన్ డాలర్లు అయినా ప్రపంచ దేశాలు వెచ్చించాలని ఐరాస ప్రధాన కార్యదర్శి పేర్కొనడం విశేషం. భారతీయ "డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యూజియమ్స్ అండ్ జూస్" అనే సంస్థ జాతీయ స్థాయిలో వన్యప్రాణుల పరిరక్షణ కార్యాలు పటిష్ట పథకాలతో నడవాలి. భారత ప్రజలు, భూగోళం పరిరక్షణకు పెట్టుబడులు పెట్టడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. దేశ జనాభా ఆయురారోగ్యాలకు జీవవైవిధ్యంతో పాటు పర్యావరణ వ్యవస్థల సమతుల్యత అవసరం అవుతాయని, వీటి సాధనకు అవసరమైన ఆర్థిక నిధులు అందించాలని కోరడం జరుగుతున్నది. 2026 జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు-2026 ఇతివృత్తంగా "ఆవాసాలను అనుసంధానించడం ద్వారా వన్యప్రాణులను సంరక్షించడం" అనబడే అంశాన్ని తీసుకున్నారు.


జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో చేయదగిన కార్యక్రమాలు:

జాతీయ వన్యప్రాణి వారోత్సవాల వేదికగా ప్రజలకు అవగాహన కల్పించడం, వన్యప్రాణులను కాపాడే సంస్థలు లేదా వ్యక్తులను గుర్తించడం, ఆర్థిక నిధుల సేకరణ, ప్రభుత్వాల చొరవ, ప్రజల సహకారం, ఎన్జీవోల చొరవ లాంటి వినిర్వహిస్తేనే వన్యప్రాణుల పరిరక్షణ ఆవశ్యకతను వివరించే కార్యశాలలు, సెమినార్లు, ఆన్‌లైన్ లేదా ఆఫ్-లైన్ అవగాహనలు, నిధుల సేకరణ కార్యక్రమాలు, ప్రపంచ దేశాల సమన్వయ సహకారాలు, విజ్ఞాన వితరణలు లాంటివి నిర్వహించడం మంచిది. పర్యావరణ సమతుల్యతకు గొడుగు పట్టడం, జీవవైవిధ్యానికి ఊపిరులూదడం, సహజ అందాలను ఆస్వాదిస్తూ కాపాడుకోవడం లాంటివి నిరంతరం కొనసాగాలి. జీవవైవిధ్య పరిరక్షణతో ఆహార భద్రత, ఔషధాల లభ్యత, శుద్ధ జలాలు/పీల్చే గాలులు, వాతావరణ సానుకూల మార్పులు సమకూరుతాయి. ఈ విషయాలను నేటి మనిషి పెడచెవిన పెట్టి విధ్వంసానికి పాలుపడితే రేపటి తరం మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, మనం కూర్చున్నా కొమ్మను మనమే నరుక్కోవడని గుణపాఠం నేర్చుకోవడంతో పాటు జీవవైవిధ్య దీపం ఉండగానే భూగృహాన్ని లేదా ఇల్లును చక్కదిద్దుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

జర్మాంటెన్‌లో అధునాతన 'ఫుల్లీ యాక్టివ్ రోబోటిక్' సేవలు

రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సదుపాయాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు



రాజేంద్రనగర్, (సింగిడి): అత్తాపూర్‌లోని జర్మాంటెన్ ఆస్పత్రిలో ప్రపంచంలోనే అత్యంత అత్యాధునికంగా పరిగణించే 'ఫుల్లీ యాక్టివ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్' సేవలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నూతన సాంకేతికత ద్వారా టోటల్ రీప్లేస్‌మెంట్, టోటల్ హిప్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సలను అత్యంత ఖచ్చితత్వంతో, వేగవంతమైన కోలుకునే విధానంలో నిర్వహించనున్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై రోబోటిక్ సదుపాయాన్ని అధికారికంగా ప్రారంభించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొని ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. రోగులకు మెరుగైన వైద్యం: ఈ సందర్భంగా జర్మాంటెన్ ఆస్పత్రుల చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మీర్ జావద్ జర్ ఖాన్ మాట్లాడుతూ... జర్మనీ టెక్నాలజీ తో "అత్యాధునిక ఫుల్లీ యాక్టివ్ రోబోటిక్ సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా జాయింట్ రీప్లేస్‌మెంట్ చికిత్స అవసరమైన రోగులకు మరింత మెరుగైన, సురక్షితమైన సేవలు అందించే అవకాశం కలుగుతుంది. ఈ విధానంలో శస్త్రచికిత్స సమయంలో తప్పులు జరిగే అవకాశం దాదాపు ఉండదు, అలాగే రోగులు త్వరగా కోలుకుంటారు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆస్పత్రి సిబ్బంది ఇతర ప్రముఖులు భారీగా పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలు

సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్



వనపర్తి ప్రతినిధి, (సింగిడి): సమగ్ర శిక్ష ఉద్యోగులను సగర్వంగా సచివాలయానికి ఆహ్వానించి పేస్కేల్ ను అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పిస్తామన్న రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలుగా మిగిలాయని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జి. చంద్రశేఖర్ అన్నారు.
సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రామిస్ డే సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం సమావేశమై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు జి. చంద్రశేఖర్ మాట్లాడుతూ 13-09-2023 రోజున సమగ్ర శిక్షా ఉద్యోగులకు పే స్కేలు(బేసిక్ పే) అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని అప్పుడు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా హన్మకొండ జిల్లాలోని ఏకశిలా పార్కు వద్ద సమ్మె చేస్తున్న మా దగ్గరకు పీసీసీ అధ్యక్షుని హోదాలో రేవంత్ రెడ్డి అక్కడకు వచ్చి అధికారంలోకి వచ్చిన నెల రోజుల లోపు మీ సమస్యలు అన్ని పరిష్కరించి ఆదుకుంటామని భరోసా కల్పించి నేడు మా ఊసే ఎత్తడం లేదని వాపోయారు. నాడు మేము సమ్మె చేస్తున్న ధర్నా శిబిరాలకు వచ్చిన వారందరూ నేడు కేబినెట్ మంత్రులుగా ఉన్నారని, దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్న ఏ ఒక్కరు కూడా ప్తస్తుతం స్పందించడం లేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 డిసెంబర్ లో 29 రోజుల పాటు సమ్మె నిర్వహిస్తే ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా జరిగిన సమ్మె ఒప్పందం ప్రకారం విరమించామన్నారు. క్యాబ్ నెట్ సబ్ కమిటి సమావేశం ఏర్పాటు చేసి పే స్కెల్ (బేసిక్ పే) అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించడంలో 3 నెలల లోపు పరిష్కారం చేయాలని, ప్రతి సంవత్సరం రీ ఎంగేజ్ అనే పేరుతో 2 రోజులు తొలగించడం ఎత్తి వేయాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, 29 రోజుల సమ్మె వేతనం చెల్లించి మిగతా ఆర్థికేతర అంశాలు అన్ని వెంటనే పరిష్కరించాలని ఒప్పందం కుదిరిందని అన్నారు. కానీ ఇప్పటి వరకు సమ్మె వేతనాలు కూడా అందలేదు, కనీసం ఆర్థికేతర అంశాలు కూడా పరిష్కారం కాలేదని చెప్పారు. స్వయాన విద్యాశాఖ బాధ్యతలు చూస్తున్న ముఖ్యమంత్రి సుమారు 19 వేల కుటుంబాలకు న్యాయం చేస్తూ వెంటనే ప్రకటన విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ వహీద్, కోశాధికారి శేఖర్, కార్యవర్గ సభ్యులు రేణు కుమార్, బాల వర్ధన్, వెంకటేష్, శ్రీనాథ్, మోహన్ బాబు, సంతోష్, సాయిలు, రాజశేఖర్, రవి కుమార్ లు పాల్గొన్నారు.

విశ్వశాంతి మహాయాగంతో వనపర్తికి ఆధ్యాత్మిక వైభవం

లోకకల్యాణం కోసం మహాయాగం నిర్వహించడం అభినందనీయం
డీసీసీ అధ్యక్షుడు కొత్త కాపు శివసేనారెడ్డి



వనపర్తి ప్రతినిధి, (సింగిడి):: విశ్వశాంతి మహాయాగంతో వనపర్తి ఆధ్యాత్మిక వైభవానికి వేదికగా నిలిచిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొత్త కాపు శివసేనారెడ్డి అన్నారు. శ్రీశ్రీశ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామీజీ సంకల్పంతో పక్షం రోజులుగా అత్యంత వైభవంగా కొనసాగిన విశ్వశాంతి మహాయాగం ముగింపు వేడుకలు భక్తి పరవశాన్ని నింపాయి. మహాయాగం పూర్ణాహుతి కార్యక్రమంలో వనపర్తి డీసీసీ అధ్యక్షుడు కొత్త కాపు శివసేనారెడ్డి, హర్షశ్రీ దంపతులు కుటుంబ సమేతంగా జిల్లా కేంద్రంలోని మర్రికుంట సమీపంలో ఆయుత చండీయాగంలో ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య యాగంలో పూర్ణాహుతి సమర్పించి లోకకల్యాణాన్ని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ యాగశాలలో నెలకొన్న భక్తిభావం, వేదఘోషలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో దైవభక్తిని పెంపొందించాయని పేర్కొన్నారు. నేటి ఆధునిక సమాజంలో మరుగునపడుతున్న మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రజలు సుభిక్షంగా, సౌభాగ్యంగా, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ శ్రీశ్రీశ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామీజీ పక్షం రోజుల పాటు మహాయాగాన్ని నిర్వహిం చడం విశిష్టమైన ఆధ్యాత్మిక సంకల్పానికి నిదర్శనమని శివసేనారెడ్డి అన్నారు. విశ్వశాంతి, లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ ఇంతటి బృహత్తర యాగాన్ని నిర్వహించిన స్వామీజీ సంకల్పం అభినందనీయమని కొనియాడారు. మహా యాగం ముగింపు సందర్భంగా యాగశాలలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూర్ణా హుతి కార్యక్రమం ఆధ్యాత్మిక శోభను





మరింత పెంచింది. అనంతరం వేదపం డితులు శివసేనారెడ్డి, హర్షశ్రీ దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదిం చారు. ఈ సందర్భంగా యాగశాలకు తరలివచ్చిన భక్తులు స్వామీజీ ఆశీస్సులు పొందుతూ ఆధ్యాత్మిక అనుభూతిని సొంతం చేసుకున్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామీజీ ప్రత్యేకంగా ఆహ్వానించి స్వామీజీ ఆశీస్సులు ఇచ్చారు. భవిష్యత్తులో ప్రజాసేవలో ఉంటూ ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడాలని శివసేనారెడ్డిని ఆకాంక్షించారు. ఈ మహాయాగం పూర్ణాహుతి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్, కౌన్సిలర్లు ధనలక్ష్మి, విభూది మహేశ్వరి, విజయలక్ష్మి, మండలాధ్యక్షులు నక్క రవికిరణ్, మైనార్టీ నాయకులు ఎండి. బాబా, యూత్ కాంగ్రెస్ నాయకులు శివకుమార్ నాయుడు, అరవింద్ నాయక్ పాల్గొన్నారు

ఓ మహాత్మా! ఓమహర్షీ! !

సదా స్మరించడమే మా పరమావది
స్వాతంత్రమే నీ ఆశయ పునాది
స్వేచ్ఛ కై ఆరాట పోరాట కరుణానిధి

ఓమహాత్మా! ఓ మహార్షీ! !
నియంతలను తరిమిన సారధీ
అహింసాసత్యాల అంబుల పొది
నేటి నడత చూస్తే కుములు నీ మది

ఓమహాత్మా ! ఓ మహర్షీ! !
తిరోగమన మే ఊరేగుతున్నది
పురోగమన నడక మీన మేషాలు లెక్కిస్తున్నది
నీతి నిజాయితీ మానవత రోగ గ్రస్తమైనది

ఓ మహాత్మా! ఓమహార్షీ! !
నిత్యం సేవిస్తున్నారు నీ జసం బ్రాంది
ఆడపిల్లలపై అఘాయిత్యాలే నాంది
దేశ మాతను మరచిన నీ బిడ్డల దృష్యమిది

ఓమహాత్మా! ఓ
మహర్షీ! !
చేయక తప్పదనే విసుగుగా
నీ జయంతి
కడుపులో లేని ఆచరణల దుష్ట సంస్కృతి
మాకిఅఅఱుసుఎఅవశ్యక బోడ మల్లప్పలే అతి గతి
(గాంధీ జయంతి సందర్భం గా)

రచన. నమిల కొండ నాగేశ్వర్ రావు
8688553470 మేడ్చల్

వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరి

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలి
ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలి
డీజే లు, అధిక శబ్దంతో కూడిన లౌడ్ స్పీకర్లకు అనుమతి లేదు
ఎస్పీ డి.సునీత రెడ్డి ఆదేశం

వనపర్తి ప్రతినిధి, (సింగిడి): వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరి అని, ట్రాఫిక్ కు అంతరా యం కలగకుండా మండపాలు ఏర్పాటు చేసు కోవాలని జిల్లా ఎస్పీ డి.సునీత రెడ్డి ఆదేశిం చారు. సోమవారం వినాయక చవితి పండుగ ను పురస్కరించుకుని వనపర్తి జిల్లా పరిధిలో గణేష్ మండపాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుశాఖకు సమాచారం అందించి అను మతి పొందాలని ఎస్పీ కోరారు. వినాయక చవితి భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా, ఎలాం టి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుం డా నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పోలీస్ పోర్టల్ ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ, సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు, అదేవిధంగా మండప నిర్వాహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయా లని కోరారు. వనపర్తి జిల్లాలోని పట్టణాలలో, గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వాహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు. మండపం ఏర్పా టుచేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో



అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలని, షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలని, గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలని, గణేష్ మండపంలో 24 గంటలు ఇద్దరు వాలంటీర్ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని, గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శ నంను దృష్టిలో వుంచుకొని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలని అన్నారు. మండపాల దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని, పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారని చెప్పారు. ఎట్టి పరిస్థితులలోనూ పెద్ద శబ్దాలతో కూడిన లౌడ్ స్పీకర్స్, డి.జె. లకు అనుమతి లేదని అన్నారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా పోలీసు యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని, వెంటనే డయల్ 100 లేదా 112 కు సంప్రదించాలని ఎస్పీ సునీత రెడ్డి సూచించారు

కీసర పోలీస్ స్టేషన్ మల్కాజిగిరి కమిషనరేట్
పరిధిలో ఆయుధాలతో బెదిరించి దోపిడీ

ఐదుగురు నిందితుల అరెస్ట్

కీసర, (సింగిడి): కీసర పోలీస్ స్టేషన్ మల్కాజ్గిరి కమిషనరేట్ ఆయుధాలతో బెదిరించి దోపిడీకి పాల్పడిన ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. కారును కొనుగోలు చేస్తామని నమ్మించి బాధితులను ఫార్మ్‌హౌస్‌కు రప్పించి పిస్టల్, కత్తితో బెదిరించి నగదు, ఐఫోన్, రెండు ఖరీదైన వాచ్‌లు మరియు మెర్సిడెస్ బెంజ్ కారు అపహరణ ఎయిర్ పిస్టల్, కత్తి, ఐఫోన్, వాచ్‌లు, వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. క్రైం నెం. 923/2026 సెక్షన్లు: 310(2) దీ-చూ ఉ 27 ూతీఎం ూషీ, 1959, కేసు వివరాలు ప్రకారం... కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైం నెం. 923/ 2026 కేసు దర్యాప్తులో, నిందితులైన చెప్యాల విద్యాప్రకాష్ రెడ్డి (విద్య) (A1), అబ్రబోయిన దీక్షిత్ (ూ2), ధరావత్ రాహుల్ (ూ3), అన్నభీమోజు సాయి వినీత్ (A4), కొమ్మెరి రాకేష్ (ూ5) కలిసి ము

లేడీ ఓరియెంటెడ్ మూవీలో రెజీనా కసాండ్రా..



కంటెంట్ ఉన్న చిత్రాలు ఎంచుకుంటూ హీరోయిన్‌గా రాణిస్తున్న రెజీనా కసాండ్రా.. ఇప్పుడు మరో ప్రయోగానికి సిద్ధం అయినట్లు తెలుస్తోంది. 'సిల నేరం గలిల్ సిల మనితర్గళ' అండ్ 'బాంబ' వంటి చిత్రాలతో దర్శకుడుగా గుర్తింపు తెచ్చుకున్న డైరెక్టర్ విశాల్ వెంకట్ దర్శకత్వంలో రాబోతున్న తదుపరి ప్రాజె క్టులో ఈ హీరోయిన్ ఓకే అయినట్లు తెలుస్తోంది. ఇదొక లేడీ ఓరియెం టెడ్ మూవీ అని తెలుస్తుండగా.. ఇందులో రెజీనా శక్తివంత మైన, బలమైన కేంద్ర పాత్రలో కనిపిస్తుందని తెలుస్తుంది. ఇక క్రేజీ ప్రాజెక్టు యొక్క రెగ్యు లర్ షూటింగ్ ఇటీవల ఘనంగా స్టార్ట్ కాగా.. సైలెంట్‌గా చిత్రీకరణ పూర్తి చేస్తున్నా రట మేకర్స్. అంతే కాకుండా.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేక ర్స్ అండ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్‌కు చెందిన 'జి స్క్వాడ' సంస్థలు ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నట్లు సమాచారం.

తెలుగులోకి వచ్చేస్తున్న కీర్తి

సురేష్ కాంట్రవర్సీ మూవీ



కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ 'డోరతీ'. ఇప్పటికే పలు భాషల్లో రిలీజైన ఈ చిత్రం విశేష స్పందన సొంతం చేసుకుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా చిత్ర బృందం తెలుగు రిలీజ్ అప్డేట్‌ను ఇచ్చారు. 'అపారమైన ప్రేమ, సానుకూల స్పందన తర్వాత, డోరతీ మూవీ టాలీవుడ్‌కు వస్తోంది. స్పిరిట్ మీడియా ద్వారా 2026 అక్టోబర్ 2న ఈ చిత్రం విడుదల కానుంది' అంటూ ప్రకటించారు. ఇదిలా ఉంటే.. సెప్టెంబర్ 25న వచ్చిన ఈ చిత్రం అప్పుడే సోషల్ మీడియాలో పెద్ద వివాదానికి తెర లేపింది. ఈ సినిమాలో ఉన్న బోల్డ్ కంటెంట్, అలాగే ఇద్దరు మగ పాత్రల మధ్య చూపించిన ఇంటిమేట్ సీన్లు, ముద్దు సన్నివేశాలు నెట్‌లో పెను తుఫాను సృష్టిస్తున్నాయి. తమిళ సంస్కృతిని తక్కువ చేసి చూపిస్తున్నారంటూ కార్తీక్ సుబ్బరాజ్‌తో పాటు కీర్తి సురేష్‌పై ఒక వర్గం నెటిజన్లు దారుణంగా విరుచుకుపడుతున్నారు. అంతే కాకుండా.. మలేషియాలో థియేటర్లలో విడుదల చేయడానికి అనుమతి నిరాకరించినట్లు సమాచారం. మరి ఇలాంటి వివాదాల మధ్య టాలీవుడ్ ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ చిత్రం ఎలాంటి రెస్పాన్స్ సొంతం చేసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.

సినిమా సింగిడి
Cinema Singidi

శుక్రవారం
2-10-2026

ఆకాశాన్ని ఏలిన అందం..

వెండితెరపై మెరవనున్న అప్సరస!
ప్రార్థనా చాబ్రియా గ్లామర్‌తో
సౌత్ ఇండస్ట్రీలో కొత్త సంచలనం!

ప్రార్థనా చాబ్రియా ఇక ఆకాశంలో విమానాన్ని నడిపే పైలట్‌గా మాత్రమే కాదు.. వెండితెరపై నటిగా కూడా తన ప్రయాణాన్ని ప్రారంభించబోతున్నారు. ట్రైనర్ గ్రేడ్ పైలట్‌గా పనిచేసిన ప్రార్థనా చాబ్రియా ఇప్పుడు సినీ రంగంలోకి నటిగా అడుగు పెడుతున్నారు. ఆమె నటిగా అరంగేట్రం చేస్తున్న 'చిరో' అనే తమిళ చిత్రం 2026లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

నటన పరంగా ఆది శక్తి అనే యాక్టింగ్ స్కూల్ నుంచి ప్రత్యేకంగా శిక్షణ పొందిన ప్రార్థనా చాబ్రియా.. క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసంతో ఇప్పుడు వెండితెరపై తనదైన ముద్ర వేయడానికి సిద్ధమవుతున్నారు. విమానాలను నడిపిన పైలట్‌గా నుంచి కెమెరా ముందు నటిగా మారిన ఆమె ప్రయాణం ఇప్పటికే సినీ వర్గాల దృష్టిని ఆకర్షిస్తోంది.

ప్రార్థనా చాబ్రియా నటనతో పాటు పోల్ డ్యాన్స్, బెల్లీ డ్యాన్స్‌లోనూ మంచి ప్రావీణ్యం కలిగి ఉన్నారు. దీంతో సంప్రదాయబద్ధమైన పాత్రలకు మాత్రమే కాకుండా విభిన్నమైన పాత్రలను పోషించే సామర్థ్యం ఆమెకు ఉందని తెలుస్తోంది. అలాగే సింధి, హిందీ, తమిళం, ఇంగ్లీష్ భాషల్లో అనర్గళంగా మాట్లాడగలిగే ప్రార్థనా .. భవిష్యత్తులో పాన్ ఇండియా, సౌత్ ప్రాజెక్టులతో పాటు తెలుగు చిత్ర పరిశ్రమలోకి కూడా అడుగుపెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.'చిరో' చిత్రం పండుగ రిలీజ్‌కు ధ్రువతుండగా.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఏవియేషన్ రంగం నుంచి నటన వైపు ప్రార్థనా చాబ్రియా చేస్తున్న ఈ ప్రయాణం, ఈ ఏడాది సౌత్ ఇండస్ట్రీలో అరంగేట్రం చేస్తున్న కొత్త నటీనటుల్లో ప్రత్యేకంగా మారుతోంది.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737